ఓం శ్రీ సాయిరామాయనమః

సూర్యరామాయణము

(బాల, అయోధ్య కాండలు)

రచయిత

వీరుభొట్ల సూర్యనారాయణ

శ్రీ సత్యసాయి కవితా నిలయం
భాగ్యలక్ష్మి పేట,
తాడేపల్లిగూడెం-1, ప॥గో॥జిల్లా
1997

కానుక

గీ. అమ్మ సూరమ్మ నాన్న వియ్యన్న గారు
తల్లి దండ్రులు, భక్తి తాత్పర్య నిష్ఠ
అక్షరాంజలి, రామ కావ్యంబు కాన్క
ఇచ్చుచుంటిని - నే ఋణ మీగ గలనె ?

ఇట్లు

ఈశ్వర, కార్తీకము

కుమారుడు

సూర్యనారాయణ

ఓం శ్రీ సాయిరామాయనమః

సూర్య రామాయణము

(బాల, అయోధ్యకాండలు)

రచయిత
వీరుభొట్ల సూర్యనారాయణ

శ్రీసత్యసాయి కవితానిలయము
భాగ్యలక్ష్మీపేట
తాడేపల్లిగూడెం - 534 102
ప॥గో॥ జిల్లా:
1997

సూర్య రామాయణము

© హక్కులు రచయితవి

ప్రథమ ముద్రణ
ఈశ్వర శరత్ 1997

ప్రతులు : 1000

మూల్యము రు. 25

This Book is Published with the Financial assistance of Tirumal Tirupati Devasthanam under their scheme aid to public religious works.

ణ :
త్య ఆఫ్‌సెట్ ప్రింటర్స్
పల్లిగూడెం
ఫ్: 23360,

ఆత్మీయము

నా జన్మ స్థలము పూర్వపు భీమవరం తాలూకా రాయకుదురు గ్రామము. శ్రీకృష్ణదేవరాయల వారు తమ జైత్రయాత్ర సందర్భమున ఈ ప్రదేశమున విడిది చేసినట్లు చెప్పబడుచున్న అనేక చారిత్రక చిహ్నములు గలవు. గుఱ్ఱాలబీడు, ఆలకోటి మెఱక, దివాణం గుఱువు మొదలైనవి. ఈ ప్రాంతమును రాయకుదురని కూడా పిలుచుటయే పెద్ద తార్కాణము.

నా ప్రాథమిక విద్య రాయకుదురు నందును, మాధ్యమిక విద్య సమీపములోని వీరవాసర గ్రామము నందును, ఉన్నత పాఠశాల విద్య పెంటపాడు గ్రామము నందును చోటు చేసుకొన్నది. నేను 1926-27 సంవత్సరమున వీరవాసరము నందు చదువునపుడు తణికెళ్ళ శ్రీరామమూర్తి అనే సహాధ్యాయి ఉండెను. ఇతను ఎండగండి నివాసి. మేమిద్దరము ఒకే చోట నుండి చదువుకొను వారము. ఆ రోజులలో విశ్వదాత కాశీనాధుల నాగేశ్వరరావు పంతులు గారి ఆధిపత్యమున నడుపబడుచున్న ఆంధ్ర సాహిత్య మాసపత్రిక భారతి మిక్కిలి ప్రాచుర్యము సంతరించుకొన్నది.

అవి సాహిత్యమునకు మంచి విలువగల రోజులు. దువ్వూరి, రాయప్రోలు, వేలూరి, వేటూరి, విశ్వనాధ, గుఱ్ఱం, మంగిపూడి, కరుణశ్రీ, దివాకర్ల, దేవులపల్లి తల్లావఝ్ఝుల, పాలగుమ్మి, కాశీపట్నం, పెమ్మరాజు మున్నగు కవిపండితులు, విద్యావేత్తలు, శాస్త్రజ్ఞులు మున్నగు వారు తమ తమ వ్యాసములతో భారతిని అలంకరించెడివారు.

మా పాఠశాలోపాధ్యాయులు, సాహిత్య ప్రియులైన వారొకరిద్దరు అందుండి ముఖ్యమై మనోజ్ఞమైన వ్యాసములను చదివి తరగతిలో వినిపించెడివారు.

"లేజవరాలు చెక్కు గీటిన పసనల్చు బాలకుడు డెందమునన్ కలగంగ నేర్చునే" అని శ్రీనాధ మహాకవి నుడివినట్లు ఆ వ్యాసములు వినిమే మెంత వరకు నాకర్షితుల మైతిమో నాకిప్పుడు జ్ఞప్తి లేదు. కానీ అది లగాయతు నేను భారతి ప్రతికను వీలైనప్పుడెల్ల చదువుచుండు వాడను.

నా సహాధ్యాయి తణికెళ్ళ శ్రీరామమూర్తి యొకనాడు "మనము కూడా కవిత్వం వ్రాద్దామా" అని అనెను. అందులకు నేను స్పందించి సరే యంటిని. పది నిమిషములు వేరు వేరుగా కూర్చుండి ఏవేవో వ్రాసి ఉభయులము చదువుకొని అవ్యక్తానందము ననుభవించితిమి. కవిత్వమేమో దాని లక్షణములేమో తెలియని మాకు ఇంత అనురక్తి కలుగుటకు కారణము ఆ వాణి కే యెఱుక. కాల క్రమమున ఈ "కవిత్వపు"ను మాట మామధ్య జ్ఞప్తి యున్నదో లేదో నేను చెప్పలేను.

ఆ రోజులలో ఎనిమిదవ తరగతిలో "అమల" అను ఉపవాచకముండెను. దీనిని పూర్తిగా చదివిన పిమ్మట నేను దాని చివర నా అభిప్రాయముగా నొక పద్యము వ్రాసితిని. ఆ పద్యమేమన

"అమలాయను ఈ పాత్రము
విమలంబగు మనసుతోడ నెవ్వడు చదువున్
కమలాప్తు డొసగు వారికి
విమలైశ్వర్య పదవి వైభోగంబుల్"

మా పాఠశాల తెలుగు పండితులు శ్రీమాన్ గొడవర్తి అళఘురాచార్యుల వారు నా పద్యమును చూచుట తటస్థించినది. వారా పద్యమును చదువుకొని నవ్వుచు "కవిత్వము వ్రాయుచున్నావా" అని అనిరి. నేను మాట్లాడలేదు. నా వ్రాత వారి కంటబడినందుకు సిగ్గుపడి తలవంచితిని.

ఈ పద్యము నేను లయనుబట్టి వ్రాసినదే గాని లక్షణము తెలిసి వ్రాసినది మాత్రము కాదు అని గట్టిగా చెప్పగలను. ఆ తరువాత వారే తాము రచించిన ఒక పద్యమును నల్ల బల్లపై వ్రాసి గణయతి ప్రాసలను, లక్షణముల గూర్చి చెప్పిరి. ఇది ఎంత వరకు అర్థమైనదీ నేను చెప్పలేను. నేను పద్యము వ్రాసినానని విన్న ఒక సహాధ్యాయి నన్ను బాలకవి అని పిలుచుట మొదలుపెట్టెను. ఈ తరువాత సులక్షణసారము అను గ్రంథమును కొని స్వయముగా చదివి అర్థము చేసుకొను వాడను.

మాధ్యమిక విద్య పూర్తి అయిన తరువాత ఉన్నత పాఠశాల విద్యకు పెంటపాడు వచ్చి మా మేనమామ గారి ఇంట ఉండువాడను. ఈ సమయములో పూర్వ సాహిత్య గ్రంథములు కూడా మధ్య మధ్య చదువుచుండు వాడను. తాడేపల్లిగూడెంలో క్రొత్తగా నెలకొల్పబడిన గ్రంథాలయమునకు తఱచుగా వచ్చి సాహిత్యపత్రికలు గృహలక్ష్మి, భారతి, ఉదయిని, కృష్ణాపత్రిక మున్నగు వాటిని చదువుచుండు వాడను. తరగతిలో సందర్భాను సారముగా ఏవేవో పద్యములు చెప్పుట జరిగి తోటి విద్యార్థులేకాక ఉపాధ్యాయులు కూడా మెచ్చుకొనుచుండువారు. క్రమముగా సాహిత్యమన్నను, కవిత్వమన్నను, అభిమానాభిరుచులు పెరుగసాగెను. తోటి విద్యార్థులు నన్ను బాలకవి అని పిలుచుచుండెడి వారు.

మాజీ స్పీకర్ కళాప్రపూర్ణ శ్రీవసల నర్ఫార్యచంద్రరావుగారి సోదరుడు సత్యనారాయణమూర్తిగారు. వీరు కొంతమంది స్నేహితులతో సాయం సమయమున పెంటపాడు కాలువ గట్టున గూర్చుండి యేవో కబురులతో కాలక్షేపము చేయుచుండగా నేనాదారి వెంబడి వెళ్ళుచుండుట గమనించి యందొకమిత్రుడు బాలకవిగారూ ఈలారండి అనిపిలిచెను. కొన్ని నిమిషములయిన తరువాత మన సత్యంగారిపై యేదయినా పద్యం చెప్పండి అని అనెను. ఇది అతను సరదాకు అన్నమాట కావచ్చు నేను కూడా సరదాగానే స్పందించి ఇట్లు చెప్పితిని.

ఉ॥ ప్యాసయినాడు స్కూల్ ఫయిను ఫస్టుగువీస్టున సంతసించి మ
ద్రాసుననుండు ప్రెసిడెనిసి కాలేజీయందున చేరినాడు, వి
ద్యా సతితోడునీడగ కృతార్థుడునయ్యెడు గాక! సత్య మీ
క్లాసును పైది పైదిని భళా! యని మెచ్చగనెల్ల వారలున్!

ఈలా జరుగునని నేనెన్నడు ఊహించలేదు. అందరు కరతాళ ధ్వనులు చేసి సంతోషించిరి. మెప్పుమాట యేలాగున్నను మాట దక్కినందుకు చాల సంతోషించితిని. నేను చెప్పిన పద్యమున

శేషములుండవచ్చు. ఆశువుగాన చాటు పద్యమున వచ్చునేమో! విజ్ఞులే చెప్పవలెను. ఈ తరువాత శ్రీ సత్యనారాయణమూర్తి గారు బి.ఎ., యం.ఎ కూడా ప్యాసయి తాలూకా బోర్డు ప్రెసిడెంటు పదవికూడా నిర్వహించిరి.

ఉన్నత పాఠశాల విద్య పూర్తియైన తరువాత రాయకుదురు వెళ్లి కొన్ని సంవత్సరములు ఖాళీగానేయుంటిని. ఈ సమయములో గ్రంధాలయమునకు వెళ్ళి పూర్వ సాహిత్య గ్రంధములు చదివెడి వాడను తిక్కన గారి విరాటోద్యోగ పర్వములు, నన్నయ ఆదిపర్వములోని కొంత భాగము కంఠస్థము చేసితిని మధ్య మధ్య భీమవరం తణుకు రాజమహేంద్రవరం మున్నగు ప్రదేశములకు సాహిత్య సభలకు వెళ్లి గమనించు చుండువాడను.

భీమవరము నందు వంగూరి రామారావు గారు అత్తిలి సూర్యనారాయణ మూర్తిగారు కలిదిండి నరసింహరాజు గారు తటవర్తి కృష్ణమూర్తిగారు వీరొక సమితిగాయుండి సాహిత్య సమావేశములు జరుపుచుండువారు. వీరితో నాకు పరిచయ మేర్పడెను. ఈ సమయమున ఒక వ్యాసరచన పోటీని యెవరో నిర్వహించిరి. అందులో ప్రధమ బహుమతి నందు కొంటిని.

కాటూరి పింగళి జంటకవులు రచించిన సౌందర నంద పద్యకావ్యముకొని పలుసార్లు చదివి దాని చివర నొక పద్యము కూడ వ్రాసితిని.

ఉ॥ సౌందర నంద కావ్య సరసప్రతిభా రచనా విశేషముల్
అందరికిన్ దురూహ్యములలభ్యములౌటనుఁజేసి తద్రస
స్యందమునాకు నిత్యమును షడ్రసభోజనమిచ్చు నెందు పూ
ర్ణేందుకళల్ కదా సురల కెల్లరకున్నుభోజ్యమౌ గతిన్

తీరిక వేళలందు పెమ్మరాజు లక్ష్మీపతి కవిగారిని కలిసికొను వాడను వీరు సరళహృదయులు, ఆధ్యాత్మిక చింతన కలవారు తమ రచనలను నాకు వినిపించి సాహిత్యమును గూర్చి యేవో విషయమలు చెప్పుచుండు వారు. జాతీయ కవిగా సుప్రసిద్ధులైన మంగిపూడి వెంకటశర్మగారు తఱచుగా మా గ్రామము వచ్చు చుండెడి వారు. నాకు వారితో పరిచయ భాగ్యము లభించెను. వీరు రాయకుదురులో ఉండగా గుడివాడ వాస్తవ్యులు కోగంటి దుర్గా మల్లిఖార్జనరావు గారను సాహిత్యాభిలాషివెంకట శర్మగారితో కొన్ని రోజులు గడిపి వారి జీవితచరిత్ర వ్రాసెను. నేను కూడా కొన్ని పద్యములు శర్మగారిని గురించి వ్రాయగా వారా పుస్తకములో వేసికొనిరి. అవిః-

క॥ తెలుగు సరస్వతి కొప్పున
గులుకుం గబ్బంపు పూలు గ్రొంక్రొత్తలు (తా
వులు సింద నౌరు సౌరులు
వెలయంగ సేసిరీ నవీన యుగకవుల్

క॥ అందొక్క సిద్ధహస్తుని
సుందర కవితా విలాస సూక్తి నిధిని నే
డందరును తెలిసియుండిరి
కందళితం బతని "మద్దుకత" మూలమునన్

క॥ పిప్పరలో నింతటి కవి
చొప్పిడి నాడన్న పూర్వ సుకృతముకాదా
మెప్పందె తెలుగు నేలయు

పుష్పముతో తోటయే గుబుల్గొను రీతిన్ ఇత్యాదులు శర్మగారు జాను తెనుగు కవిగా పేరొందినవారు. నిరాడంబరులు, వీరు వ్రాసిన "మడ్డుకత" చిన్న కావ్య ఖండికను మెచ్చుకొని వీరిని పాల్కూరికి సోమనాధునితో పోల్చి భారతిలో ఒకరు వ్యాసము రచించి ప్రశంసించియుండిరి. ఒకరికి చేయి చాపని వ్యక్తి. అపర పోతన వంటివారు, దేశభక్తులు స్వరాజ్యోద్యమములో పాల్గొన్నవారు.

నేను పెంటపాడు ఉన్నత పాఠశాలలో చదువు చుండగా రాను రాట్కవిగా సుప్రసిద్ధులైన వి. రామసుబ్బారాయకవిగారితో పరిచయ భాగ్యము కలిగెను. వీరు చెళ్ళ పిళ్ళ వారికి ఏకలవ్య శిష్యుని వంటివారు. ఆంధ్రదేశమందలి కవులందరితోను పరిచయముగలవారు. వీరిప్పటికే కొన్ని శతకములును ప్రసన్న భారతమను పద్యకావ్యమును వ్రాసినవారు. నైజాము రాజ్యము లోని జటప్రోలు సంస్థాన మందలి కొల్లాపురమున ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఉండిరి. వీరు పల్లెపట్టులెందెన్నో ప్రాధమిక పాఠశాలలను స్థాపించి విద్యావ్యాప్తికి తోడ్పడుటయే గాక యెందరో విద్యా వంతులకు ఉపాధికల్పించినవారు. పాఠశాలలపై తణికీ కూడ చేయుచుండువారు. యువరాజా సురభి జగన్నాధ రాయబహద్దర్ వారు వీరి శిష్యులే. వీరు పాఠశాల శిష్యుల పట్ల కఠినముగా ప్రవర్తించుచు క్రమశిక్షణలో ఉంచువారు. వీరి విద్యార్థులెందరో ఉన్నత పదవుల నలంకరించి గురువుగారన్న చివరవరకు గౌరవాభిమానములు చూపెడివారు, నేనెఱుగుదును. రామ సుబ్బారాయుడు గారి స్వగ్రామము గోవూరు(కొవ్వూరు) వేసవి సెలవులకు స్వగ్రామము వచ్చువారు. వీరు మామామ గారికి తోడల్లుడుగారు. వీరు ఒక వేసంగికి పెంటపాడు వచ్చిరి. తోడళ్ళుళ్ళు యేవేమో కబురులు చెప్పకొనెడివారు. మధ్య మధ్య రామసుబ్బారాయుడుగారు తమ రచనలు కూడా చదివి వినిపించెడివారు. ఈలా ఉండగా నాభార్య నేను వ్రాసియుంచుకొన్న ఒక పద్యముల కాగితమును నాకు తెలియకుండ తన బాబయ్య గారికిచ్చెను. అందులో గణేశ సరస్వతి మున్నగు ప్రార్ధన పద్యములు గలవు. అవి వారు చదువుకొని నాదగ్గరకు వచ్చియేవో కుశలప్రశ్నలడిగి నాపద్యములు మెచ్చుకొనుచు నాతోడనే కాక వారితోడల్లుడుగారితో కూడ యేవేవో ప్రశంసావాక్యములు చెప్పిరి.

వీరు తెలుగు ఇంగ్లీషు పాళీభాషలలో దిట్టలు బెనారస్‌లో బి.ఎ. ప్యాసయినవారు. మాటకారి మంచి ఇంగ్లీషు వ్రాయగలరు. వీరు అప్పటికే కొంతమంది చిన్న పెద్ద కవులను జేర్చి స్నేహలతా కవితా సంఘము నడుపుచుండిరి. అందులో 20 వరకు సభ్యులుండిరి అందరు ఉద్దండులే. అందులో శ్రీమతి చేబ్రోలు సరస్వతీ దేవి గారొక సభ్యురాలు ఈమె సరస్వతీ రామాయణము వ్రాసిన కవయిత్రి. గృహలక్ష్మి కంకణ పురస్కార గ్రహీత కూడా అనిజ్ఞాపకము రా.సు.రాట్ కవులు ఒకరికొకరు మిత్రలేఖలను పేరిట పద్యములతోనే ఉత్తర ప్రత్యుత్తరములు వ్రాయుటకు నిర్ణయించిరట. అవి నాకును కొన్ని చదివి వినిపించిరి.

నన్నును తమ స్నేహలతా కవితా సంఘ సభ్యునిగా చేర్చుకొనిరి. నేనును పద్యములతోనే ఉత్తర ప్రత్యుత్తరములు జరుపువాడను. ఈ విధముగా కవిత్వము వ్రాయుట వృద్ధికాజొచ్చెను. వీరు శిష్యులకు ఏదో శీర్షిక నిచ్చి పద్యములు వ్రాసిపంపమనెడివారు.

ఆలాగే నాకు పార్వతీ! పతీయనే మకుట మిచ్చి శతకము వ్రాయమని యాజ్ఞయిచ్చిరి. నేను కొంతశ్రమించి శతకము పూరించి పంపితిని పూర్వభాగము భక్తి బంధురముగను ఉత్తరభాగము నీతి ప్రబోధకముగాను ఉండునట్లు వ్రాసియుంటిని. కొన్ని పద్యములు:

ఉ॥ శ్రీరజతాద్రి వాస! శశిశేఖర! తావకపాద పద్మముల్
చేరి మదీయ చిత్త మను చిన్ని మిళిందము నీదుసత్కృపా
సార మరంద బిందువుల సంతతి గ్రోలదలంచి భక్తి ఝుం
కారము సేయుచున్నదొక కర్ణమొసంగుము పార్వతీపతీ

కరమొ! రవంతయో పురుషకారము లేమినిఁజేసి కార్యముల్
జరుగుట కష్ట మేరికిని, జన్నపుదిండులు క్షీరవార్ధి మం
దరమునుఁ జేసికవ్వముగఁ ద్రాడుగ వాసుకిఁ జుట్టి శక్తిమై
తరచిన గాని మున్ సుధనుఁ ద్రావగ గల్గిరె? పార్వతీ పతీ!

దూరమనంగనేల? ప్రాప్తితనతోడ ఘటిల్లిన ప్రాప్తి లేనిచో
చేరువనంగనేల? సరసీరుహ మందలి తేనె, తేటి తా
దూరమునుండి వచ్చి కడు దుందుడుకొప్పగ త్రావిపోవగ, కా
సార మరాళ మీ విషయ సారమెఱింగెనె? పార్వతీపతీ

తోచినరీతి నించుకయొ! దొడ్డగనో యెవరైనగాని యు
త్కోచము పొందకున్న యెడతోడ్పడ జాలరు కార్యమందు తా
మేచక వైరియగ్ని తనమించు రుచింబ్రసరించునొక్కొ! ఔ
రా! చినగిన్నెడాముదము ద్రావగయుండిన పార్వతీ పతీ!

నీచునితోడి సంగడము నేరుపు కోరును వాని పంపు సం
కోచము లేదు ప్రాణములగుంజును రావణుడంపమున్న మా
రీచుడు రామచంద్రు కికురింపదలంచి తదీయతీక్షణ నా
రాచము కల్లి డీల్పడడె ప్రాణములైదును పార్వతీపతీ ! ఇత్యాదులు.

నిరంతర సాహిత్య కృషిలో జీవితము నర్పించిన నిష్కల్మష హృదయులు రామసుబ్బారాయుడుగారు, వారి జీతములో సగముపైగా మిత్రలేఖలకు ఉత్తర ప్రత్యుత్తరములకే సరిపోయెడిదట. అందుపై రాజావారు మిత్రలేఖలకు గాను నెల వారీ కొంత ద్రవ్యము సహాయము చేసెడివారు. ఎన్నోగ్రంథములు వ్రాసినవారు, ఇతరులందు అసూయతలేని సహృదయులు.

అట్టి వారికి స్వప్నములో సరస్వతీ సాక్షాత్కారమైన దృశ్యమును వర్ణించుచు మా మిత్రులకు ఉత్తరములు వ్రాసిరి. మేము సంతోషించి వారిని అభినందించుచు పద్యములు పంపితిమి. నాపద్యములలో ఒకటి.

సీ॥ పలికెనే? పలుకు వెన్నెలలొల్కు దంత మౌ
క్తి కరుచి కడలందు క్రిక్కిరియగ
గమనించెనే మీదు కవితా పరిశ్రమ
మిత్రలేఖలఁజూచి మెచ్చుకొనుచు
వ్రాసెనే? మీపేరు భక్తాగ్రగణ్యుగా
తనచేతి చిన్ని పొత్తంబునందు
ఇచ్చెనే యాశీస్సు లిభరాజ గమున సిం
హేంద్ర మధ్యమ కృపాదృష్టులొలయ
తే.గీ మనుజులకు మాట విచ్చిన మంచి యమ్మ
బ్రహ్మదేవుని కొమ్మ సరస్వతమ్మ

1970 సంవత్సరములో వీరియందు నాకుగల గురుభావముతో "భారతవిద్యార్థి" అను సీసపద్య ఖండకృతిని వీరి కంకితముగానిచ్చి ప్రచురించియుంటిని. మియ్యాపురపు రామ కృష్ణారావుగారు (రాజావారి శెక్రటరీ) వింజమూరి పార్థసారధిగారు అని పిండి సోదర కవులు మున్నగువారు సంఘసభ్యులు. అందరూ గ్రంధకర్తలే.

తరువాత 1938-40 సంవత్సరములలో ఉపాధ్యాయ ట్రయినింగు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెమ్మరాజు రామచంద్రరావు గారు. వీరు కళాప్రియులు, సాంస్కృతిక కార్య కలాపములు కవిత్వము లన్న మిక్కిలి ప్రీతి. నేను పాఠశాలలో జరుగు సాంస్కృతిక కార్యక్రమములలో పాల్గొనువాడను. వీరికి చివరిసారిగా ఒక కుమారుడు కలిగెను. ఆ పిల్లవాని బారసాల మహోత్సవమున ఆశీర్వాద పద్య రత్నములు వ్రాసితిని. ఆ పద్యములు శ్రీరామచంద్రరావుగారిని మిక్కిలి ఆకర్షించెను. నన్ను కవి! కవీ! అని పిల్చువారు. అందొక పద్యముః-

సీ॥ శ్రీ పెమ్మ రాట్కుల క్షీరవారాశిలో
జననంబుగాంచిన చల్లనయ్య
తల్లిదండ్రుల వ్రతోద్యాపనా సారంబు
కరువున బోయు బంగారుకొండ
దుర్భిక్షభరిత మేదుర బంధు సంతాన
క్షేత్రంబుపైన వర్షించు చినుకు
తోబుట్టువుల జడ తులకింప విరిసిన
లలితమౌ మిసిమి గులాబి పూవు
గీ. ------------------------------ వర్ధిల్లుగాక
వేయి యేడులు లక్ష్మీనారాయణుండు

ఇత్యాదులు. చి. లక్ష్మీనారాయణ బి.ఇ పాసయ్యి హైదరాబాద్‌లో ప్రొఫెసర్‌గా పనిచేయుచున్నాడు.

నేను ఉపాధ్యాయ విద్యార్థుల సంఘ కార్యదర్శిగా యుండి సాహిత్య కార్యక్రమములు పెద్దలను రప్పించి నిర్వహించువాడను, వ్యాసరచన వక్తృత్వపోటీలలో ప్రధమ బహుమతిగా నేనో్న గ్రంథములు పొందితిని.

ఈ సమయములో తూర్పుగోదావరి జిల్లా కాకినాడ ఈశ్వర పుస్తక భాండాగార కార్యదర్శి బులుసు వెంకటేశ్వర్లు గారి వ్యాసరచన పోటీలో ప్రధమ బహుమతిగా ఒక శాలువా పోతనగారి ఆంధ్ర భాగవత గ్రంథము, ఒక వెండి పతకము గెలుచుకొంటిని. ఈ విధముగా ఉపాధ్యాయ ట్రయినింగు కాలము గౌరవముగా ఆనందముగా గడిచిపోయినది. నేను టీచరు ట్రయినింగులో ఉత్తీర్ణుడనై రాయకుదురువెళ్లి యేదో ప్రయివేటు పాఠశాలలో పనిచేయుచుంటిని.

ఈ సమయములో గృహలక్ష్మి కృష్ణాపత్రిక ఆంధ్రపత్రిక ఉగాది సంచిక మొదలైన వానికి పద్యములు పంపువాడను. గాంధీ జయంతికి పద్యములు వ్రాసితిని. అందొక్కటి.

సీ. అతిలోకమైన రమ్యాలోకనంబున్నె !
కంటికి కన్నైన కండ్లజోడు
భూలోకమును స్వర్గమును చేయనెంచెనో !
చివరల సూచించు చేతికఱ్ఱ
కాలంబునే తాను కట్టి వేయునా యేమొ!
మొలత్రాట గడియారమును ధరించె
మోటుమానిసినైన పులుకరింపించునో!
వ్రేలెడు నంతైన పిలక జుట్టు

సీ. మానవత్వపు విలువలు మహిని జాట
అవతరించిన యట్టి మహాత్ముడీవ!
భారతీయుల పాలిటి భాగ్యదాత
సత్యవర్తన! యిదె నమస్కార శతము

రామచంద్రరావు గారికి నా యందున్న అభిమానము చొప్పున "రాయ కుదురులో యెందుకు తాడేపల్లిగూడెం రమ్మనండి" అని మా మామగారిచే కబురుపెట్టిరి. నేను గూడెము వచ్చి వారిని కలిసితిని. ఇప్పుడు తాడేపల్లిగూడెం రేంజికి శ్రీరామచంద్రరావుగారు డిప్యూటీ ఇనస్పెక్టర్ ఆఫ్ స్కూల్సుగా నుండిరి.

తాడేపల్లిగూడెంలో నరసింహారావుపేట వెళ్లి అక్కడ బడియీడు వయస్సు కలిగి బడిలో చేర వలసిన పిల్లలెందరుండిరో తెలిసికొని రమ్మని నాకుచెప్పిరి. నేను వారి సైకిలు ఇవ్వగా నరసింహారావుపేట వచ్చి సమాచారము సేకరించుచుండగా పేటలో ఉన్న వర్తక ప్రముఖులు వనిమిశెట్టి సత్యనారాయణమూర్తి గారితో పరిచయమేర్పడెను. బడిమాట యెలా ఉన్నా ముందు మా పిల్లలకు విద్య చెప్పండి అని తమ పిల్లలను నాకు ఒప్పగించిరి.

నేను సమాచారము సేకరించి రామచంద్రరావు గారికిచ్చితిని. ఇక్కడ బడిపెట్టుకొందువుగాని అని ఊతమిచ్చిరి. నేను అన్న ప్రకారము వనిమిశెట్టి వారి పిల్లలకు కొన్ని గంటలు తప్ప రోజంతా చదువు చెప్పుచుంటిని. జీతనాతములు వారివ్వలేదు. నేను కోరనూలేదు.

అవి ద్వితీయ ప్రపంచ సంగ్రామము ముమ్మరముగా జరుగుచున్న రోజులు. హిట్లరు దావాగ్నివలె వ్యాపించి రాజ్యములపై దండెత్తుచుండెను. ఆంగ్ల ప్రభుత్వము వారు భారతీయుల అభిమానము చేజారకుండ అనేక సభలను చేయించి హిట్లరుకు వ్యతిరేకముగా తమకు సానుకూలముగా ప్రచారము చేయించు కొనుచుండిరి. దేశమంతట అధికార అనధికారముగా ననేక సమావేశములు జరుగుచుండెను.

ఈ సందర్భముగా పెంటపాడు యస్.టి.వి.యన్.హెచ్.హెచ్ ఉన్నత పాఠశాలలో ఆధికారికముగా మహాసభ ఏర్పాటు చేయబడెను. జిల్లాలోని ఉపాధ్యాయులు విద్యాశాఖాధికారులు కూడా వచ్చిరి. దీనికి అప్పటి ప.గో.జిల్లా డి.ఇ.ఒ. వేమూరి విశ్వనాథ శర్మగారు వీరు ఆజానుబాహులు, ఉద్దండులు, ఎదుటి వారికి వారితో మాట్లాడగల దమ్ములుండవేమో, మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీ నుండి నియమింపబడినవారు. వీరు జరుగబోవు సభకు సమావేశ కర్తలే కాక సభాధ్యక్షులుకూడా.

ఒకనాడు రామచంద్రరావుగారు నాతో నరసింహారావు పేటలోని సదరు బాలబాలికలను చేర్చి బడి నడుపుతూ ఉండు నేను డి.ఇ.ఒ గారిని తీసికొనివచ్చి చూపించెదను. అదీకాక ఆ సభకు నీవు కూడా రమ్ము. ఈ సందర్భముగా కొన్ని పద్యములు కూడా వ్రాసికొని రమ్ము. నీకు సభలో చదువుటకు సావకాశమిప్పించెదను. అనిచెప్పిరి. నేను సభకు వెళ్లితిని. రాయకుదురు నుండి పెమ్మరాజు లక్ష్మీపతి కవిగారు తమ ఉపాధ్యాయ బృందముతో విచ్చేసిరి. సభాప్రారంభమున లక్ష్మీపతిగారు అధ్యక్షులుగా ఉన్న విశ్వనాథ శర్మ గారికి స్వాగత పద్య రత్నములు చదివి సమర్పించిరి. సమావేశమునకు ముఖ్యకారణము యుద్ధము గురించి నిరసించుట. అందుపై రామచంద్రరావు గారు డి.ఇ.ఒ గారి అనుమతి తీసికొని నన్ను మాట్లాడమనిరి. "జార్జిరాజున కగుగాక జయసమృద్ధి" అనుమకుటముగల సుమారు 20 గీత పద్యములు చదివివినిపించితిని. నా పద్యములు సభ్యుల నాకట్టుకొనెను. కరతాళ ధ్వనులు మ్రోగెను. అధ్యక్షులు నా పద్యములను ప్రశంసించుచు మాట్లాడిరి. రామచంద్రరావుగారు సంతోషించిరి మాటదక్కి నందుకు నేను ఆనందించితిని.

ఈలా ఉండగా రామచంద్రరావుగారు నన్ను పిలిచి రేపు బడిపిల్లలను చేర్చి వనిమిశెట్టి వారి భవనమున బడి నడుపుచుండుము. నేను డి.ఇ.ఒ గారిని తీసికొని వచ్చిచూపించెదను అని అందుకు కావలసిన చిత్రపటములు వగయిరా ఇచ్చిరి. వారు చెప్పినట్లు బడినడుపుచుండగా మరునాడే డి.ఇ.ఒ గారిని దారిలో ఆపి నా బడికి తీసికొనివచ్చిరి. పిల్లలు 50, 60 మంది దాక ఉండిరి.

"ఈ ప్రాంతమున బడిలేదు, మరొకచోటునకు రస్తా దాటి వెళ్ళలేరు" అని అంటూ నిన్న సమావేశములో పద్యములు చదివినవాడు ఈ ఉపాధ్యాయుడే అని గుర్తుచేసి వనిమిశెట్టి సత్యనారాయణ గారిని కూడా పరిచయము చేసిరి. అందుమీద శర్మగారు సంతోషించి ఇవి

యుద్ధపు రోజులు ప్రభుత్వము నుండి ఆర్థిక సహాయము అందదు. అదీకాక క్రొత్త బడులకు అనుమతిలేదు. అయినా నీవు సిఫార్సుచేయుము. ఆపై విషయము నేను చూడగలనని శర్మగారనిరి. అందుపై సత్యనారాయణ గారు స్పందించి మీరు పాఠశాలకు అనుమతి యిస్తే నేను పాఠశాలకు భవనము నిర్మించి యిస్తానని మాటలో మాట కలిపి వారికి తమ యావరణ ప్రాంతమంతా చూపించిరి. శర్మగారు సంతృప్తిపడిరి. నేను పాఠశాల ఆలాగే శ్రమపడి స్వశక్తి మీదనే నడుపుచు వనిమిశెట్టి వారి బిడ్డలకు ముఖ్యముగా చదువు చెప్పుచునే యుంటిని.

ప్రపంచ మహా సంగ్రామ సమయములో మనజిల్లాకు పాల్ దొరగారు జిల్లా కలెక్టరుగా ఉండిరి. వీరు కూడా అధికారికముగా గొప్ప యుద్ధ ప్రచార సమావేశము ఏర్పాటుచేసిరి. నేను కూడా ఆసభలో పాల్గొనుటకు సావకాశము చిక్కెను. జార్జిరాజుగారి విజయమును ఆకాంక్షించుచూ హిట్లరు దురాగతమును నిరసించుచు కొన్ని పద్యములు చదివితిని. పాల్ దొరగారు చాల మెచ్చుకొనిరి. నా పద్యములు తీసికొని ఏలూరు నుండి వెలువడుచున్న ఒక పత్రికలో ప్రకటింపచేసిరి. నాకొక వెండి పతకము గూడ నొసంగిరి.

చివరకు రామచంద్రరావు గారి కృషితో పాఠశాలకు అనుమతి ఇచ్చిరి. 1944నుండి బడిని నలుగురు ఉపాధ్యాయులతో నడుపుచుంటిని. వనిమిశెట్టి వారు చక్కని పాఠశాల భవనమును నిర్మించి యిచ్చిరి. ప్రభుత్వమువారి ఆర్థిక సహాయము (గ్రాంటు) నాకు కూడా లభించినది. నా కవిత్త్వము నాకెంత మహోపకారము చేసినదో దీనివలన తెలియగలదు. ముప్పది సంవత్సరములు సర్వీసు పూర్తిచేసి విశ్రాంతి తీసికొంటిని. తరువాత సదరు పాఠశాల మున్సిపాలిటీ వారికి ఒప్పగించబడినది.

నేను తాడేపల్లిగూడెంలోనే స్థిరపడితిని. నాతల్లిదండ్రులు పెద్దలైరి. వారిని నాతక్కిన సోదరసోదరీలు కనిపెట్టుచుండిరి.

మా తండ్రిగారు వ్యవసాయకులు కూడా. కొంత ఊడ్పు భూమి కలదు. గ్రామములోనికి వచ్చిన పండితులు, హరిదాసులు వగయిరా ఎవరువచ్చినా మాయింటనే అతిథి సత్కారములు జరుగుచుండెడివి. మాతండ్రిగారికి ఒకరికి అన్నము పెట్టుటన్న ముందడుగు. పంక్తిని మరొకరు లేకుండ సాధారణముగా భుజించెడివారు కాదు.

మాఅమ్మగారు రామ మంత్రోపదేశము పొందిరి. చదువు లేక పోయినా ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు, అష్టపదులు వగైరా మాసోదరి చెప్పగా ఆమె వల్లించు కొనుచుండెడిది. అతిధులు యెవ్వరు యెప్పుడు వచ్చినా విసుగులేక వండిపెట్టెడిది. పూజాపురస్కారములు ఉపవాసములు దేవీపూజలు చేయుచుండెడిది. ప్రొద్దు చూడ కుండ భుజింపలేదు. ఓర్పులో భూదేవి అనిచెప్పవచ్చును. అట్టి మాతాపితరులు లభించిన మేము ధన్యులము.

నేను సేవచేయలేదనే తపనకలిగి వీలయితే రామకథ రచించి వారికి కానుకగా సమర్పింప వలెనని యాలోచన కలిగినది. 1960లో సూర్యరామాయణము రెండు కాండలు వ్రాసితిని. దీనికి ముందే మాతండ్రిగారు స్వర్గస్థులైరి. దానిని మా అమ్మగారికి వినిపించితిని. 1963లో ఆమె నిర్యాణము పొందిరి. 1968 సంవత్సరములో తాడేపల్లిగూడెంలో భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి సేవాసమితిని స్థాపించుకొంటిమి. భజనలు సభలు సమావేశములు

పుట్టపర్తికి రాకపోకలు ఈ సందర్భముల వలన నారామాయణము వెనుక బెట్టితిని. ఆరాముడే ఈ సాయిరాముడని నాభావన. క్రమముగా వయసు ముదిరినది. మధ్య మధ్య యేవేవోరచనలు చేయుచునేయుంటిని. తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడులో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామిపై అష్టోత్తర శత సీస పద్యములు వ్రాసి సమర్పించితిని. స్థానాచార్యులు వరదాచార్య సోదరులు వేయినూట పదార్లు సన్మానము చేసిరి.

గొట్టుముక్కల సూర్యనారాయణరాజుగారు పాలకవర్గము వారును గౌరవించిరి. ఇటీవలనే సూర్యరామాయణము గురించి ఆలోచన కలిగినది. తల్లిదండ్రులకు కానుకగా వ్రాసితినికదా! వెంటనే 1995లో తిరుమల తిరుపతి దేవస్థానము వారికి పంపగా వారు ఆర్థిక సహాయమునకు అంగీకరిస్తూ 1997 మే నెలలో ఆర్డరును పంపుచు తక్కిన కాండలు నాలుగును పంపిన దానికి కూడా ఆర్థిక సహాయమందించెదమని కూడా తెలిపిరి. వారిచ్చిన ఈ ప్రోత్సాహమునకు ధనసహాయమునకును సర్వదా కృతజ్ఞుడను.

బ్రహ్మశ్రీ భారతం శ్రీమన్నారాయణగారు భీమవరమునందలి ఓరియంటల్ కాలేజీకి ప్రిన్సిపాల్‌గా ఉన్నవారు. వీరితోనాకు కాకతాళీయముగా పరిచయము కలిగెను. నా రామాయణము వారికిచ్చి వారి అభిప్రాయమిప్పింప నర్థించితిని. నేను పరిచితుడను కాకపోయినను నా అభ్యర్థనను మన్నించి పుస్తకమును పరిశీలించి శ్రద్ధగా చదివి నాకు కొన్ని సలహాల నిచ్చుటయే కాక సౌహార్ద నివేదనము కూడా ప్రసాదించిరి.

అంతియేకాదు తక్కిన కాండలు కూడా పూర్తి చేయవలసినదిగా సలహాయిచ్చిరి. సదభిప్రాయమొసంగిన బ్రహ్మశ్రీ భారతం శ్రీమన్నారాయణ గారికి సర్వదాకృతజ్ఞుడను.

బ్రహ్మశ్రీ ఈమని వెంకటేశ్వర్లు గారు ఇండియన్ బ్యాంక్‌లో క్యాషియర్‌గా పనిచేసి విశ్రాంతి తీసుకొనుచున్నవారు. వీరు మాప్రక్కనే నివాసముండెడివారు. ప్రస్తుతము గుంటూరులో ఉంటున్నవారు, వీరికి నాయందు మిక్కిలి ప్రేమ, నా కవిత్వము నందు గౌరవము కలవారు, సాంప్రదాయ బద్ధమైన జీవితము గడుపుచున్న భూసురోత్తములు, సహృదయులు, శాంతస్వభావులు, వీరు నారామ కావ్యము ముద్రించుచున్నట్లు తెలిసికొని నేను అర్థించకుండగనే తమంత తాము ముందుకు వచ్చివారుకూడా కావ్యముద్రణకు సహాయమందించిరి. వీరికి నేనెంతో ఋణపడియున్నాను. వీరికి నా కృతజ్ఞతాభివందనములు. శ్రీరామచంద్రుడు వీరిని సకుటుంబముగా సర్వదా రక్షించుగాక!

సుమారు నాలుగు దశాబ్దముల నాడు రచించిన నా బాలకవిత్వ రామాయణ మీ నాటికి ముద్రింపగల్గుట తిరుపతి వెంకటేశ్వరుని అనుగ్రహమే! మాతాపితరుల ఆశీర్వాదభాగ్యమే!

తాడేపల్లిగూడెంలో సత్య ఆఫ్‌సెట్ ప్రింటర్స్ వారు శ్రద్ధగా సకాలములో గ్రంథమును ముద్రించి యిచ్చిరి. ఈసందర్భమున గ్రంథములో తప్పులు దొరలకుండా యెంతగానో శ్రద్ధతీసికొని నాయందు ప్రత్యేకాభిమానము చూపించిరి. వీరికి సర్వదా కృతజ్ఞుడను.

ఇట్లు

గ్రంథకర్త

సౌహార్ద నివేదనము

మానవజాతి మనుగడకు మహనీయతను గూర్చు పరికరములలో ప్రధమగణ్యమైన సంస్కృతీ చిహ్నమైన సాహిత్య సమారాధనము. ఇది రెండు విధములుగాను పాథేయమగును. ఒకటి వాఙ్మయ పఠనము రెండు పరిశీలనము. పరిశీలనములో వాఙ్మయగత విషయమంతయు మననావస్థకు వచ్చును. స్మరణము మననమునకు మూలకందము. పుణ్యశ్లోకుల చరిత్రమును మాటిమాటికి స్మరించుకొనుట వలన చిత్త మాలిన్యము తొలగి ప్రశాంతి చేకూరును. దానితో యిహలోక విషయముల నుండి చిత్తము విడివడి యలౌకికానందము నందుకొనును

అట్ల లౌకికానందము నందుకొనుటయే భారతీయ సంస్కృతి. మన వేదఋషులట్టి యానందమును తామనుభవించుటయే కాక దానిని వాఙ్మయ రూపమున నితరుల కందించి ధన్యులైరి. ఆవైదిక ఋషి మార్గము నందరికి నందుబాటులోనికి దెచ్చుటలో లౌకికులైన కొందఱు కవులు గూడ తమవంతు కృషిచేసిరి. ఆదిమకాలమున వెలసిన కవులందఱు వేద ఋషులతో సమానమైన యుదాత్త చరిత్రులే! వారు చేసినది కవిత్వము కాదు. వేదార్థ ప్రపంచీకరణమే. వారలలో ప్రాచీనుడు ప్రధముడు వాల్మీకి. ఆయన రచించిన రామాయణ కావ్యము వేద సంస్కృతి కనుగుణముగా ప్రవర్తించిన శ్రీరాముని దివ్యచరిత్రము. వాల్మీకి గైర్వాణభాషలో రచించిన దాయాకాలములలో వివిధ దేశ భాషలలోని కనువదింపబడెను. కొందఱు దేశ భాషా కవులు సంస్కృత కావ్యమును ముక్కి ముక్కిగా అనువదింపగా కొందఱు కధను మాత్రము గైకొని తమ స్వీయ ప్రతిభచే స్వతంత్ర కావ్యముగా వెలార్చినారు. వారిలో మన సూర్యనారాయణగారొకరు. వీరి రామాయణము సూర్య రామాయణముగా వెలసినది. ఇప్పటి కందలి బాలకాండము అయోధ్య కాండము పూర్తియైనవి. ముప్పది యేండ్ల క్రితమే రచింపబడి యుండుట ప్రశంసనీయము.

కధా ప్రధానమైన రచనయిది. ఆకధ కూడా మూలమునకు అనుసరణమే కాని యధామూలానువాదముకాదు. రామాయణము తెలుగు దేశమున చెట్లు ప్రచారములో జనుల నోళ్ళలో స్థిరపడినదో యారీతి యంతయు నీకవి గ్రంధస్థము చేయుట విశేషము. ఈయన రచించిన పద్యమునకిది మూల శ్లోకమని చూపుట కుదరదు. ఇందలి పద్యశైలి సులభమై సుకుమార పద సంకలితమై యొప్పుచున్నది. ఒక తఱము క్రిందటి తెలుగు ప్రజ తఱచుగా వాడుకొను దేశీయ పదములు, నుడికారములు, పదబంధములుఁ నీ గ్రంధమున పద్యరూపమున ప్రత్యక్షమయి "ఇది మన భాష కదా" యనెడి సంతృప్తితో చదువుట ప్రారంభించినది మొదలు చివఱి వఱకు దన వెంట మనలను గొనిపోగల జీవన భాషా వాహిని శ్రీసూర్యనారాయణుల నోట జాలువాఱినది. తెలుగు లోని నుడుల నొలుక బోసినది. కధా ప్రధానమైన రచన కాన నీకావ్యమున వర్ణనలంతగా గానరావు. కానియయోధ్యా పురవర్ణనమున మఱి కొన్నిచోట్లఁ బ్రాచీన ప్రబంధ శైలినిఁ జూడగలము. అయోధ్యా నగరము నందలి యేనుగులను వర్ణించుచుఁ నవి చెప్పినః-

చ. సురపతి ఱెక్కలన్ నఱకుచున్ జనుచుండిన వేళ వీనినిం
బొరపడవచ్చుఁ గొండలని ముందుగయోజనచేసి తెల్విమై
గుఱుతులు పెట్టెనంచుఁ ననుకొందురు విజ్ఞులు లేకయుండినన్
కరులకు దంతముల్ పొడవుగ్గా నిగుడంబని యేమి తత్పురిన్

ఈ పద్యములోని హేతూత్ప్రేక్ష క్రొత్త గానే కాక కవి ప్రతిభద్యోతకమగు చున్నది. సీస పద్య రచనలో నీకవి ప్రత్యేకమైన నేర్పు ప్రదర్శించినాడు దశరధుడు బిడ్డలు లేరని వగుటను వర్ణించు చోట

సీ॥ చిన్ని కందుల నవ్వువెన్నెలలో బిందని
గీము కాదది వట్టి గాముగాని"

అని నడిచిన సీసము పోతన రచనను దలపించుచున్నది. ఎచ్చట నీకలి సీసము నెత్తుకొనినను నచ్చటనొక సన్నివేశ సౌందర్యముగాన నగును. దశరథుఁడు రామజననానంతర మాతడు పెరిగి పెద్దవాఁడగుచుండగా నీడు వృద్ధత్వ భారములో గ్రుంగిన దశను కవి వర్ణించుచు

సీ॥ "తలమున్క కిరీటి తానమాడిన రీతి
భూపతి తల ముగ్గుబుట్ట యయ్యె"

నిత్యాదిగా గల పద్యములను జెప్పి పాఠకుల సహృదయతకు, గానుకగా నొసంగుట కడుంగడు స్తోత్రపాత్రము.

పాత్ర చిత్రణములో నీయన ప్రదర్శించిన నైపుణి గణనీయమైనది. ఈ పాత్రలు మనకు దెలిసిన మాటలు మాట్లాడు మన మెఱిగిన చేష్టలు చేయుచు మన కుటుంబములోని సభ్యులవలె మనలోఁగలిసిపోయి యొక యాత్మీయత వెలార్చి యొకకుటుంబ వాతావరణమునుఁ గల్పించి మనల నలరింపజేయును. ఈరీతిగా పాత్రల రూప రేఖలను దీర్చిన కవి ధన్యుఁడు. శ్రీరాముని లక్ష్మణుని మునివెంట వచ్చు వారినిం జూచి మిధిలాపుర కన్యకలు మురిపెముతో మెచ్చుకొన్నప్పటి మాటలీ సందర్భమున నెన్నవలసినవి. ధనుర్భంగా నంతరము పెండి వేడుకలు చూడముచ్చుట పడినప్పటి పుర కన్యకల మాటలు ముత్యాలమూటలు

క. కౌసల్యానందనునకు
ఓసీ! మైథిలికి నేడె యుద్వాహమటే!
చేసిన పుణ్య ఫలంబిది
వాసవి రావమ్మ! వేగవలదో కొమ్మా!

క. తుమ్మెదలు మ్రోగుచున్నవి
కొమ్మలఁ గోకిలలు పాడుకొనుచున్నవి పు
ష్పమ్ములు నవ్వుచునున్నవి
కమ్మని శుభవేళ యిద్ది కలికీ! రావే!

రాముడు జమదగ్న్య రాముల యన్యోన్య సంభాషణము నందును, కైక మంధరల సంభాషణము నందు దశరధుడు-కైక యాడు కొన్న నిష్ఠుర భాషణములందు – ఈ రీతిగా నన్ని సందర్భములలోని పాత్రల స్వభావమునకు తగిన పలుకు బళ్ళను ప్రయోగించిన ఈ కవి భాషావైదుష్యములు విశేష ప్రశంసా పాత్రములు.

ఇట్లాద్యంతము నీ సూర్యరామాయణమొక అమృత భాద్యము వలె పాఠకుల నూరించుచునే యున్నది. వీనినన్నిటిని వివరించుటకొక పెద్ద గ్రంధమే వ్రాయవలసియుండును. చదువరుల సహృదయతకు దక్షిణభాగములలోని సౌందర్యాస్వాదన భారమును విడిచి మఱియొక సారి కవి ప్రతిభకు ప్రణతులు సేయుచు సెలవు తీసికొందును.

తాడేపల్లిగూడెం
23-2-97

భారతం శ్రీమన్నారాయణ
ప్రిన్సిపాల్ ఓరియంటల్ కళాశాల భీమవరం

విషయ సంగ్రహము

బాలకాండ

1. శ్రీరామ గజాజన సరస్వతి వాల్మీకి గురు ప్రార్థనములు ఇతర వర్ణనలు
2. శ్రీరాముని విశిష్టత
3. దశరధునకు సంతానము గూర్చి విచారము
4. పుత్ర కామేష్టి
5. యజ్ఞపురుషుడు పాయస మిచ్చుట.
6. శ్రీరామాదుల జననము
7. విశ్వామిత్రుడు దశరధుని వద్దకు వచ్చుట
8. విశ్వామిత్రుడు రాక్షసులు పెట్టు బాధలను దశరధునకు చెప్పట
9. శ్రీరామ లక్ష్మణులను తనతో పంపుమని విశ్వామిత్రుడు కోరుట
10. దశరధుడు సాకులను జెప్పట
11. శ్రీరామ లక్ష్మణులు విశ్వామిత్రుని వెంబడించుట
12. మంత్రోపదేశము అస్త్ర శస్త్ర ప్రదానము
13. మునిపల్లె వాసుల స్వాగతము
14. తాటక సంహారము
15. కౌశికుని సిద్ధాశ్రమము
16. యాగ సంరక్షణము మారీచ సుబాహులతో యుద్ధము
17. శ్రీరామ లక్ష్మణులతో కౌశికుడు మిథిలకు ప్రయాణము
18. అహల్యా శాప విమోచనము
19. సీతా స్వయం వరము
20. ధనుర్భంగము
21. సీతారామ కళ్యాణము
22. పరశురామ గర్వభంగము

విషయ సంగ్రహము

అయోధ్య కాండ

1. అయోధ్యలో దశరథుడు
2. వృద్ధుడైన దశరథుని విచారము
3. రామ పట్టాభిషేక నిర్ణయము
4. మంధర కైక సంవాదము
5. పట్టాభిషేక భంగము
6. శ్రీ రామ వనవాసము
7. గుహుడు
8. భరద్వాజుని విందు
9. వాల్మీకి సందర్శనము
10. చిత్రకూట నివాసము
11. దశరథుని నిర్యాణము
12. భరతాదులు దండకారణ్యమున శ్రీరాముని వద్దకు వచ్చుట
13. పాదుకా ప్రదానము
14. పాదుకా పట్టాభిషేకము

ఓం శ్రీ సాయిరామాయనమః

సూర్య రామాయణము

(బాల, అయోధ్యకాండలు)

రచయిత

వీరుభొట్ల సూర్యనారాయణ

శ్రీసత్యసాయి కవితానిలయము

భాగ్యలక్ష్మీపేట

తాడేపల్లిగూడెం - 534102

ప॥గో॥ జిల్లా:

1997

సూర్య రామాయణము

© హక్కులు రచయితవి

ప్రధమ ముద్రణ
ఈశ్వర శరత్ 1997

ప్రతులు : 1000

మూల్యము రు. 25

This Book is Published with the Financial assistance of Tirumal Tirupati Devasthanam under their scheme aid to public religious works.

ముద్రణ :
శ్రీసత్య ఆఫ్‌సెట్ ప్రింటర్స్
తాడేపల్లిగూడెం
ఫోన్: 23360.

ఆత్మీయము

నా జన్మ స్థలము పూర్వపు భీమవరం తాలూకా రాయకుదురు గ్రామము. శ్రీకృష్ణదేవరాయల వారు తమ జైత్రయాత్ర సందర్భమున ఈ ప్రదేశమున విడిది చేసినట్లు చెప్పబడుచున్న అనేక చారిత్రక చిహ్నములు గలవు. గుఱ్ఱాలబీడు, ఆలకోటి మెఱక, దివాణం గుఱువు మొదలైనవి. ఈ ప్రాంతమును రాయకుదురని కూడా పిలుచుటయే పెద్ద తార్కాణము.

నా ప్రాథమిక విద్య రాయకుదురు నందును, మాధ్యమిక విద్య సమీపములోని వీరవాసర గ్రామము నందును, ఉన్నత పాఠశాల విద్య పెంటపాడు గ్రామము నందును చోటు చేసుకొన్నది. నేను 1926-27 సంవత్సరమున వీరవాసరము నందు చదువునపుడు తణికెళ్ళ శ్రీరామమూర్తి అనే సహాధ్యాయి ఉండెను. ఇతను ఎండగండి నివాసి. మేమిద్దరము ఒకే చోట నుండి చదువుకొను వారము. ఆ రోజులలో విశ్వదాత కాశీనాధుల నాగేశ్వరరావు పంతులు గారి ఆధిపత్యమున నడుపబడుచున్న ఆంధ్ర సాహిత్య మాసపత్రిక భారతి మిక్కిలి ప్రాచుర్యము సంతరించుకొన్నది.

అవి సాహిత్యమునకు మంచి విలువగల రోజులు. దువ్వూరి, రాయప్రోలు, వేలూరి, వేటూరి, విశ్వనాధ, గుఱ్ఱం, మంగిపూడి, కరుణశ్రీ, దివాకర్ల, దేవులపల్లి తల్లావఝ్ఝుల, పాలగుమ్మి, కాశీపట్నం, పెమ్మరాజు మున్నగు కవిపండితులు, విద్యావేత్తలు, శాస్త్రజ్ఞులు మున్నగు వారు తమ తమ వ్యాసములతో భారతిని అలంకరించెడివారు.

మా పాఠశాలోపాధ్యాయులు, సాహిత్య ప్రియులైన వారొకరిద్దరు అందుండి ముఖ్యమై మనోజ్ఞమైన వ్యాసములను చదివి తరగతిలో వినిపించెడివారు.

"లేజవరాలు చెక్కు గీటిన వసవల్చు బాలకుడు డెందమునన్ కలగంగ నేర్చునే" అని శ్రీనాధ మహాకవి నుడివినట్లు ఆ వ్యాసములు వినిమే మెంత వరకు నాకర్షితుల మైతిమో నాకిప్పుడు జ్ఞప్తి లేదు. కానీ అది లగాయతు నేను భారతి ప్రతికను వీలైనప్పుడెల్ల చదువుచుండు వాడను.

నా సహాధ్యాయి తణికెళ్ళ శ్రీరామమూర్తి యొకనాడు "మనము కూడా కవిత్వం వ్రాద్దామా" అని అనెను. అందులకు నేను స్పందించి సరే యంటిని. పది నిమిషములు వేరు వేరుగా కూర్చుండి ఏవేవో వ్రాసి ఉభయులము చదువుకొని అవ్యక్తానందము ననుభవించితిమి. కవిత్వమేమో దాని లక్షణములేమో తెలియని మాకు ఇంత అనురక్తి కలుగుటకు కారణము ఆ వాణి కే యెఱుక. కాల క్రమమున ఈ "కవిత్వము"ను మాట మామధ్య జ్ఞప్తి యున్నదో లేదో నేను చెప్పలేను.

ఆ రోజులలో ఎనిమిదవ తరగతిలో "అమల" అను ఉపవాచకముండెను. దీనిని పూర్తిగా చదివిన పిమ్మట నేను దాని చివర నా అభిప్రాయముగా నొక పద్యము వ్రాసితిని. ఆ పద్యమేమన

"అమలాయను ఈ పాత్రము
విమలంబగు మనసుతోడ నెవ్వడు చదువున్
కమలాప్తు డొసగు వారికి
విమలైశ్వర్య పదవి వైభోగంబుల్"

మా పాఠశాల తెలుగు పండితులు శ్రీమాన్ గొడవర్తి అళఘురాచార్యుల వారు నా పద్యమును చూచుట తటస్థించినది. వారా పద్యమును చదువుకొని నవ్వుచు "కవిత్వము వ్రాయుచున్నావా" అని అనిరి. నేను మాట్లాడలేదు. నా వ్రాత వారి కంటబడినందుకు సిగ్గుపడి తలవంచితిని.

ఈ పద్యము నేను లయనుబట్టి వ్రాసినదే గాని లక్షణము తెలిసి వ్రాసినది మాత్రము కాదు అని గట్టిగా చెప్పగలను. ఆ తరువాత వారే తాము రచించిన ఒక పద్యమును నల్ల బల్లపై వ్రాసి గణయతి ప్రాసలను, లక్షణముల గూర్చి చెప్పిరి. ఇది ఎంత వరకు అర్థమైనదీ నేను చెప్పలేను. నేను పద్యము వ్రాసినానని విన్న ఒక సహాధ్యాయి నన్ను బాలకవి అని పిలుచుట మొదలుపెట్టెను. ఈ తరువాత సులక్షణసారము అను గ్రంథమును కొని స్వయముగా చదివి అర్థము చేసుకొను వాడను.

మాధ్యమిక విద్య పూర్తి అయిన తరువాత ఉన్నత పాఠశాల విద్యకు పెంటపాడు వచ్చి మా మేనమామ గారి ఇంట ఉండువాడను. ఈ సమయములో పూర్వ సాహిత్య గ్రంథములు కూడా మధ్య మధ్య చదువుచుండు వాడను. తాడేపల్లిగూడెంలో క్రొత్తగా నెలకొల్పబడిన గ్రంథాలయమునకు తఱచుగా వచ్చి సాహిత్యపత్రికలు గృహలక్ష్మి, భారతి, ఉదయిని, కృష్ణాపత్రిక మున్నగు వాటిని చదువుచుండు వాడను. తరగతిలో సందర్భాను సారముగా ఏవేవో పద్యములు చెప్పుట జరిగి తోటి విద్యార్థులే కాక ఉపాధ్యాయులు కూడా మెచ్చుకొనుచుండువారు. క్రమముగా సాహిత్యమన్నను, కవిత్వమన్నను, అభిమానాభిరుచులు పెరుగసాగెను. తోటి విద్యార్థులు నన్ను బాలకవి అని పిలుచుచుండెడి వారు.

మాజీ స్పీకర్ కళాప్రపూర్ణ శ్రీ వనల సూర్యచంద్రరావుగారి సోదరుడు సత్యనారాయణమూర్తిగారు. వీరు కొంతమంది స్నేహితులతో సాయం సమయమున పెంటపాడు కాలువ గట్టున గూర్చుండి యేవో కబురులతో కాలక్షేపము చేయుచుండగా నేనాదారి వెంబడి వెళ్ళుచుండుట గమనించి యందొకమిత్రుడు బాలకవిగారూ ఈలారండి అనిపిలిచెను. కొన్ని నిమిషములయిన తరువాత మన సత్యంగారిపై యేదయినా పద్యం చెప్పండి అని అనెను. ఇది అతను సరదాకు అన్నమాట కావచ్చు నేను కూడా సరదాగానే స్పందించి ఇట్లు చెప్పితిని.

ఉ॥ ప్యాసయినాడు స్కూల్ ఫయినను ఫస్టుగువీస్టున నంతనేగి మ
ద్రాసుననుండు ప్రెసిడెనిసి కాలేజీయందున చేరినాడు, వి
ద్యా సతితోడునీడగ గృతార్థుడునయ్యెడు గాక! సత్య మీ
క్లాసును పైది పైదిని భళా! యని మెచ్చగనెల్ల వారలున్!

ఈలా జరుగునని నేనెన్నడు ఊహించలేదు. అందరు కరతాళ ధ్వనులు చేసి సంతోషించిరి. మెప్పుమాట యేలాగున్నను మాట దక్కినందుకు చాల సంతోషించితిని. నేను చెప్పిన పద్యమన

దోషములుండవచ్చు. ఆశువుగాన చాటు పద్యమున వచ్చునేమో! విజ్ఞులే చెప్పవలెను. ఈ తరువాత శ్రీ సత్యనారాయణమూర్తి గారు బి.ఎ., యం.ఎ కూడా ప్యాసయి తాలూకా బోర్డు ప్రెసిడెంటు పదవికూడా నిర్వహించిరి.

ఉన్నత పాఠశాల విద్య పూర్తియైన తరువాత రాయకుదురు వెళ్లి కొన్ని సంవత్సరములు కాళీగానేయుంటిని. ఈ సమయములో గ్రంధాలయమునకు వెళ్ళి పూర్వ సాహిత్య గ్రంధములు చదివెడి వాడను తిక్కన గారి విరాటోద్యోగ పర్వములు, నన్నయ ఆదిపర్వములోని కొంత భాగము కంఠస్థము చేసితిని మధ్య మధ్య భీమవరం తణుకు రాజమహేంద్రవరం మున్నగు ప్రదేశములకు సాహిత్య సభలకు వెళ్లి గమనించు చుండువాడను.

భీమవరము నందు వంగూరి రామారావు గారు అత్తిలి సూర్యనారాయణ మూర్తిగారు కలిదిండి నరసింహరాజు గారు తటవర్తి కృష్ణమూర్తిగారు వీరొక సమితిగాయుండి సాహిత్య సమావేశములు జరుపుచుండువారు. వీరితో నాకు పరిచయ మేర్పడెను. ఈ సమయమున ఒక వ్యాసరచన పోటీని యెవరో నిర్వహించిరి. అందులో ప్రధమ బహుమతి నందు కొంటిని.

కాటూరి పింగళి జంటకవులు రచించిన సౌందర నంద పద్యకావ్యముకొని పలుసార్లు చదివి దాని చివర నొక పద్యము కూడ వ్రాసితిని.

ఉ॥ సౌందర నంద కావ్య సరసప్రతిభా రచనా విశేషముల్
అందరికిన్ దురూహ్యములలభ్యములౌటనుఁజేసి తద్రస
స్యందమునాకు నిత్యమును షడ్రసభోజనమిచ్చు నెందు పూ
ర్ణేందుకళల్ కదా సురల కెల్లరకున్ననుభోజ్యమౌ గతిన్

తీరిక వేళలందు పెమ్మరాజు లక్ష్మీపతి కవిగారిని కలిసికొను వాడను వీరు సరళహృదయులు, ఆధ్యాత్మిక చింతన కలవారు తమ రచనలను నాకు వినిపించి సాహిత్యమును గూర్చి యేవో విషయములు చెప్పుచుండు వారు. జాతీయ కవిగా సుప్రసిద్ధులైన మంగిపూడి వెంకటశర్మగారు తఱచుగా మా గ్రామము వచ్చు చుండెడి వారు. నాకు వారితో పరిచయ భాగ్యము లభించెను. వీరు రాయకుదురులో ఉండగా గుడివాడ వాస్తవ్యులు కొగంటి దుర్గా మల్లిఖార్జనరావు గారొను సాహిత్యాభిలాషి వెంకట శర్మగారితో కొన్ని రోజులు గడిపి వారి జీవితచరిత్ర వ్రాసెను. నేను కూడా కొన్ని పద్యములు శర్మగారిని గురించి వ్రాయగా వారా పుస్తకములో వేసికొనిరి. అవిః-

క॥ తెలుగు సరస్వతి కొప్పున
గులుకుం గబ్బంపు పూలు గ్రొంక్రొత్తలు ౘ తా
వులు సింద నౌరు సొరులు
వెలయం గ సేసిరీ నవీన యుగకవుల్

క॥ అందొక్క సిద్ధహస్తుని
సుందర కవితా విలాస సూక్తి నిధిని నే
డందరును తెలిసియుండిరి
కందళితం బతని "ముద్దుకత" మూలమునన్

క॥ పిప్పరలో నింతటి కవి
చొప్పిడి నాడన్న పూర్వ సుకృతముకాదా
మెప్పందె తెలుగు నేలయు

పుష్పముతో తోటయే గుబుల్గొను రీతిన్ ఇత్యాదులు శర్మగారు జాను తెనుగు కవిగా పేరొందినవారు. నిరాడంబరులు, వీరు వ్రాసిన "మడ్డుకత" చిన్న కావ్య ఖండికను మెచ్చుకొని వీరిని పాల్కూరికి సోమనాధునితో పోల్చి భారతిలో ఒకరు వ్యాసము రచించి ప్రశంసించియుండిరి. ఒకరికి చేయి చాపని వ్యక్తి. అపర పోతన వంటివారు, దేశభక్తులు స్వరాజ్యోద్యమములో పాల్గొన్నవారు.

నేను పెంటపాడు ఉన్నత పాఠశాలలో చదువు చుండగా రాసు రాట్కవిగా సుప్రసిద్ధులైన వి. రామసుబ్బారాయకవిగారితో పరిచయ భాగ్యము కలిగెను. వీరు చెళ్ళ పిళ్ళ వారికి ఏకలవ్య శిష్యుని వంటివారు. ఆంధ్రదేశమందలి కవులందరితోను పరిచయముగలవారు. వీరిప్పటికే కొన్ని శతకములును ప్రసన్న భారతమను పద్యకావ్యమును వ్రాసినవారు. నైజాము రాజ్యము లోని జటప్రోలు సంస్థాన మందలి కొల్లాపురమున ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఉండిరి. వీరు పల్లెపట్టులెందెన్నో ప్రాధమిక పాఠశాలలను స్థాపించి విద్యావ్యాప్తికి తోడ్పడుటయే గాక యెందరో విద్యా వంతులకు ఉపాధి కల్పించినవారు. పాఠశాలలపై తణికీ కూడ చేయుచుండువారు. యువరాజా సురభి జగన్నాధ రాయబహద్దర్ వారు వీరి శిష్యులే. వీరు పాఠశాల శిష్యుల పట్ల కఠినముగా ప్రవర్తించుచు క్రమశిక్షణలో ఉంచువారు. వీరి విద్యార్థులెందరో ఉన్నత పదవుల నలంకరించి గురువుగారన్న చివరవరకు గౌరవాభిమానములు చూపెడివారు, నేనెఱుగుదును. రామ సుబ్బారాయుడు గారి స్వగ్రామము గోవూరు(కొవ్వూరు) వేసవి సెలవులకు స్వగ్రామము వచ్చువారు. వీరు మామామ గారికి తోడల్లుడుగారు. వీరు ఒక వేసంగికి పెంటపాడు వచ్చిరి. తోడళ్ళుళ్ళు యేవేమో కబురులు చెప్పుకొనెడివారు. మధ్య మధ్య రామసుబ్బారాయుడుగారు తమ రచనలు కూడా చదివి వినిపించెడివారు. ఈలా ఉండగా నాభార్య నేను వ్రాసియుంచుకొన్న ఒక పద్యముల కాగితమును నాకు తెలియకుండ తన బాబయ్య గారికిచ్చెను. అందులో గణేశ సరస్వతి మున్నగు ప్రార్ధన పద్యములు గలవు. అవి వారు చదువుకొని నాదగ్గరకు వచ్చియేవో కుశలప్రశ్నలడిగి నాపద్యములు మెచ్చుకొనుచు నాతోడనే కాక వారితోడల్లుడుగారితో కూడ యేవేవో ప్రశంసావాక్యములు చెప్పిరి.

వీరు తెలుగు ఇంగ్లీషు పాళీభాషలలో దిట్టలు బెనారస్‌లో బి.ఎ. ప్యాసయినవారు. మాటకారి మంచి ఇంగ్లీషు వ్రాయగలరు. వీరు అప్పటికే కొంతమంది చిన్న పెద్ద కవులను జేర్చి స్నేహలతా కవితా సంఘము నడుపుచుండిరి. అందులో 20 వరకు సభ్యులుండిరి అందరు ఉద్దండులే. అందులో శ్రీమతి చేబ్రోలు సరస్వతీ దేవి గారొక సభ్యురాలు ఈమె సరస్వతీ రామాయణము వ్రాసిన కవయిత్రి. గృహలక్ష్మి కంకణ పురస్కార గ్రహీత కూడా అనిజ్ఞాపకము రా.సు.రాట్ కవులు ఒకరికొకరు మిత్రలేఖలను పేరిట పద్యములతోనే ఉత్తర ప్రత్యుత్తరములు వ్రాయుటకు నిర్ణయించిరట. అవి నాకును కొన్ని చదివి వినిపించిరి.

నన్నును తమ స్నేహలతా కవితా సంఘ సభ్యునిగా చేర్చుకొనిరి. నేనును పద్యములతోనే ఉత్తర ప్రత్యుత్తరములు జరుపువాడను. ఈ విధముగా కవిత్వము వ్రాయుట వృద్ధికాజొచ్చెను. వీరు శిష్యులకు ఏదో శీర్షిక నిచ్చి పద్యములు వ్రాసిపంపమనెడివారు.

ఆలాగే నాకు పార్వతీ! పతీయనే మకుట మిచ్చి శతకము వ్రాయమని యాజ్ఞయిచ్చి నేను కొంతశ్రమించి శతకము పూరించి పంపితిని పూర్వభాగము భక్తి బంధురముగను ఉత్తరభాగ నీతి ప్రబోధకముగాను ఉండునట్లు వ్రాసియుంటిని. కొన్ని పద్యములు:

ఉ॥ శ్రీరజతాద్రి వాస! శశిశేఖర! తావకపాద పద్మముల్
చేరి మదీయ చిత్త మను చిన్ని మిళిందము నీదుసత్కృపా
సార మరంద బిందువుల సంతతి గ్రోలదలంచి భక్తి ఝుం
కారము సేయుచున్నదొక కర్ణమొసంగుము పార్వతీపతీ

చ॥ కరమొ! రవంతయో పురుషకారము లేమినిఁజేసి కార్యముల్
జరుగుట కష్ట మేరికిని, జన్నపుదిండులు క్షీరవార్ధి మం
దరమునుఁ జేసికవ్వముగఁ త్రాడుగ వాసుకిఁ జుట్టి శక్తిమై
తరచిన గాని మున్ సుధనుఁ ద్రావగ గల్గిరె? పార్వతీ పతీ!

ఉ॥ దూరమనంగనేల? ప్రాప్తితనతోడ ఘటిల్లిన ప్రాప్తి లేనిచో
చేరువనంగనేల? సరసీరుహ మందలి తేనె, తేటి తా
దూరమునుండి వచ్చి కడు దుందుడుకొప్పగ త్రావిపోవగ, కా
సార మరాళ మీ విషయ సారమెఱింగెనె? పార్వతీపతీ

ఉ॥ తోచినరీతి నించుకయొ! దొడ్డగనో యెవరైనగాని యు
త్కోచము పొందకున్న యెడతోడ్పడ జాలరు కార్యమందు తా
మేచక వైరియగ్ని తనమించు రుచింబ్రసరించునొక్కొ! ఔ
రా! చినగిన్నెడాముదము ద్రావగయుండిన పార్వతీ పతీ!

ఉ॥ నీచునితోడి సంగడము నేరుపు కోరును వాని పంపు సం
కోచము లేదు ప్రాణములగుంజును రావణుడంపమున్న మా
రీచుడు రామచంద్రు కికురింపదలంచి తదీయతీక్షణ నా
రాచము కల్ల డీల్పడడె ప్రాణములైదును పార్వతీపతీ! ఇత్యాదులు.

నిరంతర సాహిత్య కృషిలో జీవితము నర్పించిన నిష్కల్మష హృదయు రామసుబ్బారాయుడుగారు, వారి జీతములో సగముపైగా మిత్రలేఖలకు ఉత్తర ప్రత్యుత్తరము సరిపోయెడిదట. అందుపై రాజావారు మిత్రలేఖలకు గాను నెల వారీ కొంత ద్రవ్యము సహాయ చేసెడివారు. ఎన్నోగ్రంథములు వ్రాసినవారు, ఇతరులందు అసూయతలేని సహృదయులు.

అట్టి వారికి స్వప్నములో సరస్వతీ సాక్షాత్కారమైన దృశ్యమును వర్ణించుచు మిత్రులకు ఉత్తరములు వ్రాసిరి. మేము సంతోషించి వారిని అభినందించుచు పద్యము పంపితిమి. నాపద్యములలో ఒకటి.

సీ॥ పలికెనే? పలుకు వెన్నెలలొల్కు దంత మౌ
క్తి కరుచి కడలందు క్రిక్కిరియగ
గమనించెనే మీదు కవితా పరిశ్రమ
మిత్రలేఖలఁజూచి మెచ్చుకొనుచు
వ్రాసెనే? మీపేరు భక్తాగ్రగణ్యుగా
తనచేతి చిన్ని పొత్తంబునందు
ఇచ్చెనే యాశీస్సు లిభరాజ గమన సిం
హేంద్ర మధ్యమ కృపాదృష్టులొలయ
తే.గీ మనుజులకు మాట పిచ్చిన మంచి యమ్మ
బ్రహ్మదేవుని కొమ్మ సరస్వతమ్మ

1970 సంవత్సరములో వీరియందు నాకుగల గురుభావముతో "భారతవిద్యార్థి" అను సీసపద్య ఖండకృతిని వీరి కంకితముగానిచ్చి ప్రచురించియుంటిని. మియ్యాపురపు రామ కృష్ణారావుగారు (రాజావారి శెక్రటరీ) వింజమూరి పార్థసారధిగారు అని పిండి సోదర కవులు మున్నగువారు సంఘసభ్యులు. అందరూ గ్రంధకర్తలే.

తరువాత 1938-40 సంవత్సరములలో ఉపాధ్యాయ ట్రయనింగు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెమ్మరాజు రామచంద్రరావు గారు. వీరు కళాప్రియులు, సాంస్కృతిక కార్య కలాపములు కవిత్వము లన్న మిక్కిలి ప్రీతి. నేను పాఠశాలలో జరుగు సాంస్కృతిక కార్యక్రమములలో పాల్గొనువాడను. వీరికి చివరిసారిగా ఒక కుమారుడు కలిగెను. ఆ పిల్లవాని బారసాల మహోత్సవమున ఆశీర్వాద పద్య రత్నములు వ్రాసితిని. ఆ పద్యములు శ్రీరామచంద్రరావుగారిని మిక్కిలి ఆకర్షించెను. నన్ను కవి! కవీ! అని పిల్చువారు. అందొక పద్యము:-

సీ॥ శ్రీ పెమ్మ రాట్కుల క్షీరవారాశిలో
జననంబుగాంచిన చల్లనయ్య
తల్లిదండ్రుల వ్రతోద్యాపనా సారంబు
కరువున బోయు బంగారుకొండ
దుర్భిక్షభరిత మేదుర బంధు సంతాన
క్షేత్రంబుపైన వర్షించు చినుకు
తోబుట్టువుల జడ తులకింప విరిసిన
లలితమౌ మిసిమి గులాబి పూవు
గీ. ------------------------------ వర్ధిల్లుగాక
వేయి యేడులు లక్ష్మీనారాయణుండు

ఇత్యాదులు. చి. లక్ష్మీనారాయణ బి.ఇ పాసయ్యి హైదరాబాద్‌లో ప్రొఫెసర్‌గా పనిచేయుచున్నాడు.

ం ఉపాధ్యాయ విద్యార్థుల సంఘ కార్యదర్శిగా యుండి సాహిత్య కార్యక్రమములు చి నిర్వహించువాడను, వ్యాసరచన వక్తృత్వపోటీలలో ప్రధమ బహుమతిగా నేన్నో ందితిని.

సమయములో తూర్పుగోదావరి జిల్లా కాకినాడ ఈశ్వర పుస్తక భాండాగార సు వెంకటేశ్వర్లు గారి వ్యాసరచన పోటీలో ప్రధమ బహుమతిగా ఒక శాలువా ధ భాగవత గ్రంధము, ఒక వెండి పతకము గెలుచుకొంటిని. ఈ విధముగా యినింగు కాలము గౌరవముగా ఆనందముగా గడిచిపోయినది. నేను టీచరు ఉత్తీర్ణుడనై రాయకుదురువెళ్లి యేదో ప్రయివేటు పాఠశాలలో పనిచేయుచుంటిని.

మయములో గృహలక్ష్మి కృష్ణాపత్రిక ఆంధ్రపత్రిక ఉగాది సంచిక మొదలైన వానికి వాడను. గాంధీ జయంతికి పద్యములు వ్రాసితిని. అందొక్కటి.

ోకమైన రమ్యాలోకనంబున్నె !
కంటికి కనైనన కండ్లజోడు
ోకమును స్వర్గమును చేయనెంచెనో !
చివరల సూచించు చేతి కఱ్ఱ
ంబునే తాను కట్టి వేయునా యేమొ!
మొలత్రాట గడియారమును ధరించె
మానిసినైన పులుకరింపించునో!
వ్రేలెడు నంతైన పిలక జుట్టు

వత్వపు విలువలు మహిని జాట
రించిన యట్టి మహాత్ముడీవ!
యుల పాలిటి భాగ్యదాత
వర్తన! యిదె నమస్కార శతము

చంద్రరావు గారికి నా యందున్న అభిమానము చొప్పున "రాయ కుదురులో పల్లిగూడెం రమ్మనండి" అని మా మామగారిచే కబురుపెట్టిరి. నేను గూడెము సితిని. ఇప్పుడు తాడేపల్లిగూడెం రేంజికి శ్రీరామచంద్రరావుగారు డిప్యూటీ స్కూల్సుగా నుండిరి.

పల్లిగూడెంలో నరసింహారావుపేట వెళ్లి అక్కడ బడియీడు వయస్సు కలిగి బడిలో లెందరుండిరో తెలిసికొని రమ్మని నాకుచెప్పిరి. నేను వారి సైకిలు ఇవ్వగా ట వచ్చి సమాచారము సేకరించుచుండగా పేటలో ఉన్న వర్తక ప్రముఖులు రాయణమూర్తి గారితో పరిచయమేర్పడెను. బడిమాట యెలా ఉన్నా ముందు వ్య చెప్పండి అని తమ పిల్లలను నాకు ఒప్పగించిరి.

నేను సమాచారము సేకరించి రామ చంద్రరావు గారికిచ్చితిని. ఇక్కడ బడిపెట్టుకొందువుగాని అని ఊతమిచ్చిరి. నేను అన్న ప్రకారము వనిమిశెట్టి వారి పిల్లలకు కొన్ని గంటలు తప్ప రోజంతా చదువు చెప్పుచుంటిని. జీతనాతములు వారివ్వలేదు. నేను కోరనూలేదు.

అవి ద్వితీయ ప్రపంచ సంగ్రామము ముమ్మరముగా జరుగుచున్న రోజులు. హిట్లరు దావాగ్నివలె వ్యాపించి రాజ్యములపై దండెత్తుచుండెను. ఆంగ్ల ప్రభుత్వము వారు భారతీయుల అభిమానము చేజారకుండ అనేక సభలను చేయించి హిట్లరుకు వ్యతిరేకముగా తమకు సానుకూలముగా ప్రచారము చేయించు కొనుచుండిరి. దేశమంతట అధికార అనధికారముగా ననేక సమావేశములు జరుగుచుండెను.

ఈ సందర్భముగా పెంటపాడు యస్.టి.వి.యన్.హెచ్.హెచ్ ఉన్నత పాఠశాలలో ఆధికారికముగా మహాసభ ఏర్పాటు చేయబడెను. జిల్లాలోని ఉపాధ్యాయులు విద్యాశాఖాధికారులు కూడా వచ్చిరి. దీనికి అప్పటి ప.గో.జిల్లా డి.ఇ.ఒ. వేమూరి విశ్వనాధ శర్మగారు వీరు ఆజానుబాహులు, ఉద్దండులు, ఎదుటి వారికి వారితో మాట్లాడగల దమ్ములుండవేమో, మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీ నుండి నియమింపబడినవారు. వీరు జరుగబోవు సభకు సమావేశ కర్తలే కాక సభాధ్యక్షులుకూడా.

ఒకనాడు రామచంద్రరావుగారు నాతో నరసింహారావు పేటలోని సదరు బాలబాలికలను చేర్చి బడి నడుపుతూ ఉండు నేను డి.ఇ.ఒ గారిని తీసికొనివచ్చి చూపించెదను. అదీకాక ఆ సభకు నీవు కూడా రమ్ము. ఈ సందర్భముగా కొన్ని పద్యములు కూడా వ్రాసికొని రమ్ము. నీకు సభలో చదువుటకు సావకాశమిప్పించెదను. అనిచెప్పిరి. నేను సభకు వెళ్ళితిని. రాయకుదురు నుండి పెమ్మరాజు లక్ష్మీపతి కవిగారు తమ ఉపాధ్యాయ బృందముతో విచ్చేసిరి. సభాప్రారంభమున లక్ష్మీపతిగారు అధ్యక్షులుగా ఉన్న విశ్వనాధ శర్మ గారికి స్వాగత పద్య రత్నములు చదివి సమర్పించిరి. సమావేశమునకు ముఖ్యకారణము యుద్ధము గురించి నిరసించుట. అందుపై రామచంద్రరావు గారు డి.ఇ.ఒ గారి అనుమతి తీసికొని నన్ను మాట్లాడమనిరి. "జార్జిరాజున కగుగాక జయసమృద్ధి" అనుమకుటముగల సుమారు 20 గీత పద్యములు చదివివినిపించితిని. నా పద్యములు సభ్యుల నాకట్టుకొనెను. కరతాళ ధ్వనులు మ్రోగెను. అధ్యక్షులు నా పద్యములను ప్రశంసించుచు మాట్లాడిరి. రామచంద్రరావుగారు సంతోషించిరి మాటదక్కి నందుకు నేను ఆనందించితిని.

ఈలా ఉండగా రామచంద్రరావుగారు నన్ను పిలిచి రేపు బడిపిల్లలను చేర్చి వనిమిశెట్టి వారి భవనమున బడి నడుపుచుండుము. నేను డి.ఇ.ఒ గారిని తీసికొని వచ్చిచూపించెదను అని అందుకు కావలసిన చిత్రపటములు వగయిరా ఇచ్చిరి. వారు చెప్పినట్లు బడినడుపుచుండగా మరునాడే డి.ఇ.ఒ గారిని దారిలో ఆపి నా బడికి తీసికొనివచ్చిరి. పిల్లలు 50, 60 మంది దాక ఉండిరి.

"ఈ ప్రాంతమున బడిలేదు, మరొకచోటునకు రస్తా దాటి వెళ్ళలేరు" అని అంటూ నిన్న సమావేశములో పద్యములు చదివినవాడు ఈ ఉపాధ్యాయుడే అని గుర్తుచేసి వనిమిశెట్టి సత్యనారాయణ గారిని కూడా పరిచయము చేసిరి. అందుమీద శర్మగారు సంతోషించి ఇవి

యుద్ధపు రోజులు ప్రభుత్వము నుండి ఆర్థిక సహాయము అందదు. అదీకాక క్రొత్త బడులకు అనుమతిలేదు. అయినా నీవు సిఫార్సుచేయుము. ఆపై విషయము నేను చూడగలనని శర్మగారనిరి. అందుపై సత్యనారాయణ గారు స్పందించి మీరు పాఠశాలకు అనుమతి యిస్తే నేను పాఠశాలకు భవనము నిర్మించి యిస్తానని మాటలో మాట కలిపి వారికి తమ యావరణ ప్రాంతమంతా చూపించిరి. శర్మగారు సంతృప్తిపడిరి. నేను పాఠశాల ఆలాగే శ్రమపడి స్వశక్తి మీదనే నడుపుచు వనిమిశెట్టి వారి బిడ్డలకు ముఖ్యముగా చదువు చెప్పుచునే యుంటిని.

ప్రపంచ మహా సంగ్రామ సమయములో మనజిల్లాకు పాల్ దొరగారు జిల్లా కలెక్టరుగా ఉండిరి. వీరు కూడా అధికారికముగా గొప్ప యుద్ధ ప్రచార సమావేశము ఏర్పాటుచేసిరి. నేను కూడా ఆసభలో పాల్గొనుటకు సావకాశము చిక్కెను. జార్జిరాజుగారి విజయమును ఆకాంక్షించుచూ హిట్లరు దురాగతమును నిరసించుచు కొన్ని పద్యములు చదివితిని. పాల్ దొరగారు చాల మెచ్చుకొనిరి. నా పద్యములు తీసికొని ఏలూరు నుండి వెలువడుచున్న ఒక పత్రికలో ప్రకటింపచేసిరి. నాకొక వెండి పతకము గూడ నొసంగిరి.

చివరకు రామచంద్రరావు గారి కృషితో పాఠశాలకు అనుమతి ఇచ్చిరి. 1944నుండి బడిని నలుగురు ఉపాధ్యాయులతో నడుపుచుంటిని. వనిమిశెట్టి వారు చక్కని పాఠశాల భవనమును నిర్మించి యిచ్చిరి. ప్రభుత్వమువారి ఆర్థిక సహాయము (గ్రాంటు) నాకు కూడా లభించినది. నా కవిత్వము నాకెంత మహోపకారము చేసినదో దీనివలన తెలియగలదు. ముప్పది సంవత్సరములు సర్వీసు పూర్తిచేసి విశ్రాంతి తీసికొంటిని. తరువాత సదరు పాఠశాల మున్సిపాలిటీ వారికి ఒప్పగించబడినది.

నేను తాడేపల్లిగూడెంలోనే స్థిరపడితిని. నాతల్లిదండ్రులు పెద్దలైరి. వారిని నాతక్కిన సోదరసోదరీలు కనిపెట్టుచుండిరి.

మా తండ్రిగారు వ్యవసాయకులు కూడా. కొంత ఊడ్పు భూమి కలదు. గ్రామములోనికి వచ్చిన పండితులు, హరిదాసులు వగయిరా ఎవరువచ్చినా మాయింటనే అతిథి సత్కారములు జరుగుచుండెడివి. మాతండ్రిగారికి ఒకరికి అన్నము పెట్టుటన్న ముందడుగు. పంక్తిని మరొకరు లేకుండ సాధ్యారణముగా భుజించెడివారు కాదు.

మాఅమ్మగారు రామ మంత్రోపదేశము పొందిరి. చదువు లేక పోయినా ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు, అష్టపదులు వగైరా మాసోదరి చెప్పగా ఆమె వల్లించు కొనుచుండెడిది. అతిధులు యెవ్వరు యెప్పుడు వచ్చినా విసుగులేక వండిపెట్టెడిది. పూజాపురస్కారములు ఉపవాసములు దేవీపూజలు చేయుచుండెడిది. ప్రొద్దు చూడ కుండ భుజింపలేదు. ఓర్పులో భూదేవి అనిచెప్పవచ్చును. అట్టి మాతాపితరులు లభించిన మేము ధన్యులము.

నేను సేవచేయలేదనే తపనకలిగి వీలయితే రామకథ రచించి వారికి కానుకగా సమర్పింప వలెనని యాలోచన కలిగినది. 1960లో సూర్యరామాయణము రెండు కాండలు వ్రాసితిని. దీనికి ముందే మాతండ్రిగారు స్వర్గస్థులైరి. దానిని మా అమ్మగారికి వినిపించితిని. 1963లో ఆమె నిర్యాణము పొందిరి. 1968 సంవత్సరములో తాడేపల్లిగూడెంలో భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి సేవాసమితిని స్థాపించుకొంటిమి. భజనలు సభలు సమావేశములు

పుట్టపర్తికి రాకపోకలు ఈ సందర్భముల వలన నారామాయణము వెనుక బెట్టితిని. ఆరాముడే ఈ సాయిరాముడని నాభావన. క్రమముగా వయసు ముదిరినది. మధ్య మధ్య యేవేహోరచనలు చేయుచునేయుంటిని. తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడులో వేంచేసియున్న శ్రీ వేణు గోపాలస్వామిపై అష్టోత్తర శత సీస పద్యములు వ్రాసి సమర్పించితిని. స్థానాచార్యులు వరదాచార్య సోదరులు వేయినూట పదార్లు సన్మానము చేసిరి.

గొట్టుముక్కల సూర్యనారాయణరాజుగారు పాలకవర్గము వారును గౌరవించిరి. ఇటీవలనే సూర్యరామాయణము గురించి ఆలోచన కలిగినది. తల్లిదండ్రులకు కానుకగా వ్రాసితినికదా! వెంటనే 1995లో తిరుమల తిరుపతి దేవస్థానము వారికి పంపగా వారు ఆర్థిక సహాయమునకు అంగీకరిస్తూ 1997 మే నెలలో ఆర్డరును పంపుచు తక్కిన కాండలు నాలుగును పంపిన దానికి కూడా ఆర్థిక సహాయమందించెదమని కూడా తెలిపిరి. వారిచ్చిన ఈ ప్రోత్సాహమునకు ధనసహాయమునకును సర్వదా కృతజ్ఞుడను.

బ్రహ్మశ్రీ భారతం శ్రీమన్నారాయణగారు భీమవరమునందలి ఓరియంటల్ కాలేజీకి ప్రిన్సిపాల్‌గా ఉన్నవారు. వీరితోనాకు కాకతాళీయముగా పరిచయము కలిగెను. నా రామాయణము వారికిచ్చి వారి అభిప్రాయమిప్పింప నర్థించితిని. నేను పరిచితుడను కాకపోయినను నా అభ్యర్థనను మన్నించి పుస్తకమును పరిశీలించి శ్రద్ధగా చదివి నాకు కొన్ని సలహాల నిచ్చుటయే కాక సౌహార్ద నివేదనము కూడా ప్రసాదించిరి.

అంతియేకాదు తక్కిన కాండలు కూడా పూర్తి చేయవలసినదిగా సలహాయిచ్చిరి. సదభిప్రాయమొసంగిన బ్రహ్మశ్రీ భారతం శ్రీమన్నారాయణ గారికి సర్వదాకృతజ్ఞుడను.

బ్రహ్మశ్రీ ఈమని వెంకటేశ్వర్లు గారు ఇండియన్ బ్యాంక్‌లో క్యాషియర్‌గా పనిచేసి విశ్రాంతి తీసుకొనుచున్నవారు. వీరు మాప్రక్కనే నివాసముండెడివారు. ప్రస్తుతము గుంటూరులో ఉంటున్నవారు, వీరికి నాయందు మిక్కిలి ప్రేమ, నా కవిత్వము నందు గౌరవము కలవారు, సాంప్రదాయ బద్ధమైన జీవితము గడుపుచున్న భూసురోత్తములు, సహృదయులు, శాంతస్వభావులు, వీరు నారామ కావ్యము ముద్రించుచున్నట్లు తెలిసికొని నేను అర్థించకుండగనే తమంత తాము ముందుకు వచ్చివారుకూడా కావ్యముద్రణకు సహాయమందించిరి. వీరికి నేనెంతో ఋణపడియున్నాను. వీరికి నా కృతజ్ఞతాభివందనములు. శ్రీరామచంద్రుడు వీరిని సకుటుంబముగా సర్వదా రక్షించుగాక!

సుమారు నాలుగు దశాబ్దముల నాడు రచించిన నా బాలకవిత్వ రామాయణ మీ నాటికి ముద్రింపగల్గుట తిరుపతి వెంకటేశ్వరుని అనుగ్రహమే! మాతాపితరుల ఆశీర్వాదభాగ్యమే!

. తాడేపల్లిగూడెంలో సత్య ఆఫ్‌సెట్ ప్రింటర్స్ వారు శ్రద్ధగా సకాలములో గ్రంథమును ముద్రించి యిచ్చిరి. ఈసందర్భమున గ్రంథములో తప్పులు దొరలకుండా యెంతగానో శ్రద్ధతీసికొని నాయందు ప్రత్యేకాభిమానము చూపించిరి. వీరికి సర్వదా కృతజ్ఞుడను.

ఇట్లు
గ్రంథకర్త

సౌహార్ద్ర నివేదనము

మానవజాతి మనుగడకు మహనీయతను గూర్చు పరికరములలో ప్రధమగణ్యమైన సంస్కృతీ చిహ్నమైన సాహిత్య సమారాధనము. ఇది రెండు విధములుగానుపాధేయమగును. ఒకటి వాఙ్మయ పఠనము రెండు పరిశీలనము. పరిశీలనములో వాఙ్మయగత విషయమంతయు మననావస్థకు వచ్చును. స్మరణము మననమునకు మూలకందము. పుణ్యశ్లోకుల చరిత్రమును మాటిమాటికి స్మరించుకొనుట వలన చిత్త మాలిన్యము తొలగి ప్రశాంతి చేకూరును. దానితో ఐహలోక విషయముల నుండి చిత్తము విడివడి యలౌకికానందము నందుకొనును

అట్ల లౌకికానందము నందుకొనుటయే భారతీయ సంస్కృతి. మన వేదఋషులట్టి యానందమును తామనుభవించుటయే కాక దానిని వాఙ్మయ రూపమున నితరుల కందించి ధన్యులైరి. ఆవైదిక ఋషి మార్గము నందరికి నందుబాటులోనికి దెచ్చుటలో లౌకికులైన కొందఱు కవులు గూడ తమవంతు కృషిచేసిరి. ఆదిమకాలమున వెలసిన కవులందఱు వేద ఋషులతో సమానమైన యుదాత్త చరిత్రులే! వారు చేసినది కవిత్వము కాదు. వేదార్థ ప్రపంచీకరణమే. వారలలో ప్రాచీనుడు ప్రధముడు వాల్మీకి. ఆయన రచించిన రామాయణ కావ్యము వేద సంస్కృతి కనుగుణముగా బ్రవర్తించిన శ్రీరాముని దివ్యచరిత్రము. వాల్మీకి గీర్వాణభాషలో రచించిన దాయాకాలములలో వివిధ దేశ భాషలలోని కనువదింపబడెను. కొందఱు దేశ భాషా కవులు సంస్కృత కావ్యమును మక్కి మక్కిగా అనువదింపగా కొందఱు కధను మాత్రము గైకొని తమ స్వీయ ప్రతిభచే స్వతంత్ర కావ్యముగా వెలార్చినారు. వారిలో మన సూర్యనారాయణగారొకరు. వీరి రామాయణము సూర్య రామాయణముగా వెలసినది. ఇప్పటి కందలి బాలకాండము అయోధ్య కాండము పూర్తియైనవి. ముప్పది యేండ్ల క్రితమే రచింపబడి యుండుట ప్రశంసనీయము.

కధా ప్రధానమైన రచనయిది. ఆకధ కూడా మూలమునకు అనుసరణమే కాని యధామూలానువాదముకాదు. రామాయణము తెలుగు దేశమున చెట్లు ప్రచారములో జనుల నోళ్ళలో స్థిరపడినదో యారీతి యంతయు నీకవి గ్రంధస్థము చేయుట విశేషము. ఈయన రచించిన పద్యమునకిది మూల శ్లోకమని చూపుట కుదరదు. ఇందలి పద్యశైలి సులభమై సుకుమార పద సంకలితమై యొప్పుచున్నది. ఒక తఱము క్రిందటి తెలుగు ప్రజ తఱచుగా వాడుకొను దేశీయ పదములు, నుడికారములు, పదబంధములుఁ నీ గ్రంధమున పద్యరూపమున ప్రత్యక్షమయి "ఇది మన భాష కదా" యనెడి సంతృప్తితో చదువుట ప్రారంభించినది మొదలు చివఱి వఱకు దన వెంట మనలను గొనిపోగల జీవన భాషా వాహిని శ్రీసూర్యనారాయణుల నోట జాలువాఱినది. తెలుగు లోని నుడుల నాలుక బోసినది. కధా ప్రధానమైన రచన కాన నీకావ్యమున వర్ణనలంతగా గానరావు. కానియయోధ్యా పురవర్ణనమున మఱి కొన్నిచోట్లఁ బ్రాచీన ప్రబంధ శైలినిఁ జూడఁగలము. అయోధ్యా నగరము నందలి యేనుగులను వర్ణించుచుఁ నవి చెప్పినః-

చ. సురపతి ఱెక్కలన్ నఱకుచున్ జనుచుండిన వేళ వీనినిం
బొరపడవచ్చుఁ గొండలని ముందుగయోజనచేసి తెల్వియై
గుఱుతులు పెట్టెనంచుఁ ననుకొందురు విజ్ఞులు లేకయుండినన్
కరులకు దంతముల్ పొడవుగా నిగుడంబని యేమి తత్పురిన్

ఈ పద్యములోని హేతూత్ప్రేక్ష క్రొత్త గానే కాక కవి ప్రతిభద్యోతకమగు చున్నది. సీస పద్య రచనలో నీకవి ప్రత్యేకమైన నేర్పు ప్రదర్శించినాడు దశరథుడు బిడ్డలు లేరని వగుటను వర్ణించు చోట

సీ॥ చిన్ని కందుల నవ్వువెన్నెలలో బిందని
గీము కాదది వట్టి గాముగాని"

అని నడిచిన సీసము పోతన రచనముఁ దలపించు చున్నది. ఎచ్చట నీకవి సీసము నెత్తుకొనినను నచ్చటనొక సన్నివేశ సౌందర్యముఁగాన నగును. దశరథుఁడు రామజననానంతర మాతడు పెరిగి పెద్దవాఁడగుచుండగా నీడు వృద్ధత్వ భారములో గ్రుంగిన దశను కవి వర్ణించుచు

సీ॥ "తలమున్క కిరీతి తానమూడిన రీతి
భూపతి తల ముగ్గుబుట్ట యయ్యె"

నిత్యాదిగా గల పద్యములనుఁ జెప్పి పాఠకుల సహృదయతకు, గానుకగా నొసంగుట కడుంగడు స్తోత్రపాత్రము.

పాత్ర చిత్రణములో నీయన ప్రదర్శించిన నైపుణి గణనీయమైనది. ఈ పాత్రలు మనకు దెలిసిన మాటలు మాట్లాడు మన మెఱిగిన చేష్టలు చేయుచు మన కుటుంబములోని సభ్యులవలె మనలోఁ గలిసిపోయి యొక యాత్మీయత వెలార్చి యొక కుటుంబ వాతావరణమునుఁ గల్పించి మనల నలరింపఁజేయును. ఈరీతిగా పాత్రల రూప రేఖలను దీర్చిన కవి ధన్యుఁడు. శ్రీరాముని లక్ష్మణుని మునివెంట వచ్చు వారినిం జూచి మిధిలాపుర కన్యకలు మురిపెముతో మెచ్చుకొన్నప్పటి మాటలీ సందర్భమున నెన్నవలసినవి. ధనుర్భంగా నంతరము పెండి వేడుకలు చూడముచ్చుట పడినప్పటి పుర కన్యకల మాటలు ముత్యాలమూటలు

క. కౌసల్యానందనునకు
ఓసీ! మైథిలికి నేడె యుద్వాహమటే!
చేసిన పుణ్య ఫలంబిది
వాసవి రావమ్మ! వేగవలదో కొమ్మా!

క. తుమ్మెదలు మ్రోగుచున్నవి
కొమ్మలఁ గోకిలలు పాడుకొను చున్నవి పు
ష్పమ్ములు నవ్వుచునున్నవి
కమ్మని శుభవేళ యిద్ది కలికీ! రావే!

రాముడు జమదగ్ని రాముల యన్యోన్య సంభాషణము నందును, కైక మంధరల సంభాషణము నందు దశరథుడు-కైక యాడు కొన్న నిష్ఠుర భాషణములందు – ఈ రీతిగా నన్ని సందర్భములలోని పాత్రల స్వభావమునకు తగిన పలుకు బళ్ళను ప్రయోగించిన ఈ కవి భాషావైదుష్యములు విశేష ప్రశంసా పాత్రములు.

ఇట్లాద్యంతము నీ సూర్యరామాయణమొక అమృత భాద్యము వలె పాఠకుల నూరించు చునే యున్నది. వీనినన్నిటిని వివరించుటకొక పెద్ద గ్రంధమే వ్రాయవలసియుండును. చదువరుల సహృదయతకు దక్షిణభాగములలోని సౌందర్యాస్వాదన భారమును విడిచి మఱియొక సారి కవి ప్రతిభకు ప్రణతులు సేయుచు సెలవు తీసికొందును.

భారతం శ్రీమన్నారాయణ
ప్రిన్సిపాల్ ఓరియంటల్ కళాశాల భీమవరం

తాడేపల్లిగూడెం
23-2-97

విషయ సంగ్రహము

బాలకాండ

1. శ్రీరామ గజాజన సరస్వతి వాల్మీకి గురు ప్రార్థనములు ఇతర వర్ణనలు
2. శ్రీరాముని విశిష్టత
3. దశరధునకు సంతానము గూర్చి విచారము
4. పుత్ర కామేష్టి
5. యజ్ఞపురుషుడు పాయస మిచ్చుట.
6. శ్రీరామాదుల జననము
7. విశ్వామిత్రుడు దశరధుని వద్దకు వచ్చుట
8. విశ్వామిత్రుడు రాక్షసులు పెట్టు బాధలను దశరధునకు చెప్పట
9. శ్రీరామ లక్ష్మణులను తనతో పంపుమని విశ్వామిత్రుడు కోరుట
10. దశరధుడు సాకులను జెప్పట
11. శ్రీరామ లక్ష్మణులు విశ్వామిత్రుని వెంబడించుట
12. మంత్రోపదేశము అస్త్ర శస్త్ర ప్రదానము
13. మునిపల్లె వాసుల స్వాగతము
14. తాటక సంహారము
15. కౌశికుని సిద్ధాశ్రమము
16. యాగ సంరక్షణము మారీచ సుబాహులతో యుద్ధము
17. శ్రీరామ లక్ష్మణులతో కౌశికుడు మిథిలకు ప్రయాణము
18. అహల్యా శాప విమోచనము
19. సీతా స్వయం వరము
20. ధనుర్భంగము
21. సీతారామ కళ్యాణము
22. పరశురామ గర్వభంగము

విషయ సంగ్రహము

అయోధ్య కాండ

1. అయోధ్యలో దశరథుడు
2. వృద్ధుఁడైన దశరథుని విచారము
3. రామ పట్టాభిషేక నిర్ణయము
4. మంధర కైక సంవాదము
5. పట్టాభిషేక భంగము
6. శ్రీ రామ వనవాసము
7. గుహుడు
8. భరద్వాజుని విందు
9. వాల్మీకి సందర్శనము
10. చిత్రకూట నివాసము
11. దశరథుని నిర్యాణము
12. భరతాదులు దండకారణ్యమున శ్రీరాముని వద్దకు వచ్చుట
13. పాదుకా ప్రదానము
14. పాదుకా పట్టాభిషేకము

ఓం శ్రీరామాయనమః.

సూర్య రామాయణము

బాలకాండ

శ్రీ రమ్యాంకమునన్ వసించి తను సంసేవింప సీతమ్మ, వి
స్తార ప్రోజ్వల వామ దక్షిణ భుజ స్కంధంబులై తమ్ములున్
తోరంపుం భయభక్తియుక్తి హనుమంతుండుం సదాకొల్వ పీ
ఠారూఢుండయి కొల్వుసేయు రఘు వంశాధీసు సేవించెదన్.

2. శా॥ ఏ నామంబు నుమామహేశ్వరులుఁ దామెక్కాలముంగ్రోలి బ్ర
హ్మానందంబున నోలలాడెదరొ యాయాత్మేశు శ్రీరాము స
న్నామింపం దొరకొంటి కావ్యమిడి విఘ్నస్వామి వీవౌట యి
ద్దాని బ్రాపయి సాగనిమ్ము గజవక్త్రా! నీకుఁ గేల్మోడ్చెదన్

3 ఉ॥ ఏ జననీ మతల్లి కరుణించినచో జనుడుం జనుండునుం
గాజత, లేనిచో జడునిగా గణియింతురొ! యట్టి సర్వ వి
ద్యా జలజాక్షి వాణి తనదైన యపార కృపారసంబునుం
దాఁ జిలికించుగాత! నిరతంబును మత్కృతి నిర్వహింపగన్

4 శా॥ ఛందోబద్ధము సేయు కావ్యకళ కాచార్యత్వముంబూని ని
స్సందేహంబుగ నెల్లఁబాపములుఁ బ్రక్షాళింపగా జాలు మా
కంద శ్రీ ప్రతిమాన పుణ్యకధ లోకం బందు సేకూర్చు త.
ద్వందారుండు పురాణ సంయమి వరుం బ్రాచేతసుం గొల్చెదన్

5 క॥ అందరు మహనీయులై వా
రందరికిని వందనంబు లాంధ్ర కవీంద్రుల్
మందుడ నను దీవింపగ
నిందుల నర్థింతు సాహసించితి కృతికిన్

6 చ. అటనిట నున్న చిన్న కవులందరి నొక్కెడఁజేరదీసి ము
చ్చటనొక సంఘమేర్పరచి చాల పరిశ్రమ చేసి గ్రంథముల్
ఘుటికలు పెక్కుఁగూర్చె కవి కుంజరు మద్దురు రాసురాట్కవిన్
నిటలమునందుఁ జేతులిడి నిత్యము మ్రొక్కుచు సంస్మరించెదన్

7. ఉ. శ్రీ వివిధార్థ తత్త్వ రససిద్ధి వహించి ప్రసిద్ధి గన్న పుం
భావ సరస్వతుల్ పరమభాగవతోత్తము లెందరెందరో
ఈ విమలేతి హాసము రచించు టెరింగియు బూనుకొంటి నా
జీవికయున్ కవిత్వము ప్రసిద్ధి వహింప మహిం తరింపగన్

8. ఉ ఏ యుగమందు రాముఁడొకఁడే పురుషోత్తము డంచు సర్వలో
కాయత కీర్తనీయ సుగుణాన్విత దైవత మూర్తి యంచుఁ ద
ద్గేయము గాని నా కవిత కిల్బిషమున్ దొలగించ దంచు రా
మాయణ పారిజాత కుసుమంబు సమర్పణ చేయనెంచితిన్

9. క శ్రీలకు నెలవై కళలకు
నాలయమై ధర్మమునకు నవలంబంబై
నేలపడంతికి కబరీ
మూల సుమంబన నయోధ్య పురి రాజిల్లున్

10. తేగీ. వేదములు కరుడు గట్టిన విప్రవరులు
భార్గవుఁడు రూపుఁ దాల్చిన పార్థివాళి
అకుబేరుని ప్రతినిధు లైన వైశ్య
లాహలాయుధులే శూద్రులందు నరయ

11. చ. సురపతి ఱెక్కలన్ నఱకుచున్ చనుచుండినవేళ వీనినిం
బొరపడవచ్చుఁ గొండలని ముందుగ యోజనచేసి, తెల్విమై
గురుతులు వెట్టెనంచు నమకొందురు విజ్ఞులు లేకయుండినన్
కరులకు దంతముల్ పొడవుగా నిగుడం బనియేమి తత్పురిన్

12.ఆ.వె. అప్పురంబులోని హయముంతోఁ బాఱ
పందెమొడ్డి కొంతవరకుఁ నేగి
మాయమయ్యె ఁనోడి మధ్యలోఁ గాకున్న
గాలి కానఁ బడని కతమదేమి?

13. ఉ గుజ్జెనగూడు లాడు చిఱుకొమ్మలు పున్నమచంద్రు మేడలన్
పజ్జనుఁ బోవుచోఁ జెవులు పట్టి హసింతురు పిల్లి యంచుఁ దా
కజ్జము లాడలేక నెలకందు తదాది కృశింపసాగె లే
కొజ్జల మేలుబంతులకు నుండునొకో ప్రగతిన్ గళాకళల్

14. చ తటతట పండ్లపై చిలుకదండులు వ్రాలుచొ, ముక్కు పోటులన్
జొటజొట (ద్రావుచో రసము చుక్కలుసోనలు కాగ నేలపై
చిటచిట రాలినన్ గనులఁ జిందిన పాంథులు దారి గానమిన్
కటకట! నవ్వుచుందురు వికావిక తద్వన పాలికావళుల్

15. ఉ. దవ్వులనుండి చూడ సరదా పడిపోవుదురేల? సొమ్ములా
గవ్వలు మాకు మీదుతమి కావలె నంతియకాని బేరమా ?
గ్రువ్వగలేదు సూత్రములు గూర్తురుతాళియటంచు బల్లవుల్
ఉవ్విళులూర నమ్మెద రహెూ! సుమాలావిక లెంత జాణలో

16. ఉ. ఆర్యులలోన గణ్యుఁడు మహామహితాత్ముఁడు గీర్తనీయుఁడౌ
ధార్యమునందు బాహుబల ధైర్యములందు వివేకమందు గాం
భీర్యమునందు శత్రు నృపభీకర మిత్రకుల ప్రమోది ధీ
ధుర్యుఁడు బొల్చుఁదా దశరధుండను రాజవరేణ్యుఁ డుర్వరన్

17. చ. అజుఁడు కకుస్థుడున్ రఘువు నల్ల దిలీప భగీరథాది ది
గ్గజజయ రాజ రాజులు జగన్నుతు లారవి వంశకర్త ల
క్కజముగ భూమినిందివిని గర్విరి నిచ్చెనలన్ ఘటించి త
త్ర్పజ సుకృతం బదెట్టిదొ! వదాన్యులు ధన్యులు మాన్య లన్నిటన్

18.తే.గీ. వార లొకయెత్తు దశరథేశ్వరు ఁడొకండు
నొక్క యెత్తుగ ఁ జెప్పగా నొప్పు నౌర!
విష్ణువే పుత్రుఁడౌచు నావిర్భవించె
ఇంతకన్న మహాభాగ్య మేమికలదు?

19. ఉ తుల్యలులేరు వారలకుఁ దోయజ నేత్రలలోన రూపసౌ
శీల్య గుణప్రశస్తిని విశిష్ట సుచిత్త్వమునందు నెందు కౌ
సల్య సుమిత్ర కైకయను జాయ లమేయలు భర్తృప్రేమ సా
కల్యము చూఱగొన్న కులకాంతలు రాణులు దేవభామినుల్

20. చ అరువదివేల యేడులు మహా మహితాత్ముఁడు రాజ్యమేలె సు
స్థిరముగ శాంతి సౌఖ్యముల చేతఁ బ్రజాళి సుఖింపగా జరా
భర వివశాత్ముఁ డయ్యె తలపండె పటిష్ఠత తగ్గసాగె లే
బరమయె నొక్కమొల్క తనవాడిత డంచు వచింప నక్కటా!

21. ఉ ఉమ్మలికించు నిట్లు తనయోదయ భాగ్యముగోరి రాజు నా
పిమ్మట నెవ్వరీ ప్రజల ఁ బెంచెడి వార లపుత్రకత్వ దో
షమ్ము నెటుల్ భరింతు? బహు సంపదలుండి జగాన పుత్రలా
భమ్మున కుద్ది రావుగద! స్వర్గ సుఖంబులుఁ దానివెన్కవే

22. సీ చిన్నికందుల నవ్వువెన్నెలల్ చిందని
గీముకాదది వట్టి గాముగాని
పసిపాపకేకల ప్రతిశబ్దమీనని
కొంప కాదది ముండ్ల కంపకాని
చిన్నారిబిడ్డల చెర్లాటములు లేని
ఇల్లుకాదది వాడి ముల్లుగాని
చిటిపొటి నినుగల చెలువంబు లేని గృ
హమ్ము కాదది గహనమ్ము గాని

తే.గీ సుతుపరిష్వంగ సంతత సుఖము లేని
మేనుకాదది కుంకుడు మ్రానుకాని
అనుచు దశరథుఁ డెంతేని వనటఁ జెందు
లోటు లేకుండునొక్కొ కిరీటికైన

23. సీ వారింటిలో నేడు బారసాల యటన్న
మనయింట నెన్నడో! యనుచుఁ వనరు
వారింటిలో నేడు ప్రాశనం బనియన్న
మనయింట నెన్నడో! యనుచు వగచు
వారింటిలో నేడు వడకపోచ యటన్న
మనయింట నెన్నడో! యనుచు గుందు
వారింటిలో నేడు వైవాహికం బన్న
మనయింట నెన్నడో! యనుచు ఁ బొగులు

తే.గీ సార్థకతలేని మానవ జన్మమనుచు
సాటివారలలో నగుబాటటంచు
పరిపరి విధాల జింతించుఁ బరితపించు
నెవరు తీర్చెద రీదైన్య మెట్టు తీరు ?

24. సీ ఆతఁ డర్వదివేల యబ్దముల్ వివిధోప
భోగంబు లెన్నేని పొందియున్న
ఏకాతపత్రంబు చౌకళింపగ భళీ!
యెనలేని రీతిఁ బాలించుచున్న
వంది మాగధులౌచు బృందారకులుఁ దన
విజయాంకములు నుతి పెట్టుచున్న
చతురంగ బలము లక్షయ ధనాగారముల్
నవరత్న ఖనులు నెందాకయున్న

తే.గీ ఘోర,పున్నామ నరక దుష్పారమునకు
పారమును జేర్చు నౌక కుమారుఁడందు
రనుచుఁ జింతించు కృశియించు నవసరమున
కులగురుడు మసలె మనసున తళుకు మనుచు

25. ఉ తాత దిలీపభూపతి కదా! మునుసంతతిఁ గోరి యెన్నియో
యాతనలన్ గమించి తుదకన్వయ మిట్లుసముద్ధరించె నా
రీతిని తానుఁ గూడ గురువృద్ధుని తోడను సంప్రదింపగాఁ
నాతత భక్తియుక్తి కబురంపెను చిత్తము తత్తరింపగా

26. చ అనుకొమనంతలోన నుదయాద్రిపయిన్ పొడసూపు లేతసూ
ర్యుని నవకాంతి పుంజములు రోదసి నిండినయట్లు వెల్గుచున్
ఘనుడు తపోధనుండు వరకంజభవాన్వయ వార్ధిచంద్రుఁడున్
మునివరుఁడౌ వసిష్ఠుఁడును భూవరుఁజూడగవచ్చె ప్రేల్మిడిన్

27. క వచ్చెడి మునికెదుగ ఁజని
తెచ్చి సుఖాసీనుఁజేసి తీర్చిసపర్యల్
రాచెల్లి ముచ్చటించెను
అచ్చవడన్భక్తి నంత నాఋషి యనియెన్

28. సీ సంతానముంగూర్చి సంతాప పడనేల?
జాతక చక్రంబు సొంతముగను
దివ్యమౌ దృష్టిని ఁ దిలకించితిని కల్ల
కాదిది సంతతి కలుగు కలుగు
పుత్ర కామేష్టిని ఁ బొనరింప గా వలె
నెఱవేరు నీకోర్కి నిశ్చయంబు
మహిత ఋష్యశృంగ మౌనినిఁ దోడితె
మ్మతని యాధ్వర్యన మభిమతంబు

తే.గీ అనిన నుప్పొంగిపోయె నాయినుడు ఘనుఁడు
చెవుల పండువు గావించె చెలులకెల్ల
విన్నవారెల్ల నానంద వివశులైరి
జీవికిని యాశయేకదా! జీవగఱ్ఱ

29. క పుట్టినదాదిగ శృంగుఁడు
గట్టులు బుట్టలును ఁజెట్లు గరులున్ హరులున్
పిట్టలను దప్ప నెఱుగఁడు
కట్ట! విభాండకుని తండ్రిగారిని దప్పన్

30. క గట్టి యుపాయంబులకున్
పుట్టకదా మంత్రియనిన పుత్తేరగఁ జే
పట్టెను తత్కార్యము నృపు
కట్టడి బుద్ధికినిమించు కర్జముఁ గలదే

31. సీ పాటలాధర యోర్తు పాటపాడఁ దొడంగె
    కలికి యొక్కతె శ్రుతి కలుపుచుండె
వెలది వేరొకతె తావీణ మీటుచు నుండె
    లలితాంగి యొకతె తాళంబు వేయు
లలన కొండొకతె పిల్లనగ్రోవి యూదును
    అంగన యొండు మృదంగ మిడును
అంబుజానన యోర్తు తంబురా వాయించు
    నారి యొకర్తె సన్నాయిఁబట్టు

తే.గీ. నాకలోకమొ! గంధర్వలోక మేమొ!
అచ్చముగ భూమికిని దిగివచ్చెనేమొ!
అనుచుఁ జూపఱులెల్లరు నచ్చెరువడ
నాగవాసంబు మునిఁ దేఱ సాగిపోయె

32. క అంతముని ఋష్యశృంగుని
చెంతకుఁ జనఁ జూచియతఁడు చివ్వన లేచెన్
స్వాంతము ఝల్లుమనన్ య
క్కాంతల వింతదన మిట్లుగా దలపోసెన్

33. సీ శిరము నందున నాకు నురమున వీరికి
    కొమ్ములు వీరలే గొప్పవారొ!
ముదుక దుస్తులునావి మృదులముల్ వీరికి
    వీరలే నాకన్న పెద్దవారొ!
మోటువాఁ డను నేను నీటుకత్తెలు వీర
    లివ్వారె నాకన్న నెక్కుడేమొ!
కఱకుజడల్నాకు నెఱికొప్పు గమివీరి
    కౌరౌర! వీరవే యధికు వేమొ!

తే.గీ నేనుప్రణవంబు నొక్కటే నేర్చుకొంటి
వీరునేర్చిరి గాంధర్వవిద్య లెల్ల
అన్నివిధముల గురుతుల్యు లౌర! వీరి
కాలి గోటికిఁ బోలగా గలనా! లేనా!

34. క అనియెంచు (బరీక్షించును
కొనియాడును మెచ్చుకొనును కొండాడును తా
పెను బ్రహ్మానందంబున
మునిగెను మైమరచె మౌని మోహితు(డగుచున్

35. క అదననుచు నాగవాసము
కదలె నయోధ్యకును భళిర! ఘనుఁడా మునియున్
వదలకయ వెంబడించెను
మొదవుల వెన్నంటు నాలపోతు వడువునన్

36. తే.గీ ఎదురుగాజని తోడ్తెచ్చి ఋషిని నృపుడు
పదములను కడిగి బంగారు పళ్ళెమందు
సతులు దానును (దలపైన (జల్లుకొనిరి
ఋషుల ముందర రారాజు లెంతవారు!

37. ఆ.వె రోమపాదుఁడనగ భూమీశు(డుండెను
ప్రాణసఖుడు వృద్ధరాజునకును
అతని కూతు గుణ్ణ అతిలోక లావణ్య
శాంతయనగనొప్పు సార్థకాఖ్య!

38. ఆ.వె ఋష్యశృంగమౌని కిచ్చి యద్దానిని
పెండ్లిచేసె కనుల విందుకాగ!
నేమి పుణ్యమంచు! నెంత భాగ్యంబంచు!
సర్వజనులు మెచ్చి సంస్తుతింప

39. తే.గీ జపములకు పూజలకు పురస్కారములకు
వేద పారాయణకును హోమాదుల కును
వలయు నేర్పాట్లతోఁడ సంభారములను
బాగు బాగనిపించె! నయ్యాగశాల

40. తే.గీ ఋష్యశృంగ మహాముని వృషభు(డౌర!
పుత్రకామేష్టి గురుపీఠమును వహించె
దిగ్గజంబుల వంటి ఋత్విక్కు లలర
జయజయ ధ్వానముల నిష్టి సాగిపోయె

41. సీ నవరత్న ఖచితమౌ నవకిరీటమువాఁడు
మకర కుండలములు మలయు వాఁడు
నీలమేఘచ్ఛాయ నివ్వటిల్లెడి వాఁడు
పున్నమ జాబిల్లి మోమువాఁడు
పలుకు లందమృతంబు దొలకుచుండెడి వాఁడు
చిఱునవ్వు వెన్నెలల్ చిందువాఁడు
చూడ ముచ్చటఁ గొల్పు పోడిమి గలవాఁడు
బ్రహ్మాదులకు నందరాని వాఁడు

తే.గీ పాయసపు పాత్రతోడ నాప్యాయ మలర
హోమకుండాగ్ని కీలల నుద్భవించి
దశరథునిఁ బిల్చి చేతికి తానొసంగి
జాయలకు ఁ బంచుమనిచెప్పి మాయమయ్యె!

42. ఆ.వె ఎన్ని యాగకోటు లీక్షంపగాలేదొ!
ఇట్టి యాగమహిమ మెందుఁ గలదు
యజ్ఞపురుషు ఁ డేమి? యరుదెంచు టదియేమి?
ఇచ్చుటేమి? యనుచు మెచ్చుకొనిరి

43. ఆ.వె మేను జలదరించె మిరుమిట్లుఁ గొల్పెను
కనులుమూత పడియె కలతపడిరి
మూర్ఛవడిరి యజ్ఞపురుషుఁడుద్భవమంద
కొలదిమంది చూడఁ గలిగినారు

44. తే.గీ అంత నారాజు పూజాగృహంబు నందు
స్వస్తివాచక మంగళ స్వరము లలర
జాయలకు పంచుచుండెను పాయసంబు
అతులితంబైన యానంద మతిశయిల్ల

45. తే.గీ పట్టమహిషియౌ కౌసల్య ప్రాణతుల్య
యెన్నగా కైక గారాబు చిన్నభార్య
వారికిని చెఱిసగంబిచ్చె పాయసంబు
మేదినీపతి మఱచె సుమిత్రమాట

46. తే.గీ అంతలో పాత్రతో వచ్చె నాసుమిత్ర
వారలిద్దరు తమతమ పాయసమున
చెఱిసగం బాపెకిచ్చిరి చెలిమికలిమి
వారి యన్యోన్య సౌహార్ద భావమౌర!

47. ఆ.వె యజ్ఞపురుష పాయసాన్నంబు భక్తి తా
త్పర్యనిష్ఠ మెసవి తనిసినారు
అంతకంత వారియం దుద్భవించెను
కొంతకొంత యగుచు వింత మార్పు

48. క. ఐడలికలు హెచ్చె మఱి నె
న్నడుములు గాన్పించె భళిర! నడలను వేగం
బుడిగెను వెండియు బులుపుం
గుడుచుట మనసాయెనౌర! కోమలు లందున్

49. క తుమ్మెదలు మ్రోసె కోకిల
కొమ్మలు కొమ్మెక్కికూసె కుహు కుహు యని, లో
కమ్ములు మాంద్యము వాసెను
కమ్మని విలుతుండుసేసె గడబిడ కడలన్

50. తే.గీ ప్రకృతి మధురించి ప్రసవించి పరవశించి
పిందిబిడ్డల ముద్దిడి ప్రియముమీఱ
తేనె యుగ్గిడి చివురు పొత్తిళ్ళ నునిచి
కోకిల గళాన పాడి జోకొట్టు చుండె

51. తే.గీ కాంత కౌసల్య కొక్కఁడు కైకకొకడు
ఆసుమిత్రకు నిర్వురు నందమందు
మార సుకుమారులైన కుమారులౌర!
సంభవించిరి లోకముల్ సంతసింప

52. సీ కోమలి కౌసల్య కొమరుండు సుగుణాబ్ధి
రాముండు పేరందె రాముఁడనగ
కలికి సుమిత్ర పుత్రులు లక్ష్మణుండన
శత్రుఘ్నుఁడనగఁ బ్రశస్తిఁ గనిరి
ఏకైక పుత్రుండు కైకమ్మ తల్లికి
భరతుండనంగను వాసిగాంచె
పాయసాన్న విశేష వైభవంబో! లేక
ప్రాకృతంబో! పూర్వ పరిచయంబొ!

తే.గీ జంట కలిసిరి రామలక్ష్మణు లనంగ
భరత శత్రుఘ్ను లనుచును వాకొనంగ
వారియన్యోన్య భావ సౌభ్రాత్రమునకు
పొంగు నింగికి నానృప పుంగవుండు

53.ఆ.వె. రామనామమెంతొ రమణీయమనుచును
అన్నవిన్న పాప హరమటంచు
మునులు జనులు ఘనులు తనిసిరి మురిసిరి
గురు వసిష్ఠమౌని గొప్పయేమొ!

54. సీ అండపిండాండంబు లాక్రమించెడి దిట్ట
యిసుమంత యుయ్యెల నిఱుకు కొనియె
తొలిపల్కులకు ఁ గూడ నులికి పల్కని వాఁడు
జోలపాటల కిట్టిచొక్కు చుండె
బ్రహ్మాదులకు నైన పట్టు నందనివాఁడు
దొండకాయకు నిట్టె దొరికి పోయె
ఘోర తపస్విని కూడ చేరనివాఁడు
ఎత్తుకొమ్మని నడ్డి నెత్తుచుండె

తే.గీ స్వపర భేదంబు లేనట్టి పరమయోగి
పెరలగని మూతి ముక్కును విఱుచుచుండె
బాలరాముని చేష్టలు ప్రకృతి గాంచి
నవ్వుకొనుచుండ్రి నరులు గిన్నరులు ఁ గూడ

55. సీ . అలనాటి మత్స్యంపు టలవాటు కాబోలు
జలము గన్పడినంత జల్లులాడు
అలనాటి కూర్మంపు టలవాటు కాబోలు
భారంబు మోయగా బరుగువెట్టు
ఆదివరాహంపు టలవాటు కాబోలు
వ్రేళ్ళతో నేలను బెల్లగించు
అల నృసింహుని నాటి యలవాటు కాబోలు
క్రీడలమధ్య గర్జించు చుండు

తే.గీ. వామనుని నాటి యలవాటా! యేమొగాని!
వేద మంత్రంబులకు జొక్కి వినుచునుండు
బాలరాముని చేష్టలు ప్రకృతి గాంచి
నవ్వుకొనుచుంద్రు నరులు గిన్నరులు గూడ

56.ఆ.వె. పెరిగి యంతకంత పెద్దవారైనారు
సర్వ విద్యలందు (జతురులైరి
తండ్రిగారి మించు తనయులనన్ వీరు
పిల్లవాండ్రు గారు పిడుగులనగ

57. ఆ.వె ఎంతబెంగపడెనో! యెంతగా దొరెనో!
సంతు (గూర్చి భూమిజాని మున్ను
దాని విస్మరించి తనయులతో(గూడి
ఘటిక చిటిక కాగ(గడుపు నంత

58. ఉ దూరము నందు దోచెడిని తోయజ బంధునిరీతి దుర్నిరీ
క్షారుణ దేహకాంతులొలయన్ మహనీయు(డెవండొ! యంచు దౌ
వారికు డేగుదెంచి తెలుపన్ పతిదిగ్గనలేవ తత్సభా
స్తారులలో వసిష్ఠముని సత్తము(డిట్లనిపల్కె నోనృపా!

59. ఉ వచ్చెడివాడు కౌశికు(డవశ్యము మెప్పొడ గూర్తుమంచు వా
క్రుచ్చగరాదు వానికనురూప విధంబునెఱింగి నెమ్మదిన్
అచ్చపుభక్తియుక్తుల సహస్రవిధంబుల సంచరించినన్
మెచ్చునతండు లోకులకుమేలగు (దప్పిన (గీడుపుట్టెడిన్

60. చ. వడివడి వచ్చుచున్న ఋషివర్యునిఁ దోడ్కొనివచ్చి పాదముల్
కడిగి జలంబుదాల్చి మణికల్పిత పీఠమువెట్టి పల్కులున్
దడబడ మ్రొక్కి నేనుగడు ధన్యుడ దెల్పుఁడొనర్తు నిప్పుడీ
బడుగొనరించు కర్జమెటువంటిదొ రారు మహాత్ము లూరకన్

61. క అన రాజుమాటలకు ఁ ద
న్మునిరాజుప్పొంగి మోదమున సభవారల్
తనియగ నిట్లనియెను కర
మున గడ్డము దువ్వుకొనుచు స్ఫుటమౌ ఫణితిన్

62. చ జయమగుగాక! నీకు నృపసత్తమ! నీదుసపర్య లెంతయున్
ప్రియమొనరించె ఁ బల్కు లలరించెను డెందము మెచ్చె నీ మహా
న్వయమున కిక్కయైన పరువంబును నిల్పితి రాజ! నీకిదే!
జయమగుఁ గాక! నీపలుకు సార్థకమయ్యెడుగాక! నియ్యెడన్

63. సీ పాలింతువే కదా! బ్రాహ్మణోత్తములను
గ్రాసవాసముల కొఱంతలేక,
ఆలింతువేకదా! యభ్యాగతాతాథి
దీనమానవ పరిదేవనంబు
తోలింతువే కదా! దుష్టారి నృపసేన
కటకటపడగ దిక్తటము లందు
వ్రేలింతువేకదా! విధి విధానంబుగా
హోమంబు లేవేళ నోటులేక

తే.గీ. రాచకార్య భరంబున ఁ బ్రాలుమాల
కుందువే కద! ధర్మ శాస్త్రోచితముగ
పావనంబైన దిక్ష్వాకు వంశమున్న
ప్రథిత గుణసాంద్ర! దశరథ రాజచంద్ర!

64. క పుత్రులకు సుఖమె! నీదు క
ళత్రంబులకున్ శుభంబె! లాలితమగు మీ
మిత్ర కులంబును సేమమె!
క్షాత్రంబునకుం జయంబె! సతతంబున్నృపా!

65. సీ ఒకతాత రచియించెఁ నుర్వికి దీపమౌ
తతధర్మమార్గ విస్తృతిని స్మృతిని
ఒకతాత త్రవ్వించె నొకనాడు నింకని
దరిదాపులేని సాగర చయంబు
ఒకతాత కొనివచ్చె నుర్వి కల్మష మహా
కర్దమహాని గంగాభవాని
ఒకతాత సర్వస్వ మొనరించి దానంబు
కుడిచెను మట్టి మూకుడుల బువ్వ

తే.గీ వేల్పుటావును మెప్పించె వేరొకండు
దాతలైనను లోక సంత్రాతలైన
మీకచెల్లును నేనొక మేలుగోరి
రావలసి వచ్చితిని విను రాజచంద్ర!

66. సీ హోమంబు గావింప నుద్యమించెడి వేళ
కుండంబు నెత్తురు ఁ గురియుచుంద్రు
తపముండి నిశ్చల ధ్యానంబు సేయుచో
కల్లుతో కలయంపి చల్లుచుంద్రు
మౌనంబుగా గాలమానంబుఁ ద్రోయుచో
భీకరార్భటులు గర్జించుచుంద్రు
ఫలహారములు సేయవలెనంచుఁ గూర్చుండ
ఫలల ఖండమ్ములు వైచుచుంద్రు

తేగీ. వారి వాహంబులం డాగి పరిహసింత్రు
దర్భ పుష్ప ఫలాది వితానములను
కలుషితము సేయుచుందురు చలముపట్టి
దానవుల ఘోరములు సెప్పతరమె! రాజ!

67. ఆ.వె వెంటనంటి యుంద్రు మింటను వసియింత్రు
దంట జంట యన్నదమ్ములంట
మాయలెఱుగువారు మారీచుఁడును సుబా
హుండు ననెడి పాలను దిండులౌర!

68. ఆ.వె జపతపాలులేవు జన్నంబులాలేవు
వ్రేల్మిలేదు తొంటి తాల్మిలేదు
మునికులంబు నేడు మనికి లేకున్నది
క్లేశమయము దశరథేశ! వినుము

69.తే.గీ పిసినిగొట్టులమై కూడబెట్టు కొనిన
పూర్వపుణ్య తపోధనంబుల వ్యయింప
సాహసములేమి యీ నక్క చావుగాని
పొఱజూచిన వారెంత వారు మాకు!

70. శా ఆడంబోయినయట్లు వచ్చెదరు నీయాత్మోద్భవుల్ వారి నా
తోడంబంపుము రామలక్ష్మణుల; గెల్తుర్ రాక్షసానీకమున్
ప్రోడల్ వీరు ధరాభరం బుడుపగా బుత్రాఖ్యతో బుట్టి రీ
నాడీ భూమిని నీవెఱుంగవిది గణ్యంబయ్యె నీపుణ్యమున్

71. చ ప్రతియుగమందుఁ బుట్టును ధరా భరమున్ దగదీర్ప దైవ మీ
గతి జనియించె నీకుఁ నదికావున నావెనువెంట ఁ బంపుమీ !
ప్రతివచనంబు సెప్పక సభాసదులెల్లరు మెచ్చునట్లు నీ
సుతులను రామలక్ష్మణుల శోభనముల్ ఘటియిల్లునో నృపా!

72. చ అనిముని పల్కినంత హృదయాంబుజ మల్లలలాడ నంతవా
కొనుటకు మాటరాక మినుకూలిన భంగి కలంగి వేదుదుం
గొనిన విధంబునన్ మసలి కొండొక తేపకు ఁ దెల్వి గాంచి యే
మని వచియించినారు ముని! యంచు నృపాలుడు పల్కెనీగతిన్

73. ఉ పంపుట రామలక్ష్మణుల ఁ బంపుట కానకు రాక్షసాళిపై
పంపుట దూరదేశముల పంపుట - నిత్తరి చిన్నికందులన్
బంపుట మీదువెంటఁ జన పంపుట యెంతటి మాట వింటి! ఈ
ఱంపపు గోతకున్ మునివారా! మనసెట్లు సహించె ఁ జెప్పుమా!

74. ఉ పున్నెము పండె నేటికని పూపల ఁ బాపల ఁ జూచుకొంచు వే
కన్నుల ఁ గాచుకొంచు నధికారము రాజ్యము భోగ జాలముల్
అన్నియు వారె యంచు పదిలంబుగ ఁ గాలమునెట్టుచుండ మా
చిన్నల వేరు చేయుటిదిచెల్లునె? భావ్యమె? గాధినందనా!

75. సీ దృష్టి దోషంబేమి తీర్చడించునో! యని
కనులార నొకమారు గాంచనోప
అంటుదోషంబేమి వెంటాడునో! యని
విందులకేని చూపింపనోప
అచ్చుగా మేనేమి నొచ్చునో! యనుభీతి
ఆటపాటలకేని యనుమతింప
కుందకోరకమట్లు కందునో! యొడలని
దుస్తుల నంతగా దొడగనోప

ఆ.వె. రాచనగరు (దప్పం జూచియే యెఱుగరు
కోటయేని కొల్వు కూటమేని
ఇట్టి వీరివలన నే(ప్రయోజనముండు
మౌనివర్య! నాదుమనవి వినుము!

76. సీ ఆటబంతుల నెత్తియాడగా నోపరు
విల్లునమ్ములు నెక్కుపెట్టుటెట్లు ?
కోకిలాలాపముల్ సోకంగ వెఱతురు
ఘనరాక్ష సార్భటుల్ వినుటయెట్లు ?
కోటగుమ్మము గూడ దాటియే యెఱుగరు
ధృతి వనంబుల సంచరించుటెట్లు?
మోమోడుదురు తల్లిబువ్వ వెట్టగ లాతి
గీము లందున నారగించుటెట్లు?

తే. గీ. లేతనెల కాయ నైరింప లేనివారు
ముదురు బెండల నడికోర్చి పోరుటెట్లు?
బత్తి నాచేయు (ప్రార్థన చిత్తగించి
ఇతర మేదేని కోరుడు ఋషివరేణ్య!

77. ఆ.వె స్వామియింతయేల? చతురంగబలములు
కదలగలవు మీదు ముదల యైన
దశరథుండు మీదు దాసుండు గలుగగా
బుడుతలేల యనిన మునివరుండు

78. ఆ.వె. అగ్గిమీదవేయు గుగ్గిలం బట్టుల
వగ్గుపైన మౌని భగ్గుమనుచు
కనుల నుండి నిప్పుకలురాల సభవారు
దద్దరిల్ల నిట్లు గద్దరించె

79. ఉ హెచ్చిన భక్తిభావ మొలికించి భయంబునటించి ముందువా
క్రుచ్చి వదాన్యుపోలె కడకుంనను నవ్వుల పాలుసేతువే ?
పిచ్చి తలంపులివ్వి సరిపెట్టుము నన్ను జగం బెఱుంగదో ?
చిచ్చొడి కట్టుకోతగునె? ఛీ! మృషలాడు మొగంబు నూతునే!

80. క అని మారుమాట పల్కక
ముని శార్దూలంబు దూకి పోవుచు నుండన్
ఇనుసభ నిశ్శబ్దంబై
ఘనభయ కంపితము నగుచు గడగడలాడెన్

81. చ పటపట పండ్ల గీటశనిపాతముగా నినదింప పూర్వది
క్తటమును (ద్రొక్కుచుం శరవిధంబున (బోవుచునుండ మంత్రి తా
తటుమన ముందువ్రాలి పద తామరసంబుల నంటి మ్రొక్కి తా
పటుతర భక్తియుక్తి రసవంతము గానిటు బల్కె నమ్రుం డై

82. చ మునివర ! కిన్కసేయ మముబోటు లదెంత? సమస్తలోక మిం
ధనమగు మీతలంచిన కదా! యది కావున మంత్రిని విన్నవించెదన్
వినుడని వేడుచుంటి" నృపవృద్ధుడు పుత్ర విమోహితాత్ముడై
యనినది విస్మరించి కరుణార్ద్రుడవై దయసేయు మోప్రభూ !

83. క ముని, ప్రెగ్గడ మాటలు (దా
విని శాంతుండగుచు సభకు విచ్చేసెను వెం
టనె రప్పించెను సుతులను
పెనగొన భయభక్తులంత పృధ్వీశుండున్

84. సీ క్రొత్తగావిరిసిన నెత్తమ్మి విరివోలి
మురువు నెమ్మోమున ముద్దుఁ గుల్క
ఆ విశాలోరస్థ లాజాను బాహువుల్
తావలంబై రాచఠీవి చింద
జోకగాముడిచిన కాకపక్షావళి
ఒకవింత సోయగంబొలుకఁ బోయ
వెనుకకు విఱిచి కట్టిన పంచె కట్టుమై
కొండొక లే సొరుగ్రుమ్మరింప

ఆ.వె. ఇంద్ర నీలమొకటి యింపైన పుష్యరా
గమ్మొకండు రూపు (గట్టినట్లు
రామలక్ష్మణులును రాట్సభాస్థలికిని
వచ్చినారు ప్రజలు మెచ్చుకొనఁగ

85. తే.గీ. అమృతమే మూర్తి గట్టిన యట్టి రూపు
నౌర! కడు నున్నతంబైన యట్టిమూపు
అంగజుని తూపు కెనయైన యట్టి చూపు
బాపురే! మరపు రారురా! రేపు మాపు

86. ఆ.వె ఒక్కచేత ధనువు నొకచేత ఖడ్గంబు
మెఱయ వీపుపైన తఱకసంబు
కవచములు ధరించి కడుచూడ నొప్పిరి
సమ్మదమున నన్నదమ్ము లౌర!

87.తే.గీ నల్లనివి యెల్లి నీళ్ళని తెల్లవెల్లఁ
బాలుగానెంచు చిన్నారి బాలలనుచు
గోటితోడను కన్నీరు మీటుకొనుచు
కౌశికున కొప్పగించెను కన్నవారి

88. ఆ.వె తల్లి దండ్రులకును తాపసోత్తములకు
పెద్దలెల్లరకును ప్రెగ్గడలకు
మ్రొక్కి యాశిషాళి పొంది సింహకిశోర
యుగ్మ మనఁగ (జనుచు నుండి రంత

89. ఆ.వె మలయ మారుతంబు లలి గుబాళించెను
తేనెలొలుకు పూల వాన కురిసె
కడలు దెలుపు వన్నె గదిటి ప్రకాశించె
ఋషిని వారు వెంబడించు నపుడు

90. క కామారితో కుమార
స్వామి వినాయకులు వోవు చాడ్పున నా వి
శ్వామిత్రు వెంబడించిరి
రాముఁడు లక్ష్మణుఁ డు సూడ రమ్యాకృతులన్

91. క అటు వారు చేరి సరయూ
తటినిం సుస్నాతులై రి తమగురు నాజ్ఞన్
జటిసత్తము (డంత హుటా
హుటి వారల (బిల్చి విద్య లుపదేశించెన్

92. క ఆకలి దప్పిక లుండవు
చీకాకును బడలికయును చెందరు భయమా
యే కోశంబున నుండదు
రా కొమరుల కనుచు మంత్ర రాజద్వయమున్

93. ఆ.వె ఎవ్వరెదుటు నిల్వ రివ్వాని జపియింప
సాటి కారు నీదు గోటి కనుచుఁ
నీవ తగుదు వనుచు నిచ్చెను గురమౌళి
బ్రహ్మ విద్య రామభద్రునకును

94. ఆ.వె భక్తి మీఱ రామభద్రుండు గురువర్యు
నొద్ద నుండి పడయ విద్దెలెల్ల
అంతకంత కాత డతిశయిల్లెను శర
త్కాల తుహిన కరుని కన్నుఁ గుట్ట

95. ఆ.వె పచ్చ కంబళంబు పఱచిన యట్లున్న
ఒడ్డునందు (బచ్చగడ్డిపై న
కౌశికుండు సెప్పు కతలాలకించుచు
అనుజాలంత నిద్ర మునిగినారు

96. చ పగటను గానరావు మిన్నుపైన వసింతువు రాత్రివేళఁ నీ
తొగవలపేమి కావలయు? దొడ్డమగండవు రాజ! ఏమినీ
మగతనమన్న! కల్వవిరి మాటకు మారనలేకఁ బక్కునన్
నగెననగా ధరాతలమునన్ విలసిల్లెను పండువెన్నెలల్

97. క సరయూతటి గడిపిరి శ
ర్వరి రాత్రిని వేగుజాము వచ్చిన ముని ముం
దర లేచి మేలుకొల్పగ
దొరకొనె శ్రీరామచంద్రు తోషంబలరన్

98. క సురుచిరమై నవకాకాంతుల
విరిసిన ముఖపద్మ మరసి విస్మయ చకితాం
తరుడై విశ్వామిత్రుఁడు
మరచెను తనతనువు ముగ్ధ మధుపమువోలెన్

99. తే.గీ. పూవు బాళల కమ్మతావులను గ్రోలి
సరయునది శీతలత్వంబు సంగ్రహించి
నిద్దురం గూర్కు వారిని ముద్దువెట్టి
పిల్లగాలులు చల్లగా వీచుచుండె

100. క లేరా! నాయన ! గుణ వి
స్తారా! కౌసల్య సుప్రజా! శ్రీరామా!
తూరుపున దెల్లవాఱెను
రారా! రఘువంశచంద్ర ! రామనరేంద్రా!

101. క శ్రీరామా! మేల్కొనరా!
ఆరవిబాలుండు వచ్చె నాడగ నీతోన్
లేరా! జగముల బ్రోవగ
రారా! శ్రీరామచంద్ర ! రఘుకుల చంద్రా!

102. ఆ.వె తల్లి వోలె ప్రేమ తళుకొత్త నీరీతి
మేలుకొల్పు గీతులాలపింప
పద్మ దళము విచ్చు పగిదిని రాముండు
కనులువిప్పె కాంతి కడలు కొనఁగ

103. ఆ.వె సాదరమున గురుని పాదంబులకు(మొక్కి
వారి యాశిషములు చూఱలాడి
అంత (దమ్ము గుఱ్ఱ నాలింగనముసేసి
కలిసి కాల కృత్యములను దీర్చి

104. ఆ.వె. స్నానమాడి యంత సరయూ జలంబుల
అబ్జబాంధవునకు నర్ఘ్యమిచ్చి
మంత్రరాజములను మరిమరి జపియింప
రాముడొప్పె నూత్న కాము (డగుచు

105. తె.గీ ఇదిగో సింహము! శార్దూలమదే! యటంచు
ఆపియెడనెడ మునిరాజు చూపుచుండ (
నౌను జుమ్మి భళీ! భళి! యనుచు సాగి
వారు గాంచిరియొక తపోవనము నెదుట

06. క సరయూ గంగా సంగమ
వరపుణ్యక్షేత్రమిద్ది బాలకులారా !
అరయుడు మునిపల్లె మునుల్
చరియింతు రటంచు మరియు సంయమి యనియెన్

07. సీ నాయనలార! యీనాటి కిచ్చట నాగి
అఘ మర్షణ స్నాన మాచరించి
మునిజనంబులతోడ మునిపల్లె వసియించి
నిత్యకృత్యంబులు నిర్వహించి
ప్రత్యూషమునలేచి పయనింత మనిన వి
శ్వామిత్రు మాటకు వల్లె యనుచు
అంతట సోదరుల్ హర్షాతి శయమున
ముందున కడుగిడ (బోవుచుండ

ఆ.వె. జ్ఞానదృష్టి కలన సంయమీంద్రులు కౌశి
కుండు వచ్చుచుంట గోచరించి
తరలి వచ్చినారు తండ తండములుగా
అంతుపొంతులేని సంతసమున

108. క ఆగతులౌ వారికి సు
స్వాగతమిడి యర్ఘ్యపాద్య బహుసన్మానో
ద్యోగంబు నడిపి, తమతమ
వాగమృతము సిందనుతులు పలికిరి భక్తిన్

109.తే.గీ: జన్మజన్మ తపః ఫలాసాధ్యమైన
చర్మ చక్షువులకు నగోచరమునైన
భవ్యపరతత్త్వమును గంట భాగ్యమనుచు
నడుగు (దమ్ములు గన్నుల కద్దుకొనిరి

110.తే.గీ ప్రకృతిచే (గప్పగాబడి ప్రాకృతమున
మానవత్వంబు గైకొన్న మహితమూర్తి
గంటిమీనాడు నోముల పంటయనుచు
అడుగు(దమ్ములు (గన్నుల కద్దుకొనిరి

111.తే.గీ నిర్వికార నిరంజన నిర్గుణాత్మ
ఆకృతిం దాల్చి మా పల్లె కరుగుదెంచె
ధన్యులము మేము మా భూమి మాన్యమనుచు
అడుగు(దమ్ములు గన్నుల కద్దుకొనిరి

112 మ మునులే దివ్య పదార్థమున్ గనగ నప్పుల్ గ్రోలుచుం పర్ణ భ
క్షణగావించుచు గాలిమేయుచును నిచ్చల్ గొల్తురో! యట్టి దా
నిని సాకారత (జూడ(గల్గితిమి మానెమ్మెనితో నాడగా
జనుతీర్థం బెదురాయె నీకతన విశ్వామిత్ర ! మౌనీశ్వరా !

113. తే.గీ ఇటుల భయభక్తి నంజలిపుటి ఘటించి
ముప్వురకు నాతిధేయ మింపుగ (బొనర్చి
సాగనంపెను మునిపల్లె జనసమూహ
ముమ్మలిక తోడ (గన్నులు సెమ్మగిల్ల

114. ఉ రాతిరి యచ్చటన్ గడిపి రాజకుమారులు తాను తమ్ముని
వ్రాతము మధ్యగా బహుపురాణ కథా కథనప్రసక్తి ప్రా
భాతమునందు నాయమర వాహిని గ్రుంకిడి యర్ఘ్యమిచ్చిత
ద్వాతను వారుచేరిరొక ప్రాంతము నవ్య వసంత కాంతమున్

115. ఉ మానసమందు నెంచుటను మానస నామ సరస్సు పుట్టెఁ బ్ర
జ్ఞానిధి బ్రహ్మవల్లఁ బెలుచన్ సరయూనది పేరిట న్నయో
ధ్యా నగరంబుసుట్టి కడు నాదృతిమై యిటకేగుదెంచి గం
గానది సంగమించెనదె కన్గొనుడీ! యని పల్కె వెండియున్

116. మ మలదంబంచు కరూశమంచు బహు సమ్మాన్యంబులై సార్థ కా
ఖ్యల దేశద్వయమిద్ది దేవపతికె క్కాలంబు ప్రేమాస్పదం
బులు రామా! యివి యాతఁ డిచ్చె వరముల్ ముక్కారు పంటల్ సదా
ఫలియించున్ బరగున్ సుభిక్షమయి వహ్వా! స్వర్గ భూతుల్యమై

117. క బహు మాయావులు రాక్షసు
లహరహమున్ సంచరింతు రడ్డము లేకీ
గహనమ్మ నందుఁ గావున
నహమందే దాటవలయునన ముని, యంతన్

118.ఆ.వె. నింగి విరిగిపోయి నేలపై పడుచున్న
యట్లు నల్లమబ్బు లలము కొనియె
పెఠిలు పెఠిలుమనుచు పిడుగులు గురియంగ
జెప్పరాని పెద్ద చప్పుడాయె

119. ఆ.వె. మునిని కౌగిలించు కొనిరి రాకొమరులు
గ్రుచ్చిపట్టె వారి కుశిక సుతుఁడు
రామునకును గాధిరాజ పుత్రున కంత
జరిగె భాషణంబు సరవి నిట్లు

120. ఉ ఏమది శబ్దమాయె? విహరించును రక్కసియోర్తు - దీనిపే
రేమగు? తాటకంద్రు - నిపుడిందుల రాబనియేమి? విన్మ శ్రీ
రామునిచేతఁ జచ్చుటకు - రామకదాయది - ఆతతాయికిన్
సామము ధర్మమున్ తగదు - చంపగజాల నటన్న - మౌనియున్

121. చ తగదు సనాతనం బయిన ధర్మ పథంబును వీడ నేరికిన్
మగువయె యౌనుగాక! పదిమందికి మేలొన గూర్చు కర్జమే
తగవగు;దీని కున్నవి యుదాహరణంబులు పెక్కు; చక్రితా
భృగుముని ధర్మపత్నిని హరించె ననింద్రము సేయకుండగన్

122. చ మలద కరూశ దేశముల మార్కొని యియ్యది జాలిమాలి వి
చ్చలవిడిచిన్న పెద్దలను సాధుల స్త్రీలను ధేను సంతతిన్
కలగక (బొట్టపెట్టుకొని గగ్గలకాడొనరించి జీవితం
బలనిది నుగ్గుఁజేసినది పొల్తుక యెట్లగునిద్ది రాఘవా!

123. చ ఇతరులచేత (జంపఁబడ దియ్యది నీవొకరుండె దీనికిన్
చతురుడ వెల్లి యస్త్రములు శస్త్రములుం గలవాడ వౌట ని
శ్చితమిది దైవనిర్ణయము సే కొనుమీ! గురువాజ్ఞ నెల్లదే
వతలు మనుష్యులుం మునులు వన్యమృగంబులు గూడమెచ్చెడిన్

124. క ధర్మమ్ములోని సునిశిత
మర్మమ్ములు మౌని తెల్ప మఱి మఱి వినియున్
శర్మంబు తోడ రాముం
డర్మిలి నిట్లనియెమునికి నభిహిత మతి యై

125. క మీ యాజ్ఞకు బద్ధుఁడ గా
ధేయా ! నన్నేలనిట్లు తికమిక పెట్టన్ ?
మీయెఱుగని ధర్మము గల
దే యెందును? రాముఁడనిన నిట్లనె మునియున్

126.ఆ.వె ఆర్చుకొనుచు నదియె యరుదెంచు చున్నది
పేర్చి మీద కిపుడె బిడ్డలార !
వార్చియుండ వలయు బాణంబు సంధించి
నేర్చి నంతదాని నేలగూల్ప

127. క నడుములనుగట్టి గురువరు
అడుగులకును వినయ వినమి తాంగులునై మ్రొ
క్కిడి నంతన విజయోఽస్తని
పుడుకుచు దీవనలు మౌని ముఖ్యుడు గురిసెన్

128. క కొండవలెనుండు మేనును
కుండలవలె మిణుకునట్టి గ్రుడ్లును బల్ వే
దండ కరమ్ములు కరములు
నిండన్ బ్రహ్మండమెల్ల నినదింపంగాన్

129. క బాహువుల నప్పళించుచు
సాహస సమ్మద విఘూర్ణ ఝుంఝూనిలమై
రాహువు పోలిక రాగా
ఆహా! కారములు సేసి రమరులు మింటన్

130. క వెంటనె శ్రీరాముఁడు తన
వింటను బాణంబుఁ దొడిగి విడిచిన నదియున్
మంటలు గ్రక్కుచు దానిని
వెంటాడించియును దెచ్చి పృధ్విన్ గూల్చెన్

131. సీ ఇన్నివిద్దెలు నేర్చి యింతిని నొకదాని
జంపుటా! యను మనస్తాపమొకటి!
రక్కసులన నెంత యుక్కివులో! మాయ
లెఱిగిరో! యనెడి యచ్చెరువొకండు,
తననేర్చుకొన్న విద్యలు పరీక్షకు నిల్చె
ధన్యుఁడనన్న సంతసమొకండు,
గురువాక్యపాలనా భరము మోసితి నన్న
పరమార్ధ భరిత గర్వంబొకండు
తే.గీ. అన్నియూహలు నొకటిగా నావహింప
చేతులంగట్టి యట్టె నిశ్చేష్టుఁ డగుచు
రామచంద్రుండు నిల్చుండె రమణి వైపు
దృష్టి సారించి తనపక్ష్మలింపు మరచి

132.ఉ అట్టుల నున్న రాము కడ కాము ని వెంటనెపోయి వీపుపై
తట్టుచు నీవశిష్యుఁడన తగ్గయతండవు ధన్యమయ్యె నా
పుట్టువు నస్త్రశస్త్రములు పూజ్యుఁడ నైతిని యింక వారధిం
గట్టుము రాక్షసాంబునిధి గట్టునఁ జేరగ వీరరాఘవా !

133. ఉ అమ్ములు సర్వమున్ వశములైనవి నాయన ! లోరగుల్చు తా
పమ్మది తీరె లక్ష్మణుని పై గడు శ్రద్ధ వహించి వాన్కి నీ
విమ్ము సమస్త విద్యలు నహి ప్రతి ధన్వియెవండుగాని ఆ .
కొమ్ములు గల్గు నేనుగులు కుంభజ గాంగజులైనఁ బోరునన్

134. ఉ తాటక కూలిపోయిన కధల్ పథికావళి వేడ్కఁ జెప్పఁ నా
నోటనునోట ఁ బ్రాకిన జనుల్విని సంద్రము పొంగినట్లుగా
నాటవికాళితోడ గుమ్మిలై మరికుప్పలు ఁ దెప్పలౌచు న
చ్చోటకు ఁ జేరి రాఘవుని ఁ జుట్టిరి చుబ్బన చూఱలాడుచున్

135 ఉ దారల భర్తలన్ శిశు వితానము మౌనుల ఁ బాంధకోటి నా
హారముగా గ్రసించిన మహాసుర తాటక యాత తాయి నిన్
ధారుణి గూల్చినట్టి గుణధామ! దయామయ! రామచంద్ర! నీ
పేరిడిపిల్చు కొందుమిక ఁ బిడ్డల ఁ బాపల నంచు బల్కఁగాన్

136. ఉ ఈ విజయ ప్రశస్తిని మహేంద్రుఁడు ఁ దావిని వేడ్కతోడ నై
రావత దంతిపై నను సురప్రకరంబు భజింప ఁ వచ్చి నె
త్తావుల ఁ జిమ్ము క్రొంబసిడి తామరపూవుల దండ రామచం
ద్రావని పాలు గంఠమున నల్లన వైచి నుతించి నమ్రుఁడై

137. క బృందారక దిక్పతు లభి
వందనమును ఁ దెలుప నన్ను ఁ బనిచిరి మీరే
సందేశ మిడుదురన సం
క్రందన ! జయమగునటంచుఁ గౌశికుఁ డనియెన్

138. చ రహితనరన్ శిలీముఖ పరంపర రామునకిచ్చి లోక సం
గ్రహమొనరింపనిట్లు గడు కంకణ బద్ధుఁడ వౌచు కార్య ని
ర్వహణ నిమగ్నుడైన మునిరాజ! త్వదీయ దయా విభూతి ని
మ్మహికిని మాకు రాగలవు మంచి నిమేషములంచు నెంచెదన్

139. క అని దేవేంద్రుఁడు సెలవుం
గొని చనియెను రామమూర్తి గురునానతి వెం
ట నె తానమాడి దర్భా
సనమున ఁ గూర్చుండి యంత జపమొనరించెన్

140. సీ కడలందు కటికి చీకటులను నిండించి
భయమొడఁ గూర్చెడి బాణమొకటి
కటికి చీకటులఁ దిక్తటములంటగఁ ద్రోలి
వెలుగులు వెదచల్లు ములికి యొకఁడు
మంటలు గ్రక్కుముక్కంటి కంటినిఁ బోలి
జ్వాలాభిరామమౌ కోల యొండు
ఆ భీల దీప్తాగ్ని నైననుఁ జల్లార్చి
సుఖదాయియౌ శిలీముఖ మొకండు

141.తే.గీ రకరకములైన యస్త్ర శస్త్రముల నెల్ల
మరి ప్రయోగోప సంహార మంత్రయుక్తి
నూరిపోసెను రామచంద్రునకు మౌని
యొక్కటేనియుఁ దన యొద్ద నుంచుకొనక

142.ఆ.వె మమ్ము మమ్మటంచు మంత్రాధి దేవతల్
ముందు నిల్చి రాము తొందరింప
వలసినపుడు నేనపిలుతును రండన
తరకసమునఁ జొచ్చె శరములెల్ల

143. క జరిగిన వృత్తాంతంబును
అరిమురిఁ జర్చించు కొనుచు నామడ యడుగై
పరగగఁ నేగుచు నుండిరి
గురుశిష్యులు భళిర ! కుదురు కొనగా ముదమున్

144. సీ శృంగాగ్రముల డొక్క చీల్చి మింటిని గెల్చు
పర్వతశ్రేణిచే పరివృతంబు,
ఫలపుష్ప జల లతా పత్ర సమానేతృ
మునికన్యకా నీక మోహనంబు
జపతప స్వాధ్యాయ చణులైన మునిజన
చ్చటలచే నిరతంబు సంభృతంబు
శుక పిక శారికా నికర మనోహర
కూజిత దశదిశా గుంభితంబు

ఆ.వె. హోమకుండ ధూప యూపాభి రమ్యంబు
శీతల ప్రవాహ సేవితంబు
సకలవృక్ష జంతు సంస్తూయ మానంబు
నంత (జేరిరొక్క యాశ్రమంబు

145. క అడుగిడ నాశ్రమవాసులు
వడివడిగా వచ్చినారు వందలువేలున్
పుడమియె యీనినయట్టుల
అడవియ కాదిద్ది నగరమా ! యనునట్టుల్

146. సీ బ్రాహ్మ్యం బొకండె శరణ్యంబు భువికన్న
తీరున మీను జందెంబు మెఱయ
ఉద్ధరింపగ భూమినుద్భవించె ననంగ
నవ్యాతపత్ర దండంబు వెలయ
గాఢాను రాగంబు గాదు పూనగ నన్న
సరణి కాషాయ వస్త్రములు దనర
ఈలాటి వటునెందు నిక జూడరన్నట్టు
లంగుష్ఠ మాత్ర దేహంబు గలుగ

తే.గీ. వామనుండన జన్మించి పద్మనాభు
డిట తపంబొనరించిన హేతువునను
వామనాశ్రమమను పేర వాసి గాంచు(
నౌర! సిద్ధాశ్రమంబు నామాంతరమున

147. సీ మోడ్పుగేలును మస్తమున ధరించెడివారు
ఎదురేగి స్వాగత మిచ్చువారు
అర్ఘ్యపాద్యాదుల నందించు వారలు
తొత్తులై పాదంబు లొత్తువారు
అవధరింపు డటంచు నాసనం బిడువారు
ధన్యోఽస్మియనుచును (దనియువారు
ప్రాశింపుడనుచును ఫలముల నిడువారు
రూపమ్ము(గన్నుల(గ్రోలువారు

తే.గీ. భవ్య కాంతుల నాశ్రమ ప్రాంతమెల్ల
వెల్లిగొల్పగ సందడి పెట్ల కాగ
తోరణాల్ కట్టి తోసంబు తొణుకులాడ
అధ్భుతావహమయ్యె సిద్ధాశ్రమంబు

148. ఉ ధాయగవచ్చి నారము హుటాహుటిగా మనయాశ్రమంబు లేఁ
బ్రాయము వారు మీర లొకపాటున కోర్వగ లేని వారలో
నాయనలార ! యీముని జనంబులు మీకనురూప మౌనటుల్
జేయుదురెల్ల కర్జములు సే కొను డీప్సిత మెట్లొ యట్లుగన్

149.తే.గీ యాగదీక్షను ఁగైకొన నరుగుచుంటి
సవన సంరక్షణార్ధమై సవదరించి
వేచియుండుడు శస్త్రాస్త్ర వితతి ఁ గూర్చి
అని ప్రబోధించి ముని చొచ్చె యాగశాల

150. ఉ అంత భృశాశ్వ పుత్రులనునట్టి మహాస్త్రములెల్ల మౌని భా
స్వంతుని మాటలో తరకసంబును వెల్వడివచ్చి రామ భూ
కాంతుని మ్రోలనిల్చి మము గ్రక్కున బంపుము రామభద్ర! తూ
లింతుము రాక్షసాళి, కబళింతుము శత్రు మహాస్త్ర ధారలన్

151. క విన్నాణమొదవ నిట్టుల
విన్నపమొనరింప రామవిభుఁ డవ్వానిన్
గన్నులతో వీడ్కొల్పినఁ
జన్నవియై యవ్వి తరకసంబున ఁ జొచ్చెన్

152 సీ ఒక చూపు మంటి వేరొకచూపు మింటను
రేయింబవళ్లు నిద్రింపఁ బోక
ఒకచేత ధనువు కొండొక చేత నస్త్రంబు
సవనావనత్వంబు సందడింప
ఒకటిముందునకు నింకొకటి వెన్కకకును ప్ర
త్యాలీఢ పాదంబు హొసు నింప
ఒకట శాంతంబు వేరొకట క్షాత్రంబును
ముఖవీక్షణముల ఁ దోబూచుఁలాడ

ఆ.వె. మునివరేణ్యు యజ్ఞముంబూని రక్షింప
వేయి కనులఁ గాచి వేచియుండె
దైవ మిల్లు శిష్య ధర్మంబు నెఱపంగ
గాధి సుతుని సుకృత ఘనతయేమొ !

153. చ జరిగెను చాలరోజులు ప్రశస్తముగా ఋషిరాజు దీక్షలో
మరియొక డుండె నాటిముని మాపున నున్నటులుండి యజ్ఞ మం
దిరమున నగ్గి భగ్గుమని తేజరిలెన్ ప్రళయాగ్ని కీలనా
వెఱచరచెన్ ముని ప్రజము వెంటనె రాముడు పల్కె తమ్మతో

154. ఉ కంటివె లక్ష్మణా ! యది యెగా మరి శాంబరి విద్య రక్కసుల్
తుంటరు లెల్ల మాయలును (దొప్పలు దోరలు వారి చైయ్దముల్
వెంటనె యుండి నీవు గనిపెట్టుచు నుండుము యొక్కవ్రేటునన్
మంటి ని గూల్చి వైచి గురునాధుని దైనఋణంబుఁ దీర్చెదన్

155. సీ వచ్చిన పనియన్న బ్రహ్మాది దేవతా
ప్రకర సన్నుత యాగ రక్షణంబు
జనియించినది యన్న శౌర్య సంపత్తికి
ప్రఖ్యాతిఁ గాంచిన రవి కులంబు
జీవనంబోయన్న (జేవిల్లు దింపని
ప్రవిమలతర సాధు రక్షణంబు
తోడ్తెచ్చినదియన్న తోడు నీడగ విద్య
గఱపిన రాజర్షి కౌశికుండు

తే.గీ. ధర్మసంరక్షణార్థ మీ ధరణిపైన
అవతరించును పరమాత్ముడనియె మౌని
అతఁడు మనలోన నుండి తోడయ్యెనేని
రాక్షసుల దెంత ? యాగ సంరక్షయెంత ?

156. మ అటులన్‌బల్కుచు రామచంద్రుఁడొక దివ్యాస్త్రంబు సంధించి ము
చ్చటగా నేయ మనోజవంబున మహాశ్చర్యంబుగామించి యా
కటికిం జీకటి వంటి రక్కసుల పై కాఱ్ద్రవ్వుచున్ బోవనా
కుటిలుల్ కాలికిబుద్ధి చెప్పిరట దిక్కున్‌మ్రొక్కుమంగానకన్

157. క ఎందరిగిన నందెదుర్రై
ముందున కే గంగ తాన ముంద్రై వారున్
డెందముఁ గొందల మందగ
పందలఁ గావించె రామబాణం బవురా !

158. క పుట్టలు గట్టులుఁ జెట్టులు
పట్టిరి పిట్టలుగ మిన్నుఁ బట్టిరి కేకల్
వెట్టి దిసంతులుఁ గొట్టిరి
వట్టిది విడిచనదు రామాబాణం బవురా !

159. క వేచియిలు గొంత యా నా
రాచమ్మ సుబాహు నేల రాల్చెను మరి మా
రీచుని నీచుని ఁ ద్రోసెను
ఆచిత్రంబేమొ దక్షిణాంబుధి యందున్

160. క ఏటునకు దప్పి యెటులో
దాఁటెను మారీచ మాయ దానవుఁడని యే
నాటకమాడునొ! ముందను
మాటలు విననయ్యె గగనమండల మందున్

161. ఉ యాగము పూర్తియై నది శతాబ్దము నాటికి రామ! యోమహా
భాగ! శుభత్వదాగమున భాగ్యమునంగద! యీక్రతూత్సవం
బీగతి నిర్వహింపబడె యెంత నుతింతు నటంచు మౌని తా
కౌగిట చేర్చి ముద్దిడియె కంట ముదశ్రులు చిందువందగన్

162. క మీరిచ్చిన యస్త్రంబుల
నేరువు దనమిద్ది యెంతనేనని యెంతో
కూరువు దొలుకాడగ నా
శ్రీరాముండనిన మౌని శేఖరుఁడతన్

163. క బాల్యంబునంద యీ సౌ
శీల్యం బీ వినయమేమి చిత్రం బనుచున్
కళ్యాణరూప కాశీ
ర్మాల్యంబునువై చె నృపకుమారుల యఖతన్

164. క పిసపిస ముని దీవించిన
బుసబుసమని విరిసి పాల బుగ్గలు పొంగెన్
ముసి ముసి నగవులతోడన్
అసదృశమై పెండ్లికొమరు నందముసిందన్

165. సీ కాంతి వంతం బయ్యెఁ గడలంత కంతకు
వలరాజు దిగి వచ్చె వసుధపైకి
చిలుకలు గోరువంకలుఁ దమిఁ గుమిగూడె
కోకిలల్ కొమ్మల ఁ గూయసాగె
తవిరులు ఁ దొడిగి ముస్తాబయ్యె భూజముల్
పువ్వునవ్వుల వింత పొలుపుగులికె
మలయజంబున ఁ దోగి మసలె గంధవహుండు
తేనెసోనల ఁ దేలె ఁ దేటి గములు

తే.గీ. క్రొత్త ఁ దనమొందు తళ్కొత్తి కొమరుమిగిలె
ప్రకృతియంతయు నూత్న సంపత్స మృద్ధి
వాసి గాంచెను నవరసోల్లాసి యగుచు
భాసురములయ్యె మధుమాస వాసరములు

166. తే.గీ పెండ్లినాటి కొమిరె విధమున నొకవింత
పొలువు ఁ గుల్క ప్రకృతి ముచ్చటైన
వధువువోలె తలను వంచెను నునుసిగ్గు
తొంగలింప శోభ చెంగవింప

167. క అత్తరి వార్తాహరుఁడొక
యుత్తరమున్ దెచ్చి మౌనికొసగెను మునియున్
జిత్తము, కుతుకాయత్తత
కెత్తగ పఠియించి మరియు నిట్లు వచించెన్

168. సీ శ్రీరామ లక్ష్మణులార! పల్కెదనొండు
జనకరాజానకేరు సాటికారు
రాజర్షియును స్థితప్రజ్ఞుండు గణ్యుండు
సాధుండు దేవతా రాధనుండు
అతని కూతురు సీత అమల గుణోపేత
భూజాత ప్రఖ్యాత పుణ్య చరిత
ప్రకటించె నిదె స్వయం వరమును జనకుండు
యువరాజు లరుగుచు నుండి రదిగొ!

తే.గీ. లక్ష్మి యెవ్వరి సొమ్మొ! బలంబు కొలది
పందెమొడ్డి వచింపగావచ్చునొక్కొ!
ఈమహోత్సవ మరసి హర్షింపగలము
తరలుదము రండు! పెండ్లి పెద్దలము మనము

169. ఉ. కొండొక కాలమందు నృపకుంజరు డొక్కరుడుండె దేవరా
తుండన యజ్ఞయాగములు దొప్పలు దోరలు సేయు వేలుపుం
బిండులు మెచ్చి యిచ్చిరొక వింటిని దానిని నెక్కువెట్టగా
గండర గండరైన మొనగాండ్రును జాలరదేమి చిత్రమో!

170. ఆ.వె. బంతి చెదటి వింటి బద్ద క్రిందను (జిక్క
సీత వింటి నెడమచేత నెత్తె
ఇందు వలన దాని నెత్తిన వారికే
సీత నిడగ(బ్రతిన సేసె నృపుడు

171. సీ తమ చక్రవర్తి త్వ దర్పంబు (గన్పింప
దేరులపై చనుదేరువారు
తమ దోర్బలంబు మత్తతపెంపు దీపింప
వేదండములనెక్కి వెడలువారు
తమ శుభలక్షణ తతి నిరూపింప నా
జానేయములపైన జనెడివారు
తమ ఖేచరత్వ ప్రదర్శనార్థంబుగా
వ్యోమయానములపై పోవువారు

ఆ.వె. భళిర! దొడ్డ రాచకొలమంత్ర తామర
తంపరగుచు తండ తండములుగ
శీఘ్ర గమనమొప్ప సీతా స్వయంవర
మునకు (జనుచు నుంట (గనగనయ్యె !

172. క చూచి స్వయంవర యాగ
ప్రాచుర్య మయోధ్య కేగవలెనను మునితో
రాచ కుమారులు పలికిరి
వాచా నైపుణ్యమలర (బ్రస్ఫుట ఫణితిన్

173. క మాజనకుండంపిన పని
మీ జన్నము పూర్తియయ్యె మేలో! కీడో!
ఈ జనకుని కడ కేటికి
రాజర్షి! యయోధ్య కంపరాదే మమ్మున్

174. తే.గీ చిఱునగవు పెదవియందున (జిందులాడ
పల్కెనాముని యీరీతి వారితోడ
మంచిదే! మీరు చెప్పిన మాట కూడ
కోరి మిమ్ముల (దోడ్తెచ్చు కొనిన నాడె

175. తే.గీ క్షేమముగ (దెచ్చి నే నొప్పగింతుననుచు
బాసయిచ్చితి మీ పితృపాదులకును
పనిముగిసె నేటితో కద! బాలులార!
కాకతాళీయ మిప్పుడీ కబురువచ్చె

176. ఆ.వె. జనకుడేమొ! యతని ధనువేమొ! యద్దాని
సత్తువేమొ! దానినెత్తుటేమొ!
రాచకొమరులేమొ! ప్రతిభాదులేమియో!
సులువు బరువులేమొ! చూడవలదె?

177. తే.గీ. "ఆజ్ఞ కావలె చింత కాయలకుఁ గాని
గుటకలకు నేల ?" అని చెప్పి కొనుట వినరె ?
ఆ మిథిలకేగి యాధనుర్యాగ మరసి
నేరుగా మీరయోధ్యకుఁ జేరవచ్చు

178. క గురువరుని పల్కులకు సో
దరులిద్దరు వల్లె యనుచు (దలలూపిరి, ము
గ్గురునట రేయిని గడిపిరి
వరువాతను లేచి చనగవచ్చు నటంచున్

179. క వేగకముందే మేల్కొని
మూగురు నెన్నడల ప్రొద్దు పొడిచెడి సరికిన్
రా గలిగిరొక్క యాశ్రమ
భాగమ్మున కంత రామభద్రుం డనియెన్

180. సీ పటకుటీరంబులు బహుళంబు (గన్పించు
ఆశ్రమావాసు లున్నట్లు లేదు
వృక్షంబులెన్నేని విలసిల్లు చున్నవి
పొడసూపదాకు కన్నొడుచుకున్న
పొదరిండ్లు లతికలు పొడగట్టు చున్నవి
లేడిపిల్ల చరించు జాడలేదు
అంతట తీవలే యల్లు కొన్నవి గాని
తిలకింప నొకదారి తెన్నులేదు

తే.గీ. చిలుకలున్నవి చీమంత పలుకబోవు
కోకిలలు గల్గు చిగురాకు కొఱక (బోవుంది
పొడువెట్టిన రీతి (గన్పట్టుచుండె .
గురువరా! తెల్పరే దీని(గూర్చిమాకు

181. తే.గీ ఎవరి యాశ్రమమియ్యది ? యిట్లు చెన్ను
దఱిగి యుండిన కతమేమి ! తాపసులకు
కీడు గావించి మనునె యెవ్వాడుగాని?
చెప్పుడీ? యన గురుడు వచించెనిట్లు.

182. చ ఎఱుగరు మీరు గౌతమ మునీంద్రుని యాశ్రమమిద్ది కారణాం
తరమున నాతడిప్డు విమనస్కత నుండుట జేసి తథ్యమీ
పరిసరముల్ తమంత రసభంగము నెంది చరించు, నిప్పుడే
యరయగవచ్చు దీని పరమార్థయదార్థత మీరు సోదరుల్

183. చ పలికెనొ లేదొ మౌని రఘువర్యుని పాదము క్రింద నేదియో
మిల మిల లాడినట్లు సుతి మెత్తగ సోకినయట్లులైనఁ నా
వలనికిఁ జూడ నంత గనుపట్టె క్షణక్షణ వర్ధమానయౌ
పొలతుకయోర్తు చెక్కడపు పుత్తడి బొమ్మయనంగ నత్తరిన్

184. ఉ వెంటనె రాముడట్టె పయిబెట్టిన పాదము లాగికొంచు వా
ల్గంటి పదమ్ములంటుకొని కాంతను గానక ఊయిగా భ్రమన్
గొంటిని కొంటి నంచు ననుకొందురొ! యేమొకొ మందబుద్ధి నా
వెంటనె యుండి కూడ కనిపెట్టి వచింపవిదేమి లక్ష్మణా!

185. ఆ.వె అనగ రామమూర్తి యంతలో లక్ష్మణ
స్వామి యాపె యంద చందములకు
రిచ్చవడియె చాలమెచ్చెను మదిలోన
బ్రహ్మదేవు శిల్ప వైభవంబు

186. ఆ.వె. కలికి రామపాదములమీద శిరమిడి
పాదములను కడిగి భాష్పవారి
శీర్షమున ధరించె శ్రీయహల్యాదేవి
భక్తురాలు జీవముక్తురాలు

187. క అంతటను, పుష్పవర్షము
కాంతపయిం గురిసె యేమి కలకలమని! భా
స్వంతుని వలె వచ్చె కుటీ
రాంతరమున నుండి యంత నాగౌతముఁడున్

188. క చూచియహల్యా శాప వి
మోచనమా యితడు రామమూర్తియె యౌనా?
చూచితె కౌశిక! నేడు, మ
దాచరిత తపంబు ఫలమునందె మహాత్మా!

189. క అని ముప్పురలోనికి గొని
చని యాసనమిచ్చి రామచంద్రుని పదముల్
తనసతి నీరము వోయగ
తనచేతుల కడిగి, జలము దాల్చిరి తలలన్

190. క అన్నెలత రామపదములు
కన్నుల కద్దుకొని ఊాలు కరిగెడి రీతిన్
కిన్నరులు నాలకింపగ
సన్నుతి గావించె రామచంద్రుని భక్తిన్

191. క విన్నాడవు నామొఱ నీ
వున్నాడవు ప్రాణమిచ్చి యొక జాతికి లె
మ్మన్నాడవు రామా! నీ
కన్నను వేరెవ్వరయ్య ఘనులీ జగతిన్!

192. తే.గీ స్పర్శనమున నొకటి ధర్శనమ్మున రెండు
భాషణమున మూడు పరమపురుష!
ధన్యనై తినేను దశరథాత్మజ! పున
ర్జన్మమిచ్చినావు! రామచంద్ర

193. క పతిమనసును నొప్పించిన
సతియొక సతియౌనె! వట్టి చత్రాయికదా!
గతరూపమె నాకిడి యీ
పతితను కరుణింపు రామభద్రాయనినన్

194. క ఎప్పుడు పాదము సోకెనొ
అప్పుడె నీపాతకంబు హరియించెను నీ
తప్పేమిలేద యుండిన
అప్పను నిన్నంటఁబోడు రాముఁడు సుమ్మీ!

195. క అని కౌశికుండు పల్కిన
విని గౌతమమౌని ధర్మ విదుఁడౌటను, వెం
టనె చేకొనె (దనసతి
అనుపమ సౌందర్య కుల్య యైన యహల్యన్

196. సీ ఎండిన వాగులు నిండు నీరమ్ముతో
జలజలా ప్రవహింప సాగెనంత!
మోళ్ళైన వృక్షముల్ పొదరిండ్లు లతికలు
ఫల పుష్పకిసలయంబుల (దనర్చె
తోక లెత్తియు లేగ దూడలు పర్వున
తల్లులకడ పాలు (ద్రావసాగె,
పురివిప్పి నెమళులు పరవశత్వముతోడ
నాట్యంబొనర్చె నందంబుసింద

తే.గీ కమ్మతావులు విరజిమ్మె గంధవహుడు
కోకిలలు మంగళముపాడె గొంతులెత్తి
ఆ యహల్యయు గౌతముడాశ్రమమున (
గ్రొత్తగా కాపురము పెట్టుకొనిన వేళ

197. క. ఘనులాముని జంపతులున్
ఘనముగ వీడ్కోలు నీయగా నవ్వారల్
చనుచుండిరి మిధిలాపురి
కిని మదిలో సంతసంబు (గ్రేళ్ళురకంగాన్

198. తే.గీ మొదట రాముండు సౌమిత్రి పిదప వెనుక
కౌశికుండును జనుచుంట కనిన వారి
కంత త్రిగుణంబు లీరీతి నాకృతిఁ గొని
నడిచి వెళ్ళుచు నుండె నన్నట్లుఁ దోచె

199. ఆ.వె మునివరేణ్యు నంటి చనుచున్న యువకుల
జంట (జూచి దారివెంట సతులు
చెప్పు కొనుచు నుండ్రి చిత్ర చిత్రంబుగా
పూవు దాప (గలదె ! తావినెందు

200. ఆ.వె కోపదారియైన కుశికాత్మజునితోడ
పడుచులెవరో! కవలవంటివార
లిందొకండు వింటి పందెంబుఁ గెల్చుచో
ఘనుడె యెంతకైన గాధి సుతుడు

201. ఆ.వె మొన్నగాధి సుతుని జన్నంబు రక్షింప
వచ్చిరట యయోధ్య వాసులంట
వీరియందు ఘనత వీసంబులేకున్న
మునికి వీరితోడ (బనియదేమి?

202. ఆ.వె నీలవర్ణు (డొకడు నిజముగా నవదాత
వర్ణుఁడొకఁడు దేవ భావమౌర!
వీరిమోములందు విలసిల్లుచున్నది
ఎవ్వరెవరొ ! యెవ్వరెఱుగఁ గలరు?

203. ఆ.వె. ఆదివిష్ణు వక్షమందున శయనించె
ఆదిలక్ష్మి పెద్దలంద్రు కాదె ?
నాతి సీతలక్ష్మి నారాయణుండీత
డౌనా!యేమొ! యురము హొసుధనరె?

204. ఆ.వె. చెలియచూడు! మితని చిన్నారి పదముల
ముద్రలందు పద్మముద్రలౌర !
ఈతఁడతఁడు గాక నీలాటి వర్చస్వి
నెందుగాని చూచి యందు మొక్కొ!

205.ఆ.వె ఊరుబేరుఁ దెలియ నొప్పునే యితనివి
రామలితని (జూడ రాగమెనయు
చందమామ వంటి చక్కని నెమ్మోము
రామచంద్రు (డనగరాదె యితని?

206. ఆ.వె. భళిర! చందమామ బాసియుండగలేక
కలువ పూవులితని కనులనొదిగి
ఈప్సితార్థమిట్టు లీడేర్చు కొన్నవొ !
చూపులేమి? మోము సొంపదేమి !

207. ఆ.వె వేదవతియనంగ విలసిల్లు ఋషికన్య
ఆదివిష్ణు బెండ్లియాడగోరి
తపము సేయుచుండ దశకంఠు డేతెంచి
పట్టి పట్టె (దన్ను (గట్టుకొనఁగ

208. ఆ.వె లంకలోన (బుట్టి పంకజంబందున
నిన్నుగూల్తు నిద్ది నిశ్చయంబు
అనుచునగ్గి కాపె యాహుతియై పోయె
ఆపె పుట్టె లంక యందునట్లె

209. ఆ.వె రావణుండు ముప్పురావచ్చునని మంద
సమున నునిచి త్రోసె సందరమున
తమ్మి విరిని తేనె త్రావుచు నాబిడ్డ
చేరుకొనియె మిధిల చెంత కంత

210.ఆ.వె కాలవశము కతన కడలి రాయనిచేత
మట్టిఁ గప్పి బడియె మందసంబు
జనకుఁ డొక్కనాఁడు జన్నంబు గావింప
మన్ను నౌర! దున్నుచున్న నంత

211. ఆ.వె సీరమునకు దవిలె జిత్రంబుగానేదొ
జనకుడంత నాగి చాలునంటి
మన్ను (ద్రవ్వ దొరికె మందసం బొక్కటి
తెరచి చూచి యొడలు మరచిపోయె

212. ఆ.వె. సీరమందు దొరికె చిన్నారి కావున
సీతయనెడి పేరు చేతఁ బిల్చి
ఆకె చెలువ మేమొ! సౌకుమార్యంబేమొ!
ఆపె యితని యాపెయగునా! యేమొ !

213.ఆ.వె ఆదిశక్తి సీత ఆదినారాయణుఁ
డైనగాని పెండ్లియాడ గలడె
ఇతని లక్షణంబు వీక్షింప నాతఁడే
యనుచు స్త్రీలు పల్కు నంతలోన

214. ఉ ఫలవృక్షంబులు పంట కాలువలు యూపస్తంభముల్ మౌనులున్
కలనాదంబులు వేదపాఠములు బల్ కాసారముల్ ధేనువుల్
జలజాతాక్షులు, దివ్యహర్మ్యములు వేశ్యావాటికల్ కోవెలల్
వెలయంగా మిధిలాపురంబు పొడ సూపెన్ నేత్ర పర్వంబుగన్

215. మ కరములు సాపి స్వాగతమనువారలు
విచ్చేయుడీ! యనివేడువారు
అర్ఘ్యపాద్యంబులు నాసనంబిడువారు
పుణ్యాత్ములమని యుప్పొంగువారు,
యానంబు సుఖముగా నాయెనా ! యనువారు
అరిమురి సాష్టాంగ మెఱగువారు
ఎన్నాళ్ళకి పుడు వీక్షించితి మనువారు
వివిధ ఫలంబులర్పించువారు

ఆ.వె. మిథిల యెల్ల వారి నిధులు పొంగినయట్లు
నేలయీనినట్లు స్త్రీలు పురుష
లెల్లవారుఁ వచ్చి పెల్లుగాఁ జూచిరి
భళి! త్రిమూర్తులైన వారి నంత!

216. క వచ్చిన ముని వద్దకు ఁ దా
చెచ్చెరజనకుండువచ్చి జేజేలిడి పై
పెచ్చు సపర్యల నెవ్వో
మెచ్చుకొనన్ జేసి పలికె మిథిలా పతియున్

217. క స్వామీ! వీరెవ్వరు! గా
రామునః దోడ్తెచ్చినారు రాకొమరులొకో!
ఏమి! వసంత జయంతులు
భూమికి దిగివచ్చినట్లు మోహము గొల్పున్

218. క సీతా స్వయంవరంబని
నేతల వెట్టితిని గాని నే నెవ్వఁడ ని
ర్ణేతలు సంధాతలు ను
ర్వీతలమున నాకు మీరె విశ్వామిత్రా!

219. క అకట! ధనుర్యాగంబని
ప్రకటించితిగాని పెద్దవానికి నాదౌ
సుకుమారి సీత నిడ నా
సుకృతంబే మనగవచ్చు సూ!యనమునియున్

220. గీ
కలత పడగనేల! గతజల సేతుబం
ధనము గూర్చి యోయి! జనకరాజ!
దైవఘటనమున్న తప్పింపలేరుగా!
నిజముగాను వచ్చు నీదు వాక్కు

221. గీ
తాటక వధించి మారీచు దర్పమణచి
ఆ సుబాహుని జక్కాడి యస్మదీయ
యాగ సంరక్షణము సేసినట్టి వీరి
తెచ్చుకొంటిని తండ్రి నర్థించిమున్ను

222. గీ
కాపురంబన్నచో నయోధ్యాపురంబు
తల్లి కౌసల్య జనకుండు దశరధుండు
రాముఁ డీతఁడు లక్ష్మణస్వామి యతఁడు
సోదరులు వీరు రఘు వంశజులు నృపాల!

223. క
జన్నంబు సల్పి నాడని
విన్నాడను సుతుల కొఱకు వీరే వారా!
అన్నన్న! యెంత పుణ్యుఁడో
మిన్నలు వీరనుచు మరియు మిథిలాపతియున్

224. క
బుగ్గలను పుణికి మిక్కిలి
యగ్గించుచు క్షేమ మడిగి యనెనిట్లని మీ
ముగ్గురును రండు యాగము
దగ్గఱకని కోరి యేగె తనపనిమీదన్

225. గీ
ఉక్కుమిగిలినట్టి యోధానుయోధులు
సభకుఁ దెచ్చినారు శకట మందు!
సభ్యులెల్ల నంత స్తంభించి పోయిరి
యెట్లు ధనువు నొక్కడెత్తుటనుచు !

226. క
కలభములో! సింగములో!
పులులో! సాళ్వములో! శరభములా! యన్నట్టుల్
భళిర! స్వయంవర మండప
మలరెను యువరాజ రాజి నద్భుత మగుచున్

227.ఆ.వె. జనకచక్రవర్తి సభలోని కరుదెంచి
ధనువు చెంత నిల్చి వినయ మెనయ
ఎల్లరాలకింప నిట్లని విజ్ఞప్తి
చేసినాడు కూర్మి చెంగలింప

228. సీ సీతా స్వయంవరా హూత రాజకుమార
వీరులారా ! సుకుమారులార!
స్వాగతంబీ సభా సదుల కందరికిదే!
ఆనందకము మీ యాగమనుము
ధనువిదే యుండె సిద్ధముగాగ మీలోన
నెవ్వరైన రావచ్చు నెత్త వచ్చు
విఱువగావచ్చును విజయంబు వడసిన
వారిని సీత తప్పక వరించు

తే.గీ. పరిణయంబును సల్పెడివాడ నేను
రండు! దయచేసి యీధనుః ఖండనమున
పాల్గొనుడు! నా ప్రతిజ్ఞ కాపాడలెండు!
వీరవరులార! రాజకుమారులార!

229. సీ జనక రాజేంద్రు విజ్ఞప్తిని యాలించి
నవ్వుచు మీసాలు దువ్వువారు,
ఇదియెంతపని? యిట్టి వెన్నాయెనో? యని
లే, భుజాలెగురగా వేయువారు
జనకునకున్ బుద్ధి జాడ్యమా యీధను
ర్యాగ మేమని? హాస్యమాడు వారు
ఆడదిముట్టిన యట్టి ధనుస్సును
ముట్టుటా? యనుచు వాపోవువారు

ఆ.వె చాలు! చాలు ! మనము చనవచ్చు ననువారు
చూచి పోదమనుచు వేచువారు
ఆడలేక మద్దెలోడనునట్లుండె
రాజసుతులలోని రభస చూడ

230. సీ పిటపిటలాడు ఆపేరోలగంబున
నుండెను వేయికి నొక్కరుండె
ఉండిన వేయికి నొకరుండె చూడగా
వచ్చని ముందుకు వచ్చినాడు
వచ్చిన వేయిలో చెచ్చెర నొక్కండె
పేటిక నుం సమీపించినాడు
వే సమీపించిన వేయికి నొక్కండె
శ్రీ కార్ముకము పరీక్షించినాడు

ఆ.వె. చేయివేసి యొకడుఊాయిరాయనె, యయో
మయమటంచు నొకడు బ్రూనుఁబడియె
తలొకరీతి గుంపి తంపీలు పడుచుండ్రి
కాని విల్లు నెత్తు ఘటికుఁడేడి?

231. క వ్రతభంగమాయెనే ! నా
గతియేమని? జనకరాజు కలవరపడు సం
గతినెఱిగి గాధి సూనుఁడు
చతురతమై రామునరసి సైగయొనర్చెన్

232. తే.గీ అంతగురునకు పాదంబులంటి మ్రొక్కి
సభకు నభి వాదనముసేసి జనకరాజు
ధనువు సూపింప వామహస్తమున నెత్తి
వారిపోసెను లాగె కర్ణంబు దాట

233. తే.గీ. ఫెళఫెళ మటంచు విల్లహా! విఱిగిపోయె
గిరగిరాభూమి తిరిగె బొంగరము వోలి
జనక కౌశిక రామలక్ష్మణులు సీత
మునులు దప్పను మూర్ఛలో మునిగెజగము.

234. తే.గీ. నభము నందున దేవ దుందుభులు మ్రోగె
అంత (గురిసెను పూలముత్యాలవాన
లోక కళ్యాణ భాజనా స్తోక మగుచు
మించి రాముఁడు ధనువు ఖండించు నపుడు

235. ఉ. సింగపు (బిల్ల రాఘవుఁడు సేరగ రాఁబరి తోషతోయ ము
ప్పొంగెను, చాపమెత్తగనె బుగ్గల జాలయి పాటె, విల్లు వి
ర్వంగనె వాకలై యురముపై బడి వే ప్రవహిం (జొచ్చె, సీ
తాంగన కయ్యెడన్ భళిరా ! యాపెపురాకృత పుణ్యమెట్టిదో!

236. క. వేదండ గమన సీతయు
గై దండ యొసంగ చెలులు గైకొనిచేతన్
పూదండ రాముమెడనిడి
తాదండము పెట్టె వంగి తనువుప్పొంగన్

237. గీ నభము నందున దేవదుందుభులుమ్రోగె
అంత (గురిసెను పూలముత్యాలవాన
లోక కళ్యాణ భాజనా స్తోకమగుచు
మించి రాముఁడు ధనువు ఖండించునపుడు

238. ఉ సింగపుబిల్ల రాఘవుఁడు సేరగవచ్చిన తోషతోయ షు
ప్పొంగెను, చాపమెత్తగనె బుగ్గల జాలయిపాటె, విల్లు వి
ర్వంగనె వాకవై యురము పై బడి వే ప్రవహింపఁ జొచ్చె, సీ
తాంగన కయ్యెడన్ భళిర! యాపెపురాకృత పుణ్యమెట్టిదో!

239. గీ ఇంతలేదు గాని యంత మహాధన్వు
బంతివోలెనెట్లు పైకినెత్తె
సీతలక్ష్మియైనఁ నీతండు విష్ణువే
యనెడి కలికి పలుకు లతిశయిల్లె

240. క అంగనఁ దోడ్కొని తనదు కు
రంగటకును వచ్చుచున్న రాముని గని జై
మంగళమని దీవననిడి
చెంగులు మునిముడిచి చేయిచేయింగలిపెన్

241. క అంతట దశరధునకు వృ
త్తాంతము దెలుపంగ జనక ధరణీ పతి కా
ర్తాంతి క సచివ పురోహిత
వంతంబగునొక్క రాయబారము పనిచెన్

242. సీ వచ్చిన యారాయబారంబు వారికి
సముచిత సత్కార సరణి నడిపి
పేరోలగమున సీతారామకళ్యాణ
సకల విశేషముల్ ప్రకటపరచి
కోసల రాజ్యంబు వాసులెల్లరకును
పెండ్లికి తరలిరా పిలుపు వెట్టి
వలసిన యట్టి సంబారంబులను సమా
యత్తంబు గావింప నాజ్ఞయిచ్చి

తే.గీ ప్రియసుతుఁడు రామునకు పెండ్లి పెండ్లియనుచు
పొంగిపోయెను దశరథ భూమిజాని
ప్రకృతి సిద్ధంబు పుత్రోత్సవంబుకన్న
తల్లిదండ్రుల కొండు మోదంబుగలదె ?

243. సీ తొలుత విశ్వామిత్రు తోడను బయనించి
నిఖిల మంత్రంబులు నేర్చుకొనుట
శ్రీధనుర్విద్యా విశేషంబు లెల్లను
ఋషినుండి తానాకళించుకొనుట
తాటకి మర్దించి తపసి జన్నముఁ గాచి
మునినాథు మన్ననల్ పొందియుంట
అటనుండి మిథిలకు నరుదెంచి శివువిల్లు
విఱుచుట రాముండు విజయుఁడగుట

తే.గీ ఇల్లు వెడలిన దాదిగా నింత వరకు
సంఘటిల్లిన యట్టి యంశములనెల్ల
పూసగ్రుచ్చిన రీతిగా భూమి పతికి
విన్నవించెను సచివుండు వేయినోళ్ళ

244. ఆ.వె అడుగుచుండు నృపుడు నడిగిన దానినే
వినిన దాని మరల వినుచు నుండు
రాముఁడనిన నెంతప్రాణమో! మోహమో!
సుతుని సాటి యౌనె? యితర శతము

245. క రామునకుఁ బెండ్లియట! శ్రీ
రామునకుంబెండియంట ర్ఘువర రామ
స్వామికిన! పెండ్లియట యని
భూమియు దిక్కులును మారుమ్రోగఁ దొడంగెన్

246. క పండువు సేయగ (జెవులకు
పెండిలి శుభవార్త పురిని వెలదులు తామై
యొండొరుల బిల్చుకొని చను
చుండిరి కనులార (జూడ నుద్వాహంబున్

247. క రావే ! సఖి! రావే సుఖి !
రావే! యలివేణి! వాణి ! రాణీ! రావే !
పోవలె దడయక నదెవిను!
కావలె! భేరీ మృదంగ కాహళ రవముల్

248. క ఇంకా నిద్దురయేనా?
పంకజముఖి కలసివెళ్ళ వలెనంటివి గా ?
బొంకితివా? జంకితివా?
కొంకితివా ? జాప్యమేల ! కోమలిరావే!

249. క రావే! గీర్వాణీ! వే
రావే ! కళ్యాణి! రావె! రాధా! రమణీ !
దేవుని పెండిలి చూడగ
పోవలెనని యనవా! మరచిపోతివె! రాణీ!

250. క జెండాలవిగో! గుజ్జుపు
దండదిగో! రథములవిగో! దంతులునవిగో!
పెండిలివారదిగో! చను
ఛుండిరి వేవేగ రావె ఓ సింగారీ !

251 క బంగారుతల్లి ! యింకా
సింగారంబేన యేమి చిత్రంబమ్మా!
కంగారులేదె! యవిగో!
మంగళ వాద్యములు వందిమాగధ గీతుల్

252. క		పెళ్లిళ్ళకు దీర్ఘములకు
పిల్లలతో భర్తతోడ వెలదుల కెందున్
వెళ్ళుట సరికాదందురు
చెల్లీ! జాగేలరావె! చిలుకల కొలికీ!

253. క		ఇల్లని వాకిలి యనియున్
పిల్లా జెల్లా యటంచు వెంపరలేలా!
కళ్ళారచూడ వచ్చును
వల్లీ! రావమ్మ! పెండ్లి వైభోగంబుల్

254. క		కౌసల్యా నందనునకు
నోసీ! మైథిలికి నేడె యుద్వాహమటే !
చేసిన పుణ్య ఫలంబిది
వాసవి! రావమ్మ! వేగవలదో కొమ్మా!

255. క		ఎప్పుడు సనె! తామిథిలకు ?
నెప్పుడు తావిల్లు విఱిచె ! నెంతటివాడే!
పుష్పంబు పుట్టగానే
గుప్పున నెత్తావి బుగులు కొనదో! చెలిరో!

256. క		తుమ్మెదలు మ్రోగుచున్నవి
కొమ్మల ఁ గోకిలలు పాడుకొనుచున్నవి
పుష్పమ్ములు నవ్వుచునున్నవి
కమ్మని శుభవేళ! యిద్ది! కలికిరో! రావే!

257. క		రావె లతాంగీ! భృంగీ!
రావె! శుభాంగీ! కురంగి! రావె! లవంగీ!
రావె మదంగీ! రంగీ!
ఈవిధముగ బిల్చుకొనుచు నేగిరియింతుల్

258.ఆ.వె	సపరివారుఁడగుచు చనుదెంచు దశరథ
నృపతి నంత జనకు దెదురు పోయి
అర్ఘ్యపాద్య విధుల నర్చించి విడిదికిఁ
దెచ్చె నెల్లవారు మెచ్చుకొనగ

259.ఆ.వె. దశరథేశుఁ డంత దర్శించి గాధేయు
పాదములకు నెఱగి పల్కరించి
కయ్యమనుచు (జెప్పి వియ్యంబు గూర్చిన
విశ్రమిత్ర! యనుచు వినుతిచేసె

260.ఆ.వె. తల్లి దండ్రులకును తాపసోత్తములకు
శ్రీవసిష్ఠునకును శిష్టులకును
చెంగనాలనిడిరి శ్రీరామ లక్ష్మణుల్
వంగి వంగి భక్తి చెంగలింప.

1. ఆవె కౌగిలించు వారు బాగుబాగను వారు
ముద్దులిడెడి వారు మురియువారు
తొడల జేర్చువారు నొడియందు (నిడువారు
పెండ్లి వారిలోని విందులెల్ల

262. క సభమెల్ల పందిరాయెను
విభవంబున భూమియెల్ల వేదిక యయ్యెన్
సభికులు త్రిలోకవాసులు
అభివర్ణింపంగ వాణికైనను తరమే !

263. క ఎక్కడి వారక్కడనే
క్రిక్కిరియగ గూరుచుండ్రి కిక్కురు మనకే
మక్కువ యేమో! రాముని
యొక్క వివాహంబు సూడ నుత్సుకు లగుచున్

264. క పెండిలి దృశ్యంబులు నెం
దుండిన (గన్పట్టుచుండె నురుమంత్రంబుల్
పండువుగా చెవులంబడు
చుండెను మంటప మహాత్మ్య యోజనయేమో!

265. సీ సీతామహాలక్ష్మి చిగురు దోయిలిబట్టి
శ్రీరామచంద్రు దోసిటను (బెట్టి
జనకుఁడిట్లనియె నోయినవంశ కుల సోమ!
శ్రీరామ! నాపుత్రి సీత యీూపె

సౌశీల్యవతి నీదు సహధర్మచారిణి
భూజాత విఖ్యాత పూతచరిత
గ్రహియింపు మీపెను రఘువంశ మభ్యుద్ధ
రించును నీకీర్తి యినుమడించు

ఆ.వె. ఈపె లక్ష్మి విష్ణువే నీవు సాక్షాత్తు
అనుచు నొప్పగించె దనదు పుత్రి
ఔర! కనులనుండి యానంద బాష్పముల్
బిందు వితతి పుడమి చిందుచుండ

266. సీ అంతట జనకుని ఔరస పుత్రిక
నూర్మిళ సౌమిత్రి కొసగినారు
అనుజు కుశధ్వజు నాత్మజ మాండవిన్
భరతున కిచ్చిరి పరిణయమున
శ్రుతకీర్తి మాండవి సోదరి బిమ్మట
శత్రుఘ్ననకుఁ బెండ్లి సల్పినారు
నాలుగు పెండ్లిండ్లు నాలుగు రోజులు
వరుసగా జరిగెను వైభవమున

ఆ.వె కన్నులున్న ఫలము గళ్యాణములఁ గాంచి
సంతసించినారు సకల జనులు
విరులవాన కురిసె కరతాళములు మ్రోగె
వినగ నయ్యె దుందుభి స్వనంబు

267. క చతురంగ బలంబులతో
సుతులును గోడండ్రతోడ చుట్టాలతో ఈ
కుతలం బొడ్డిగిలన్ య
ద్భుతముగ జనుచుండె దశరథుడు తన పురికిన్

268. క ఊరేగుచుఁ బురవీథుల
శ్రీరాముఁడు చనుచునుండ స్త్రీలవ్వానిం
గూరిచి నోరారంగా
ఔరా! భాషించుకొనుట నట విననయ్యెన్

269. క	ఇతఁడే నా! తాటకినిన్
హతముం గావించి మౌని యాగము (గాచెన్
ఇతడేనా! మన సీతా
పతియని గుములౌచు చూడ వచ్చిరి కాంతల్

270. క	ఊాతిని నాతిగ (జేసిన
ఖ్యాతికి నెలవై నయట్టి ఘనుఁ డితఁడే నా !
ఏ తల్లి కడుపు చలవో !
ఈ తనయుని పడసెనని నుతించిరి సుదతుల్

271. క	ఫెళ్ళుమన విల్లు చెవులున్
గళ్ళువడన్ విఱిచినట్టి ఘనుఁడితఁడేనా!
త్రుళ్ళిపడెజగము సీతా
వల్లభుడెడి? యనుచుఁ జూడవచ్చిరి సుదతుల్

272. క	ఇతడే నా కౌసల్యా
సుతుడట! ధీరుండు! వీర శూరండట! అ
ప్రతిహత ప్రతిభాధ్యుండట!
అతివరో! యని చూడవచ్చి రయ్యెడ నింతుల్

273. క	పట్టణములు పల్లెలు బల్
గుట్టలు గట్టులును మరియు గోనల్ కానల్
మెట్టుచు చనుచుండగ ని
ప్పట్టున నొకవింత జరిగె భయదంబగుచున్

274. సీ	కారణంబే లేక కరకలు వర్షించు
చిత్రమే మనుచు యోచించువారు
నక్కలు గూయుచున్నవి పట్ట పగటనే
హేతువే మని తల్లడిల్లువారు
కడలతో భూమియుం గపించుచున్నది
ఏమొకోయని దద్దరిల్లువారు
నిప్పుకల్ గురియు చుండినవిహ యంబులు
శ్వాస లందేమని వగచువారు

గీ దారితప్పుచుండె దంతావళంబులు
అదరిబెదరుచుండె హరిచయంబు
వీరభటులెె చాల బెంబేలు పడుచుండ్రి
స్త్రీలు శిశు జనాళి చెప్పనేల ?

275. క రాణులు రాజును బిడ్డల
ప్రాణంబుల కెట్టి ముప్పు రాకుండ తను
త్రాణ శిరత్రాణము లిడి
పాణులతో వారిఁ బొదివి పట్టిరి భళిరా!

276. సీ అంతలోన విచిత్ర మల్లంత దూరాన
గ్రుడ్లను నిప్పులుగురియువాఁడు
పీన వక్షము వాఁడు భీతావహమువాడు
రెండవరుద్రుఁడై యుండువాఁడు
ఒక పాదమున నేల యొక పాదమున నింగి
త్రొక్కగా జాలిన ధూర్వహుండు
కాలుని నైన నను గదియగా గలవాఁడు
వీరాధి వీరుఁడై వెలయువాఁడు

ఆ.వె. తరువు వంటి తనువు ధరణీ ధరమువంటి
ధనువుగల్గి పరశు ధారియగుచు
భళిర! యొక్కమూర్తి ప్రత్యక్షమాయెను
చూచినట్టివారు సొమ్మసిల్ల

277. ఆ.వె నృపులు వీరభటులు నిర్విణ్ణులై నారు
కన్నులప్పగించి గాంచుచుండ్రి
ఏమి దిక్కటంచు! నెవరికి వారలే
ఘనదురంత చింత మునిగినారు

278. తే.గీ అమ్మహామూర్తి యందరు నాలకింప
పండ్లు పటపట గీటుచుఁ బలికెనిట్లు
పరశురాముఁడు వీడిలఁ బ్రతికియుండ
రాముండట! గీముడట! యేడిరా! యతండు

279. ఆ.వె చీకిపోయినట్టి శివువిల్లు ఛెండాడి
గొప్పగొప్పలేవొ చెప్పంగొనుచు
ప్రాపు వడయు పొంటె నా పేరునిడుకొనె
ఎంతసాహసంబొ? యెడివాఁడు?

280. క ఆ మాటలువిని దశరథ
భూమీశుఁడు గ్రుంగిపోయె ముప్పగు ననుచున్
ఆమీద వసిష్ఠుడు దా
నీమాడ్కి వచించె దశరథేశ్వరుతోడన్

281. క భయపడ నేటికి రాజా!
నయమగునీ వ్యాధి యొక్క నారాయణుచే
ప్రియతమ రాముఁడె యాతఁడు
జయమగు (గనుమన్న రామచంద్రుండంతన్

282. క బండిదిగి జామదగ్నికి
దండంబిడి వినయభక్తి తాత్పర్యంబుల్
మెండుకొన నిట్లు పలికెను
పెండిలి వారెల్లవారు వినుచుండం

283. సీ బ్రాహ్మణోత్తము లీరు రాచ బిడ్డను నేను
మాన్యులు మీరు సామాన్యుఁడేను
మునివంశజాలు మీర లిన వంశజుడ నేను
పెద్దలు మీరలు పిన్న నేను
పరశురాముఁడు మీరు వట్టి రాముఁడ నేను
రాముండు మీరలు గీముడేను
బలుతపోబలు లీరు బాలకుండనునేను
సర్వజ్ఞులరు మీరు జడుడనేను

ఆ.వె. నాకలోకమేడ? నక్కేడ? నోస్వామి!
సమరమునకు నేను (జాల (గలనె!
శాంతి బొంది నన్ను క్షమియింపుఁడని వేడ
మౌనిపల్కెనిట్లు మండి పడుచు

284. ఆ.వె బాపనయ్యననుచు బరిహాసమాడుటో ?
నక్కవినయమేమి? మ్రొక్కులేమి ?
చంకదుడ్డువెట్టి శరణార్థిననుటెగా ?
వలదు వలదు వ్యర్థ భాషణములు

285. క శివ ధనువే విఱువగ? వై
ష్ణవ ధనువిది దీనినోర్వజాలిన నినునే
భవుడని! వారిజభవమా
ధవులో! యనియెంచి నీపదంబులఁ బడుదున్

286. క ఇమ్మని యెను రాముఁడు సే
కొమ్మని యెనుమౌని! యందుకొనెనో లేదో!
గమ్మత్తు జరిగెనొక్కటి
ఇమ్మేదిని యందు నెవ్వరెరుగని రీతిన్

287. ఆ.వె పరశు రాములోని వైష్ణవ తేజంబు
భళిర! ధనువు నుండి బయలు వెడలి
జ్వలితమగుచు రామచంద్రుతిలోఁజొచ్చె
చూచుచున్నవారి మైచెమర్ప

288. ఆ.వె అంతజామదగ్ని యంబువాహిని నుండి
పృధ్విఁబడిన చేప పిల్లవోలె
నిల్చిపోయెనట్లె నిశ్చేష్టుఁడయిపోయి
వాడెతోటకకూర కాడవోలె

289. ఆ.వె. అంతపరశురాము డభివాదనము సేసి
శిరము వంచి చాల సిగ్గుతోఁడ
గతము మరచియిట్లు స్తుతియించె శ్రీరాము
భక్తియుక్తి శక్తి పరిమళింప

290. సీ మాయచేత జగాలు చేయుచుండు నెవండు ?
మాయకతీతుఁడై మసలు నెవఁడు ?
ప్రకృతి యేతానౌచు వర్తించు నెవ్వండు ?
భిన్నుఁడై దీనికి వెలయుఁనెవడు ?
సృష్టించి పెంచిలయించు చుండు నెవండు ?

ఫలితమంటని యట్టి వాడెవండు ?
వైకుంఠుడనుచును భ్రమపెట్టు నెవ్వండు ?
సర్వంబు నందుండఁ జాలు నెవఁడు ?

తే.గీ ఏమి తెలయని వానిగా నెవ్వడుండు ?
తాన సర్వజ్ఞుఁడౌచునుఁ దనరునెవఁడు ?
అట్టిపరమాత్మ! యాదిమధ్యాంతహీన!
సకల కళ్యాణ గుణ! రామచంద్ర శరణు!

291. చ శివుఁడెఱుగంగలేడు ప్రవచింపగలేరిదమిద్ధమంచు వా
సవుఁడును బ్రహ్మయున్ దేవియఁజాలవు ప్రాజదువు రవంతయున్
ప్రవిమల మౌతపోధనులు వారలు గూడ నశక్యమంద్రు, నీ
దవు మహనీయతందెవియు దాశరధీ! శరణంబు వేడెదన్

292. ఆ.వె పుడమిగెల్చినాడ ముయ్యేడు మార్లని
గర్వపడితి బుద్ధి గడ్డిఁ దినియె
ననుక్షమింపు మనుచు ననుమతిఁ గైకొని
అరిగె తామహేంద్ర గిరికి మౌని

293.ఆ.వె. అంబు నిధులు రేగి యల్లకల్లోలంబు
చేసిచేసి శాంతి చెందినట్లు
మౌని వర్య నిష్క్రమణముతో నెల్లెడ
చల్లనౌచు శాంతి వెల్లివిరిసె

294. తే.గీ తల్లిదండ్రులు రాము ముద్దాడి నారు
కౌగిలించిరి సోదరుల్ మూగురంత
వినుతిచేసిరి యితరులు వేయినోళ్ళ
విస్మయాత్మక శ్రీరామ విజయమునకు

295. క ఊపిరి పీల్చెను దశరధ
భూపతి రాణులకు ప్రాణములు సేరుకొనెన్
ఆపద తప్పిన దని నా
నా పరివారంబు పొంగి నాట్యము సేసెన్

296. క కొడుకులతో కోడండ్రతొ
పడతులతో బంధుమిత్ర పరివారముతో
ఒడయడయోధ్యకుఁ జేరియుఁ
గడు సుఖముగఁ గడుపుచుండె గాలంబంతన్

బాలకాండ సంపూర్ణము.

సూర్యరామాయణము

అయోధ్య కాండ

సూర్య రామాయణము

అయోధ్యకాండ

1. క॥ శ్రీరామా ! నీదయచే
పూరింతు న యోధ్యకాండ మునువలె నాపై
సారింపుము నీదు దయా
సారకటాక్షంబు రామచంద్ర నరేంద్రా!

2. క॥ కొడుకులు కోడండ్రును దన
యడుగులకున్ మడుగులొగ్గి యారాధింపన్
ఒడయడు నిత్యోత్సుకుఁడై
తడబడగా సిరులు మెలగు దశరథుఁడపురా!

3. ఆ.వె నాల్గు దిక్కులనఁగ నాల్గు సంద్రములన
మేటి తొంటి నాల్గు మినుకులనఁగ
ఘనవిశాలదృష్టి గాంభీర్యమునఁ బల్క
నేర్పునందు సుతులు నిపుణులైరి.

4. క కాలమున నంకురించును
కాలంబున మొగ్గ దొడుగు గలకలలాడున్
కాలమున సోలు తూలును
కాలమునకులోనుఁగాని ఘనులుం గలరే!

5. సీ॥ తలమున్క కీరితి తానమాడినరీతి
భూపతి తలముగ్గు బుట్టయయ్యె!
భూ భారమును మోసి మోసి డస్సె ననంగ
విలుబద్దవలె వంగె వెన్ను పూస,
షడ్వర్గ ధనముల సంచి శూన్యంబైన
పోలిక చర్మంబు ముడుతలుపడె!
ఆందోళనంబేదొ యలముకొన్నట్టుల
వడ వడ మేనెల్ల వణకసాగె

తే.గీ. అన్య సాహాయ్య మవసరమనెడి రీతి
బొమముడిని చేయి విడుకొని ముందు | జూచు
రాజ్య భోగంబులందు విరక్తిఁ జెంది
భావికర్తవ్యముం గూర్చి పలువరించు

6. సీ॥ రిక్కలం చంద్రుని రీతిని రాముండు
నందమ్ము నందున నతిశయిల్లె,
సకల విద్యలయందుఁ జతురత్వముంగాంచె
పిన్న పెద్దలయందుఁ బేరునందె
గర్వంబెఱుంగడు పూర్వ భాషణుఁడౌను
నలుగురురకును దల నాల్గ యయ్యె
పరితప్తుఁడౌచుండుఁ బరుల బాధలు సూచి
స్వసుఖంబుగా నెంచుఁ బరుల సుఖము

తే.గీ. పలుకులమృతంబు, ప్రేమంబు దొలుకు మనసు,
ప్రాణమే యెల్లరకును శ్రీరాముఁడనిన
ప్రజల హృదయాలు నోళ్ళు శ్రీరామమయము
పదియు నారేండ్లు రాముని ప్రాయమిపుడు

7. క చతురుఁడు జ్యేష్ఠుఁడు ప్రజలకు
హితవై నటు వంటి వాఁడు నెల్ల విధాలన్
ప్రతిభాఢ్యుఁడనుచు దశరధ
పతియెంచెను రామునకునుఁ బట్టముఁ గట్టన్

8. ఉ అంతట నొక్కచో దశరధావని పాలుఁడు గొల్వుదీరి, సా
మంతులు దండ నాధులును మంత్రి పురోహిత పౌరముఖ్య, కా
ర్తాంతి కులాదిగా గొలువ తత్సభ యందున నిల్చి కన్నులన్
దొంతరలై ముదశ్రువులు దొర్లగ నిట్టని పల్కెనమ్ముఁడై

9. ఆ.వె సభ్యులార మీకు సంతోష కరమైన
ముఖ్య విషయమొకటి ముచ్చటింతుఁ
గాన వినుఁడటంచుఁ గద్గద కంఠుఁడై
ప్రియము నయము వెలయ వినెచెనిట్లు

తాత తండ్రులిడిన ధర్మ పథంబునుఁ
బట్టి నడపినాడ పాలనంబు
తాము నూపినట్టి ప్రేమకు నే కృత
జ్ఞుండ మిమ్ము వీడి యుండ జాల

అరువది వేలేడులునే
పరిపాలన సల్పినాడ బహు సౌఖ్యములన్
గఱచితి నిహమునఁ గానీ
పరమును గమనించి చేయవలసిన వుండెన్

జరభరము మ్రింగెఁ దనువును
త్వరితగతిన్ సల్పుమంద్రు ధర్మంబును నా
చిరజీవి రామచంద్రుని
తరువాత నృపాలు సేయఁ దలపు ఘటిల్లెన్

మీ కెల్ల ప్రేమపాత్రుఁడు
నాకు బహిః ప్రాణమైన నందనుఁడదియుం
గాకాతని సుగుణంబులు
మీకే నా కన్నఁ దెలియు మిక్కిలి కాగన్

అప్పలార! డెంద మారాట పడుచుండెఁ
నెప్పుడో ముహూర్త మిద్ది యేల?
ప్రార్థివుఁడు వచించె పట్టాభిషేకంబు
తిరుగులేదు రేపె జరుగు ననుచు.

గంతువిడిరి ప్రజలు గంతంబులా మ్రోగె
జయము! జయమటంచు! సంభ్రమట్లు
రాజు రామునకును రాజ్ఞి సీతమ్మకు
విజయమస్తు టంచు విబుధులనఁగ

వృద్ధరాజు కిచ్చు వీడ్కోలు ఖేదంబు
దాశరథికి స్వాగతంబు ముదము
జనుల కనుల నశ్రు కణముల్తె వర్షించె
మోము మనసు తెలుపు ముకురము గద!

17 సీ॥ పద్మరాగంబులు బస్తాలఁ దోలించి
సవదరించిరి మణిస్తంభములను
పుష్యరాగంబులు పుట్లాది తెప్పించి
కల్పించి రెల్లెడ గలువడములు
కురువింద మణులును దోతాలఁ దెప్పించి
కై సేసి నారలు కంబళములు
పచ్చలు నూర్లాది బండ్లనుఁ దోలించి
కూరిచి నారలు తోరణములు

తే.గీ జాను జవ్వాజి కలయంపిఁ జల్లినారు,
ముత్తెములు పిండిగా జేసి ముగ్గులిడిరి
మయుని ఘన శిల్ప రచనకు మచ్చు తునక
యనగ నొప్పారె నా యయోధ్యా పురంబు

18. ఆ.వె భళిర! రామచంద్ర పట్టాభిషేక, సం
బరము సూచునట్టి భాగ్యమునకు
వేయికనుల తోడ వీక్షించె జగమెల్ల
నాటి వారి కెవరు సాటి ! యనగ

19. ఆ.వె. ఎపుడుఁ దెల్లవాఱు! నే నాడు గాంతుము !
పట్ట భద్రు రామ భద్రు ననుచు,
స్వప్నములనుఁ గాంచె సకల సామ్రాజ్యంబు
భళ్ళుమనుచు నంత దెల్లవాఱె

20. ఆ.వె వచ్చె! వచ్చె! నేడె పట్టాభిషేకంబుఁ
గాంతు మనుచు మంచి కనులటంచుఁ
బౌలతు లెల్లఁగూడి మోమెల్లఁ గనులుగా
పొంగిపోవు చుండ్రి నింగి ముట్ట

21. ఆ.వె. బ్రహ్మ తేజ ముట్టి పడుచున్న విప్రుండు
బ్రహ్మవిద్య కతఁడు రత్నపేటి
కారణాంతరమునఁ గోరి పురోహిత
వృత్తి నంటియున్న పెద్ద తబిసి

22 ఆ.వె శ్రీ వసిష్ఠమౌని వెచ్చెర విచ్చేసె
వారి గౌరవించె పార్థివుండు
దీవనలనుఁ బొందె దేవేరులుం దాను
వృద్ధరాజు చూపె వెల్తి భక్తి

23. ఆ.వె ఛత్ర చామరములు స్వర్ణంపు కలశముల్
ధ్వజము గాంగజలము, భద్రదంతి
ఫలము లితరమైన వస్తు సామాగ్రితో
ఇంద్ర నగర మనఁగఁ నింపుఁ గుల్కె

24. సీ ఉపవాసముండిరి యువరాజ జంపతి
వట్టినేలను శేయి పండుకొనిరి,
ప్రొద్దు కన్నను మున్నె నిద్దుర లేచిరి
స్నానాది కృత్యముల్ సల్పినారు
కలధౌత వస్త్రముల్ గట్టు కొన్నారలు
వేదికనుం సమీపించినారు,
వచ్చి వసిష్ఠుల వారు పీఠము నెక్కి
స్వస్తి వాచకముల జదువుచుండి

తే.గీ రోలగంబెల్ల జనవార్ధి యోయనంగ !
నచ్చెరువుఁ గొల్పుచుండె నయ్యవసరమున
రెండు ఘటికలు మాత్రమే యుండె నింక
రామ పట్టాభిషేక ప్రారంభమునకు

25. క చెలికత్తె కలదు కైకకు
తెలివైనది కలది దూర దృష్టియుఁగడు, మే
నులు రెండుగాని ప్రాణా
నిల మొక్కటె వీడఁ బోరు నిముసంబేనిన్

26. క పట్టాభిషేక లగ్నము
పెట్టుట విని పుట్టి మునక పెట్టిన యట్టుల్
కట్టా! యయ్యది పనిగొని
యిట్టని చెవినిల్లు గట్టి యెంతయుఁ బోరెన్

27. క అమ్మా! కైకమ్మా! లే
వమ్మా! నిద్దురకు సమయమా యిదిః యీ లో
కమ్మే మయిపోయినఁ బో
నిమ్మకు నీరెత్తినట్లు నిద్రింతువుగా!

28. ఆ.వె నిన్ను గానియట్లు నిదురించు చుంటివా?
చిచ్చు నేమఱించి పిచ్చి తల్లి!
కనులు దెఱచి చూడు కైకమ్మ! నినుఁ జూడ
జాలి పొడము మనసు సంచలించు

29. ఆ.వె వహ్వ! రామునకును పట్టాభిషేకంబు
నెఱప దశరథుండుఁ నిశ్చయించె
చీమ కుట్టినట్లుఁ జింతింప విదియేమి?
యెట్లు దీనికై సహింతు వమ్మ!

30. ఆ.వె అనుచు దాసి యనిన నంతటఁ గైకేయి
సంబరమున నొడలు జలదరింప
బాగు! బాగు! రామ పట్టాభిషేకమా!
యెంత మంచి మాట! యేను వింటి ?

31. ఆ.వె రమ్మ! రమ్మ! మంధరా! యంచుఁ బిల్చుచు
నఱుత నుండి తీసి హార మొకటి
గ్రీవ మందు వేయబోవగా మంధర
వెకిలి నవ్వు నవ్వి వినిచె నిట్లు

32. క హారము కాదమ్మా! వ్యవ
హారము, నీ వెఱుగవైతి! యన్నెము పున్నెం
బేరీతి బ్రతికెదమ్మా!
నారీమణి తెలియవైతి? నా హృదయంబున్

33. తే.గీ అనుచు మంధర వాపోవ ననియె గైక
యేమి యపరాధ మొనరించె రామచంద్రు ?
డింతగా నింతలో భేదమేల కల్గె?
రాముఁడన్నను నాకన్న ప్రేమ నీకు!

34. తే.గీ జ్యేష్ఠుడేకద! పట్టాభిషేకమునకు
నర్హుడందురు? వచ్చిన యాపదేమి?
తెలియకయ యడుగుచుంటిని తెలుపుమన్న
నంత మంధర వినిచె కైకమ్మ కిట్లు !

35. సీ రాముండు పట్టాభి రాముడైనచొ రాజ
మాతగా కౌసల్య ఖ్యాతిఁ గాంచు,
రాజమాతగ నాపె రాజిల్ల పెద్ద దా
సిగ నింక నిన్నాపె స్వీకరించు,
నీవు దా సీత్వాన నెగడిన భరతుండు
దాసీ సుతుండని వాసిఁ గాంచు
నే నన దాసినె యేనాడు నిక నుండి
చిన్నదాసిగను పిల్చెదరు నన్ను

తే.గీ. కనులుఁ దెఱువుమి యిప్పుడైన కైక తల్లి!
నీదు పొరపాటు వలనను నీ సుతుండు
భరతుఁడే కాదు తరతరాల్ వారుఁ గూడ
గోడుఁ గుడుతురు నిను తిట్టు కొనెద రమ్మ!

36. తే.గీ చేతికిని యంది వచ్చిన సిరిని నీవు
కాలితో ద్రోయు చున్నావు కైక తల్లి!
కీలెఱిగి వాత పెట్టుట మేలుగాన
శ్రమపడుచు నుంటి నీ మీది జాలికతన

37. తే.గీ కందకే లేనిదురద శాకమున కేల ?
క్రొవ్వి నోరిట్లు నేను వా కొంటిఁ గాని
పున్నె ముండును నను బయల్ పొక్క నీయ
కనుచు మంధర విసవిసా చనుచు నుండ

38. ఆ.వె వెంట నంటి కైక జంటీగ వలె దాని
యంసకంబు చిబుక మంటి తెచ్చి
దూర దృష్టిలేని దొరసానిపై నీకు
నలుక తగునె? యనుచు ననద యగుచు

39. ఆ.వె. కాదు కూడ దనక కర్తవ్యము వచింపు
మర్థమయ్యె నిప్పు డంత రాత్మ
పిల్ల తప్పు సేయ తల్లి కోపించునా ?
యనుచు కైక వేడ నది వచించె

40. క పెండిలికి ముందు నీ పు
త్రుండే రాజగునటంచు రూఢిగ నని యి
ట్లుండుండి మాట మీఱుట
పుండునఁ గారంబు సల్లు పోలిక కాదే?

41. ఉ ఏ దెటులైన నీ దయిన యీప్సితమున్ నెఱవేర్చుటొక్కటే
నాదు మతంబు సౌఖ్యముల నాడు సమాశ్రితులౌచుఁ గష్టముల్
మీదకు వచ్చు వేళ విదళించుక పోదురు వారిరీతి నే
కాదు గదమ్మ! నీకు నుపకారము సేయుటకే తలంచెదన్

42. చ దురమున శంబరాసురు నెదుర్కొని నప్పుడు నీదు సేతకున్
మురిసిన రాజు రెండు వరముల్ గరుణించుట విస్మరించితే ?
తరుణిరో! వాని నిత్తరిని తప్పక వేడుము మాట తప్పినన్
పరము నిహమ్ము మెత్తురె? నృపాలుడు నీయెడ రక్తుడే కదా!

43. క ఆడిన మాటనుఁ దప్పిన
వాడొక పురుషుండె? జనుఁడె? ప్రభుఁడే? వేల్పే?
యీడను సంశయమేటికి?
నేడే నీ వరము లడుగు నిపుణత మెఱయన్

44. క గోడకు జెవులుండును ఓ
చేడియ! రమ్మనుచు నేదొ చెవిలో నూదెన్
వాడిన పద్మము విరిసిన
పోడిమి కైకమ్మ మోము ముచ్చట గొల్పెన్

45. ఆ.వె ప్రభువు వచ్చు జూడ పసికట్టి మంధర
మాటు మణగె నొక్క మాఱు మూల
నాపైకైక చొచ్చెఁ గోపగృహంబులోఁ
నేమి జరుగ గలదొ యెవరి కెఱుక ?

46. ఆ.వె కారణంబదేమొ ? కైకమ్మ రాలేదు
రాజ్యమెల్ల నచట వ్రాలి యుండె
దీనుఁడగుచు రాజు తిలకించి తిలకించి
కైక వచ్చు జాడ కాన బడమి

47. ఆ.వె అకట! దశరథుండె యరదంబుఁ దోలించి
కైక కొఱకుఁ దానె కదలివెళ్ళె
వచ్చునొక్కొ కైక ? చిచ్చేమి పెట్టునో ?
యనుచు నంత నంత వినఁగ నయ్యె

48. ఆ.వె గడపలోన నడుగు నిడినాడు భూజాని
పలకరించు నట్టి వారె లేరు !
సద్దు మణగి యుండె నిద్దురలో నున్న
పసి నిసుంగువోలె భవనమౌర!

49. తే.గీ అందు నొక మూల కోప గృహంబు నందు
పడగ వలెనున్న జడకట్టు జడలువిప్పి
పుట్ట వలెనున్న గది నుండి బుసలుఁ గొట్టు
కాల సర్పంబు నా కైక కాన బడియె.

50. తే.గీ పూలు గాజులు భరణముల్ మున్ను కాగ
వస్తు తతియెల్ల చిందర వందరగను
చిమ్మ బడియుండెఁ గుండెలు చెదరిపోయె
కాంచి నంతన మరియు నిర్ఘాంత పోయె

51. సీ నరపతి వికల మనస్కుఁడై నిట్టూర్చి
సతి కబి ముఖుఁ డౌచు జతికిల పడి
వీవన చేకొని విసరుచుఁ బ్రియురాల ?
కారణమేమి? యిక్కరణి నుండ
నెవరైన నపరాధ మేదైన ఁ జేసిరా ?
కోరికలున్నవా? కోరుకొనుమ ?
శ్రీరామ పట్టాభిషేకముఁ గద నేడు
తడయగా నేటి కీ పడక యేమి ?

తే.గీ కాల హరణంబు సేయుట కాదు కాదు !
ఉన్న దున్నట్లు వచియింపు మువిదమిన్న ?
చేయఁ గలవాఁడ నెయ్యది చేయుమన్న
దాచ నేటికి? నీకు సంకోచమేల ?

52. సీ. అంతటఁ గైకమ్మ హర్షంబు నన్ లేచి
విడివడ్డ వేనలి ముడిని వైచి
ముడుతలు పడినట్టి పుట్టంబు సవరించి
ఫాల ఘర్మాంబువుల్ వ్రేలమీటి
పైట కొంగునను కన్నీటి బిందువు లొత్తి
పార్థివు పదములు పట్టి మ్రొక్కి
పార్శ్వంబునన్ నిల్చి పల్కె నిట్లనికైక
ప్రాణేశ ! మీరలు పల్కినట్లు

తే.గీ రెండు కోరికలుండి నా హృదయ మందు
నింత కాలంబు నుండి వేధించు చుండె
అడుగుటా ? మానుటా ? యని యడుగలేక
నేను కుములుచు నుంటి నాలోన నేను

53. క అడిగెదను గాని యడిగిన
నిడెదరొ ? యుడిగెదరొ ? నిశ్చయింపుడు దొర్తిన్
అడిగిన పిమ్మటఁ నుడిగిన
మడియుట నిక్కంబటన్న క్ష్మా పతి యనియెన్

54. తే.గీ ఎఱుగవా? నన్ను సందియ మేల కల్గె ?
పలికి బొంకుదు రొక్కొ యిక్ష్వాకులన్న
శీఘ్రముగ గోరు కాలంబు సేరువాయె!
నిందుముఖి! యని భూపతి తొందరింప

55. తేగీ ఆపె యిట్లనె, ప్రాణేశ! యైన వినుఁడు
ప్రథమమున పదియు నాల్గేండ్లు రామభద్రు
నడవికినిఁ బంపగావలె దడయకుండ
భరతునకుఁ బట్టమున్ గట్ట వలయుఁ బిదప

56. తే.గీ శంబరాసుర సంగ్రామ సమయ మందు
నాదు యుక్తికి మెచ్చి యా నాడు మీరు
వరము లిడితిరి సమయంబు వచ్చె నిపుడు
అనిన గైకమ్మ పలుకుల నాలకించి

57. తే.గీ ఓసి రక్కసి! ఓబైసి! ఓపిసాళి !
యెట్లు మనసొప్పె! బలుక నోరెట్లు వచ్చె!
రామ! రామా! యటంచును భూమి విభుఁడు
మొదలు - నరికిన తరువునా బుడమిఁబడియె

58. ఆ.వె కారణంబు లేదు కైకమ్మ రాలేదు
దర్శనంబు లేదు దశరథుండు
వట్టిదగునొ యేమొ! పట్టాభిషేకంబు
ఓలగమునఁ బొక్కుచుండి రచట

59. ఆ.వె కైకయనిన వట్టి గయ్యాళి గడసరి
యెందుకైన తగిన యింతి యాపె
వచ్చు వేళ దాటె చిచ్చేమి పెట్టెనో ?
అనెడి కల కలంబు లతిశయిల్లె

60. ఆ.వె రాముఁడనినఁ జాల ప్రేమంబు గైకకు
విడిచి యుండదెట్టి వేళ నైన
నట్టి యాపె లేక పట్టాభిషేకమా?
యనుచుఁ గొంత మంది గొణుకు చుండ్రి

61. ఆ.వె ముజ్జగాల వారు మున్నె విచ్చేసిరి
యబ్బు రంపు వాహనాళి పైన
దశరథునకు మాట దక్కునో దక్కదో!
అనెడి కల కలంబు లతిశయిల్లె

62. ఆ.వె మనదు కనులు గూడ మంచివి కావలె
భంగ పడకఁ జూచు భాగ్యమబ్బ
ననుచు నోలగమున నారాట పడు చుండ్రి
రాముడనిన నింత రక్తియేమొ ?

63. ఆ.వె జాము కన్న మించె సమయంబు గటకటా!
దార కొఱకు నేగి దశరధుండు
ఒక్కరేని చెప్ప కున్నారు విషయంబు
ననుచుఁ గుములు చుంట గనగనయ్యె !

64. ఆ.వె దేవతాళి కాదు దిక్పాలకులుఁ గూడ
చూడ వచ్చి నార లాడ నాడ
మారు వేషములతో మణగియున్నారని
వింతలెన్నొ! యెన్నొ! వినఁగ నయ్యె !

65. ఆ.వె తండ్రి యేగిచాల తడవయ్యె రాలేదు
నిఖిల కార్యములును నిలిచి పోయె
నేమి పాలు వోక రాముండు పయనించె
కైక గేహమునకుఁ గాలి నడను

66. ఆ.వె తలలు వంచినారు దౌవారి కులు నిల్చి
దాసి వాండ్రు పెడకుఁ దప్పుకొనిరి
కన్ను బొడుచు కొనిన గనరాదు భట కోటి
దాశరథియుఁ జాలఁ దల్లడిల్లె !

67. ఆ.వె బిక్కు బిక్కు మనుచు దిక్కులం గాంచుచు
మొగము వంచి యూర్పు బిగియఁ బట్టి
నడచు చుండె రాముఁడడుగులో నడుగిడి
కక్ష్య లెల్లఁ దాటె కష్టముగను

68. ఆ.వె కాలువెట్టి నాడు కైకమ్మ గడపలో
కటికి నేలపైనఁ గట్టెపోలె
పండియున్న ముసలి పండునుఁ గనుగొని
తండ్రి గారటంచుఁ దగ్గఱించె

69. ఆ.వె కాళ్ళపైనఁ బడియె వ్రాళ్ళెల్ల నిమిరెను
కనులలోకి చూచెఁ గన్ను వెట్టి
పెదవు లాడుచుండె వీనిడియాలించె
రామ శబ్దమౌర! రాజు నోట

70. క	నేనే రాముఁడ లెమ్మా !
నానా నినుఁ జూడ వచ్చి నాడనుఁ జుమ్మీ!
నానా ననుఁ జూడుము? నీ
దీనస్థితి కేమి కతము? దెల్పుము దండ్రీ !

71. ఆ.వె	పిలిచి పిలిచి చాల వేసారి పోయెను
తలచి తలచి చాల తల్లడిల్లె
కడకుఁ గనులు విప్పి క్ష్మాపతి రాముని
కౌగిలించి యిట్లుఁ గలవరించె

72. క	అదె! ముని కొమరుఁడు హా! వా
రదె ముని దంపతు లటంచు నధిపుడు భయమున్
గదురగ శయ్యం బడె క
న్నెదుటను గన్పించు వారలెవరో! యేమో!

73. ఆ.వె	నంగనాచి వోలె చెంగట నిలుచుండి
కనుల నొప్పగించి కాంచుచున్న
సవతి తల్లి తోడ జానకీ నాథుండు
వినయ భరితుఁ డగుచు ననియెనిట్లు

74. క	అమ్మా! చెప్ప గదమ్మా !
యిమ్మెయిఁ బడియుండఁ దండ్రి హేతువదేమో!
కమ్మని పాలను విషమున్
జిమ్మిన వారెవ్వరమ్మ! చెప్పగదమ్మా!

75. క	ఏనన నీవన నెంతో
ప్రాణముఁ గద! పిల్చుచున్న బల్కడిదేలా ?
యీ నాయెడ నేదైనను ఁ
గాని దోసంగున్నఁ జెప్పగదవే తల్లీ!

76. క	చెంతనె యుంటివి కద! యొ
క్కింతేనియు నీకుఁ దెలియ కెట్లుండును? నే
నెంతటి త్యాగంబైనను
నింతిరొ ! కావింతు తండ్రి హితవొనరింపన్

77. క	అనిఁతన వరవృత్తాంతము
విని యు శ్రీరామ! నిన్ను విపినమ్మునకు
న్న నుపగ నోరాడక నీ
ముని వృత్తి వహించె నన్న బుత్రుండనియెన్

78. ఆ.వె	అమ్మ! తండ్రి గారి నడుగంగ నేటికి ?
యింత మాత్ర వరము లేనుఁ గలుగ
ననుచుఁ దండ్రి చరణమంటి కన్నుల కద్ది
కైక వద్ద సెలవు స్వీకరించి

79. ఆ.వె	కన్న తండ్రి దుఃఖ కంధిని యోలాడ
బొమ్మయయ్యె రామమూర్తి యకట !
తానుఁ దొలగ కున్న ఁ దండ్రికి యీ బాధ
తగ్గదనుచు నదియు లగ్గ టంచు

80. ఆ.వె	పుత్ర మోహ వివశమున రాజు విలపింప
చంద్ర కాంత శిలలు జాలు వాఱె
కాని సుంత యేని కైకమ్మ కరుగదు
ఎందుకైన ఁ దగరె ? యిందు ముఖులు

81. క	వెనువెంట హజారమునకుఁ
జని రథమునఁ గూరుచుండి చయ్యన తన దొ
జనని గృహంబునకున్, సూ
తుని రథముం దోలుమనియెఁ ద్రోవన్ చనుచో

82. సీ	శీఘ్రుంబ పట్టాభిషిక్తుఁడ వగుమన్న
వృద్ధ వాక్యాళికి వీనులొగ్గి !
పౌరాళి జయ జయ! ధ్వానముల్ సెలరేగ
గ్రీఁ గంట వాని నంగీకరించి,
పాదంబులంటగా వచ్చెడి భక్తులఁ
నభయ హస్తంబున నడ్డు వెట్టి
రాము రాజ్యము నేడె ప్రకటింపు మనువారి
శీర్షంబు పంకించి చిత్తగించి

83. తే.గీ తమ్మి విరి వోలె మోము నందంబు గురియ
భేద భావంబు లేక గంభీరుఁడగుచుఁ
నౌర! నీలోత్పల శ్యాముఁడైన రాముఁ
డరుగు దెంచెను కౌసల్య యంతి పురికి

84. సీ రాజకీరము పంజరము నుండి శ్రీరామ!
స్వాగతంబను నట్టి పలుకుఁబట్టి,
జయ విజయీ భవా! సార్వభౌమా! యను
వంది మాగధ గళధ్వనులఁ బట్టి
అయ్యవా! రయ్యవా! రనుచునుఁ బర్వెత్తు
దాస దాసీ జనాదరణ బట్టి
పాలతులు విరజిమ్మ పున్నాగ జాజి, మ
ల్లిక సుమావళి గుబాళింపుఁబట్టి

తే.గీ రామమూర్తియె యంతః పురంబునకును
వచ్చు టెఱిగియు నెదురేగి గ్రుచ్చిపట్టి
పీఠమందుంచి యాకె దీవించె నిట్లు
శీఘ్రముగ రామ! పట్టాభిషేకమగుత !

85. ఆ.వె తల్లినైన నేను తల్లడిల్లుచు నుంటి
కనుల నెపుడు నేనుఁ గాంతు? ననుచు
తల్లి మాటలకునుఁ దనయుండు ధైర్యంబు
చెక్కు చెదరకుండ చెప్పెనిట్లు!

86. ఆ.వె ఎట్టి కుంభ కోణమెప్పుడు జరుగునో!
తలపవైతి పిచ్చి తల్లి వీవు
కర్త క్రియలు నుండ కర్మంబు దాగునా ?
కర్మ తప్పదెట్టి ఘనునకైన

87. క పట్టము భరతునకును వే
గట్టుట, పదునాలుగేండ్లు గానల కేనున్
మెట్టుట వరములుగాఁ జే
పట్టెను కైకమ్మ భూమి పతిచేఁ దల్లీ!

88. క ఇచ్చోటను గూర్చుండగ
వచ్చిన వాడనుచు వీని భ్రమ పడకమ్మా!
యిచ్చినచో దీవెన వే
చొచ్చెదఁ గార్యక్రమంబుఁ జూచు కొనంగా

89. ఆ.వె అనుచు రాముఁడనిన, నంతట కౌసల్య
వేళ్ళతోడఁ బెఱికి వేయఁ బడ్డ
చెట్టుఁ బోవెఁ గట్ట! క్షితిపైనఁ బడిపోయె
కన్న తల్లి కున్న కరుణ వేరు

90. ఆ.వె గ్రుడ్ల నీరుఁ గ్రుక్కుకొని యేడ్చు చుండగా
పార్శ్వ వర్తియైన పడతి మిన్న
అక్క కొనరఁ జేసెఁ నౌప చారికములు
సేద తేర్చె కొంత శ్రీ సుమిత్ర

91. ఆ.వె పట్టరాని దుఃఖ భారంబు కతనను
నోటి వెంట నాడ మాట రాక
కొంత మేర కట్లె కొయ్య యై కూర్చుండి
యిట్టులనియె నాపె తుట్ట తుదకు

92. క కలయా ? యన్నతంబా! యిది
కలకాదిది యన్నత మంత కంటెనుఁ గాదీ
పలుకునది రామభద్రుఁడు
పెలుచన నే నెంత మాట వినగా నయ్యెన్!

93. ఆ.వె కొమరునకునుఁ గట్టు కోవచ్చు పట్టంబు
వరము లెన్నియేని పడయ వచ్చు
కైక యెవరు ? నిన్నుఁ గానల కంపగా
రమ్య సుగుణ సాంద్ర ! రామచంద్ర!

94. క పట్టాభిషేకమునుఁ దల
పెట్టుటచే నీ విపత్తు విఱుచుక పడెనా ?
కట్ట! యని కడుపు చుమ్మలు
చుట్టగ రోదించె నాపె సుతునిం గనియున్

100.సీ బహు తపోనిరత సంపన్న మునీంద్రాళి
చిద్విలాసములు వీక్షింపఁగల్గె,
బహు ఫల పుష్ప సంభరిత లతాగుల్మ
వృక్షమధ్యమునఁ జరింపఁగలిగె
బహు భూధరాగ్ర సంభరిత సంజనిత మౌ
స్రోత స్వినుల యందుఁ గ్రుంకఁ గలిగె
బహు శాద్వ లోపేత భాసుర నవనవో
న్మేష శయ్యల శయనింపఁ గల్గె

తే.గీ శాంతి ధాంతి నిధాన సంస్థానమైన
వననివాసంబునకు ఖేద పడగనేల?
సృష్టి వైచిత్రి నిన్ దరిసింపఁ గలిగె
ప్రకృతి పురుషుల కిది స్వభావంబు గాదె ?

101 క అని సెలవు వేడి తల్లికి
బ్రణతులు గావించి చెప్పి రావలెననుచున్
జనకజ కల యంతః పురి
కినిఁ జనె లక్ష్మణుడు దనకుఁ గెడతోడలరన్

102 సీ వదనంబు పద్మ విభ్రాంతిచే మూగెడి
తుమ్మెదఁ గ్రీ గంటఁ దోలుదాని,
మహిత్రివేణీ సంగమంబిది యనురీతి
త్రయినొప్పు వేణీ భరంబుఁ దాని
స్వీయ నాధుని ప్రతీక్షించుచు ననురాగ
మలర పద్మిని కెన యైన దాని
బంగారు పంటలు పండించు భూదేవి
భాగ్యంపురాశిగా వరలు దాని

తే.గీ చంచలత్వంబు విడనాడి స్థావరముగ
ప్రతి వసించెడి శ్రీలక్ష్మి వంటిదాని
సకల సద్గుణ సముపేత జనకజాత
సీత గని రామమూర్తి వచించెనిట్లు

తే.గీ గుండెలకు భీతిఁ గొల్పెడి కొండ చరులు
కొడలందుండి పడిపాఱు చండ నదులు
కలిగి చూడంగ నెమ్మేను జలదరించుఁ
గాన నో చాన! రారాదు! కాన కీవు

109. మ చిరకాలంబుగ నొండొరుల్ విడిచియే జీవించుటే ధర్మమో!
సరికా కుండిన చానతోడఁ జనుటే సంభావ్యమో యంచు నో!
ధరణీ జాత! వివేక వంతముగ సందర్భంబుగా నంటి త
త్పరమార్థంబును జింత సేయగదవే! ధర్మాది ముఖ్యంబుగన్

110. సీ అత్త మామల సపర్యలు వీడి పుచ్చెను
కోడలెట్లని యను కొందురేమొ!
అహ! యసూర్యంపశ్య యగుగదా పదుగుర
కుం దోచుటా! యను కొందురేమొ!
ప్రజలను రాజ్యంబు పరుల పాల్జేసి, కు
లుకుచు నుండిరే యనుకొందురేమొ!
కుసుమ కోమలి నెట్లు కొనిపోయె వని కింత
కుటిలుడాయని యనుకొందురేమొ!

తే.గీ చదువు సందెలు నేర్చిన చాన నీవు
రాజయోగీంద్రు పుత్రికా రత్న మీవు
ఏది కర్తవ్య మట్లు గావింపు ! మనిన
సీత సంతోష మంది వచించె నిట్లు

111. సీ మీ భుక్త శేషంబు మెసవు చుండినఁ జాలు
పంచ భక్ష్యములు సాపడినయట్లె!
మీ మేని నీడను మెలగు చుండినఁ జాలు
అంతః పుర స్థిత నైనయట్లె,!
మీ లాలితోక్తుల నాలించినం జాలు
వీణా రవంబులు వినిన యట్లె
మీపాద సంవాహ నోపలబ్ధియ చాలు
నాటపాటలఁ జాల నలరి నట్లె!

తే.గీ. పతిని వెన్నాడి యుండుట పడతి తగవు
కష్ట సుఖముల మాటలు కాదు! కాదు!
ఆర్య ధర్మంబు విడనాడు టర్థమగునె?
రమ్య గుణసాంద్ర! రఘుకుల రామచంద్ర!

112. ఆ.వె సీత పల్కినట్టి శీతల వాక్యాళి
హృదయపద్మ మౌర! యివతళింప
తాను సమ్మతించెఁ దన తోడఁ గొంపోవ
వెంబడించె నంత విభుని సీత

113. సీ శ్రీ రామచంద్రుండు సీతా సమేతుఁడై
వనవాసముం గూర్చి పైనమైన
కన్నీరు మున్నీరుగా నేడ్చు లక్ష్మణ
స్వామి మ్రొక్కంగ దీవనలుఁ గురిసి
కౌగిటం జేర్చి చక్కగ లాలనము సేసి
పోయి వత్తుము నీవు వేయిరెట్లు
భరతుని గనిపెట్టి బాసటగా నుండి
తల్లి దండ్రుల భక్తి తత్పరతను

తే.గీ సేవ చేయుచు నండు తోషింతునేను
అనగ గద్గద కంఠుఁడై యాతఁడనియె
అన్నతోడను హృదయంబు వెన్నవోలె
కరగ సోదర ప్రేమ మగ్గలముఁ గాగ

114 తే.గీ భరత శత్రుఘ్న సోదర ద్వయముఁ గలదు
తల్లి దండ్రులకే లోటు దనుక నీరు
తమ్మ సేవింప నీ కుజ్జి తమ్మునకును
అనుమతి యొసంగ నర్థింతు నభిలషింతు

115. క కాదందురేని యీ పుట
భేదనమున నుండ నాకు వీలుండద, యే
గోదావరి తీరమునకొ
పోదును నే గుట్టకైనఁ బుట్టకునైనన్

116. క	అని దుఃఖాంబుధి మునిగిన
తన తమ్ముని యొక్క మాట తావినియను ఆ
తని మాట ద్రోవఁ జాలక
నను కంపాన్వితుఁడు రాముఁడనె నీ రీతిన్

117. ఆ.వె	చిన్నవాఁడ నీవు శీతోష్ణముల కేని
యెండ వాన కోర్చి యుండ ఁ గలవె
అమ్మ యేది యచట? నా కలి యైనచో
కడుపుఁ జూచి యన్న మిడగ నీకు

118. ఆ.వె	గురుని యింట పదిల పరచిన మనయొక్క
ధనువు బాణములను తరకసముల
స్వీకరించి వచ్చి సిద్ధమై యుండుము
వచ్చెదేని వన నివాసమునకు !

119. క	విల్లమ్ములాది లక్ష్మణు
డెల్లనుఁ జేకొనియుఁ దల్లి నీక్షించి యటన్
కాళ్ళంటి మ్రొక్కఁ నాపెయు
పిల్లని కాశీస్సు లిచ్చి వివరించెనిటుల్

120. సీ	అన్నను వదినెను నప్రమత్తుండవై
కంటికి ఱెప్పగాఁ గావలయు
ఆకలి నీ కెంత యైనను వారల
కిడకుండ నీవు సాపడగరాదు
తల్లిదండ్రులుగ సీతారాములనుకొని
దృఢ భక్తి యుక్తి వర్తింపవలయు
పనులందు నిసుమంత ప్రాలుమాలిక లేక
త్రికరణ శుద్ధి వర్తింప వలయు

తే.గీ	అమ్మహారణ్యమే యయోధ్యా పురంబు
పక్షి మృగ వృక్ష సంతతి పరిజనంబు
లక్ష్మణా! పోయి రమ్ము! సలక్షణముగ
మేలగును గాక! వనవాస కాల మందు

121. ఆ.వె పరుల సేవచేయు వారెవ్వరీ నాడు ?
పోని యున్న నెవరు ప్రోత్స హింత్రు
ధరణి లక్ష్మణునకె తల్లి సుమిత్రకే,
చెల్లె! తక్కు వారిఁ జెప్ప నేల?

122. ఆ.వె భంగపడియె ననుచు పట్టాభిషేకంబు
పురిని మూల మూల పొక్కిపోయె
వీధి వీధి నుండి వెల్లువలై వచ్చె
నర పయోధి రాచనగరు వైపు

123. సీ. పట్టంబు భరతుండు గట్టకో వచ్చును
అడవి కేటికి? రాముఁడనెడివారు
రహి వసిష్ఠుని ముహూర్తము విఘ్నమాయెనా?
అహహ! కాల మహాత్మ్య మనెడి వారు
రామచంద్రుని వీడి బ్రతుకునా? దశరథ
భూపాలు డనుచు వాపోవువారు
ప్రజలకునిక రామ రాజ్యంబు లేదొకో?
అక్కటా! దుర్దశ యనెడి వారు

ఆ.వె కాదయోధ్య యిద్ది కాననం బేయని
మనుజులెల్ల మృగము లనెడివారు
అందరన్ని గతుల నను కొనుచుండగా
నట్టు వోలెనుడికె నాయయోధ్య

124. సీ దిగ్దేశముల నుండి తిలకింప వచ్చిన
జన నాథ బృందంబు చతికిల పడె
నెన్నడు నోటమి యెఱుగని మునిరాజు
శ్రీ వసిష్ఠుని మోము చిన్న వోయె
నేల యీనిన యట్లు వ్రాలిన జనకోటి
కడు నుస్సురనుచు దిగాలు పడియె
రామ చంద్రునిఁ గన్న రమణీ లలామయౌ
కోసల సుత కుప్పకూలి పోయె

తే.గీ. నెవరి మోమునఁ జూచిన నేమొ కాని,
సురియ వేసిన నెత్తురు చుక్కలేదు
అఖిల కళ్యాణ భాజనంబై తనర్చు
రాచనగరొప్పె నొక కాళరాత్రిఁ బోలి

125. తే.గీ నార చీరలు దాలిచి నారసములు
చేతఁగైకొని నారియో సీత తోడ
తమ్ముఁడగు లక్ష్మణుఁడు ముందు దారి తీయ
బయలు దేరెను రాముండు వనమునకును

126. క తల్లులు మువ్వురకునుఁ బ్రణ
మిల్లిరి సోదరులు వారు; మిథిలా సుతయున్
వల్లభుని నంటి యుండెను
వల్లరితో నంటి యుండు ప్రసవంబు వలెన్

127. ఆ.వె రాజ లాంఛనముల రాజిల్లు నవ్వార
లాటవికుల వేష మనుకరింప
కనులు చెమ్మగిల్లె కనుగొన్న వారికి
తల్లి దండ్రు లెంత తల్ల డిలిరో!

128. ఆ.వె కైక కెంతో యిద్ది గర్వకారణమయ్యె
శ్రీసుమిత్ర కెంతో చింతఁగూర్చె
హృదయ శల్యమయ్యె నిద్ది కౌసల్యకు
వారి వన నివాస వాసరమ్ము

129. ఆ.వె నాల్గు పాదములను నడిపింప ధర్మంబు
దిగ్గినట్టి పరమ ధీరుఁడనగ
మూడు నొకటి గుఱ్ఱములఁ బూన్చి తెచ్చెను
ఆసుమంతు డంత నరద మొకటి

130. తే.గీ సీత ముందుగ నెక్కి యాసీన యయ్యె
బిదప రాముండు తానుపవిష్టుఁడయ్యె
వారి పిమ్మట లక్ష్మణ స్వామి నిల్చె
రధము కదలెను వనవాస రాజ్యమునకు

131. తే.గీ నేను చేసిన వ్రతములు నిష్ఠ లెల్ల
ఫలితమ్మై వచ్చి నిన్నుఁ గాపాడుగాక!
నేను నమ్మిన దైవంబు నిన్ననంటి
కంటికిని ఱెప్ప వలె నుండి కాచుగాత!

132. తే.గీ ఇంట నున్నట్లు వనవాస మీవుఁ గడిపి
శీఘ్రముగ వచ్చి పట్టాభిషిక్తుఁ డగుము
నేత్ర పర్వంబు మాకు నందించు రామ!
విజయమగు గాత! వనవాస విహరణంబు

133. ఆ.వె కంటి వెంట నోడి కలుగట్టి చిందంగ
బాష్పవారి కట్టు బట్ట తడిసె
లేగ కొఱకుఁ గుములు శ్రీ గోవుపోలి, కౌ
సల్య కుంది కుంది శల్య మాయె!

134. సీ మముదాటి పోవునా? మగిడింతు మనుచును
బాట కడ్డంబుగా బండు వారు,
పున్నెముండును రథంబును దోలకనుచు, సు
మంత్రునిఁ గడు బ్రతిమాలు వారు
అడవియే మా కయోధ్యాపురం బిక నంచు
సకుటుంబముగ వెంటఁ జనెడి వారు
స్త్రీ పాలనము నందు జీవింప లేమని
ప్రభుఁడ వీవని వెంటఁ బడెడి వారు

ఆ.వె. ఆ యయోధ్యలోని యాబాల గోపాల
మొక్క మొగిని ఘూర్ణి దిక్కులంట
నింగి నేల నేల నింగిగా నయ్యెను
రాజునకుఁ గళంక భాజనముగ.

135. సీ. ఆరముగ్గిన పండు నారగింపగ మానె
క్షుద్బాధి తంబయ్యు శుకియదేమొ !
తనదాపు నందున్న తర్ణకంబున కేని
కుడుప దేలనొ ! గంగి గోవు పాలు,
తావులందేలు మందార సుమాంగన
గదియ రాదేల ! షట్పద విటుండు
నిరతాగ్ని హోత్ర ప్రణీత విప్రుల యింట
వినిపింప దేలనో! వేదఘోష,

తే.గీ. కొఱికెనే కాని పరకల కొదమలేడి
నెమరు వేయక సెలవుల నిల్పనేమి?
మృగములును బక్షులుం గూడ మేతమానె
జానకీరాములడవికిఁ జనెడివేళ

136.క. తనవెంటంబడి వచ్చెడి
జన జలధినిఁ గాంచి రామచంద్రుండనియెన్
తన చేతులు ముకుళించియుఁ
గను కొలకుల నీరు తిరుగ గద్గద గళుఁడై

137. సీ వట్టి యూళ్ళను నాకుఁ గట్టఁ బెట్టెను ప్రజా
కాండ మేదని ? భరతుండుఁ దిట్టు,
ప్రజలతో నుండుట వనవాస మెట్లని ?
జనని కైకమ్మ దిసంతుఁ గొట్టు,
పితృ వాక్యమక్కటా! బెడదారిఁ బట్టించె
గొడుకని జనకుండు కుందుఁ బెట్టు
పగతో నమాయక ప్రజలనుఁ గొంపోయె
ధర్మాత్ముఁడెట్లని ? ధరణి తిట్టు,

తే.గీ. కలదు నాపైన ప్రేమ మగ్గలముఁ గాగ
దానికేను కృతజ్ఞుఁ డఁ గాన మీరు
పురము విడనాడి వచ్చుట పొందు కాదు
మా యెడల మీకు గురియున్న మగిడి చనుడి!

138 క ఈ పగిది రాముఁ డాడిన
రాపడి పోయిరి జనమ్ము ప్రానులు వోలెన్
చూపులనట్లే నిలుపుచు
బాపురె ? యనిమిషులిట్లు వచ్చిరో! యనగా!

139 ఉ ఆయెడ నమ్మహాజన మహార్ణవ మెల్లను మంత్ర ముగ్ధమై
పోయె; ప్రశాంతమై నిలచిపోయెను స్వల్ప తరంగ మేనియున్
మ్రోయదు, కొంచమేనియును ఁ బొంగదు తుంపరయేని చింద దౌ
నాయకులైన వారికిని నమ్మిన సాధ్యముఁ గాని దున్నదే?

40 సీ. శ్రీ రామ! లక్ష్మణా ! సీతా మహామాత!
సెలవని పాదాల్ స్పృశించువారు,
కువలయంబునుఁ జుట్టుకొని వచ్చి నట్టుల
గురుభక్తిఁ జుట్టును ఁ దిరుగువారు
శీఘ్రంబుగా రండు శ్రీరామ ! యనుచును
జయజయ ధ్వానముల్ సల్పువారు,
వెండియు నెన్నడు వీక్షింతుమో! యని
చూడ్కులఁ జూడ్కిడి చూచువారు,

తే.గీ. ముక్కుపై వ్రేలు నిడుకొని పొక్కువారు
మ్రోల ముకుళిత హస్తులై మ్రొక్కువారు
రాము నాజ్ఞనుఁ దలఁ దాల్చి ప్రజలు వెన్నుఁ
దిఱిగి తమ తమ యిండ్లకుఁ నరుగు తఱిని

141 ఉ. రాముఁడు లేని రాజనికరంబులతోఁ బనియేమి! మాకు, సీ
తా మహాలక్ష్మి చొప్పడని తల్లులతోఁ బనియేమి! లక్ష్మణ
స్వామియె లేని సోదర ప్రపంచముతోఁ బనియేమి! యింక నీ
భూమికిఁ జేట టంచుఁ దలపోసిరి తత్ప్రజ భక్తి యెట్టిదో!

142 ఆ.వె. అదె! రథం బటంచు ! నదెపెక్కెమనుచును!
అదె! రజంబటంచు! నా ప్రజాళి
కాంచి కాంచి కనులు గాయలు గాయంగ
ని స్పృహాత్ములగుచు నిలిచి, చనిరి

143 ఆ.వె తడయ రాదటంచు వెడల నీయ రటంచు
సమయ భంగ మనుచు సైగచేయ
నా సుమంతుఁ డంత నరదంబుఁ దోలగా
మంటి విడిచి యద్ది మింట నడిచె

144 ఆ.వె. స్వీయ వంశజుండు శ్రీరామ చంద్రుండు
వన నివాసియగుటఁ గనఁగ లేక
నతి దురంత చింత యందు మున్గె ననంగ
పశ్చిమాద్రిఁ గ్రుంకె భాస్కరుండు

145 క. తమ యాప్తుఁ గుహీనుని యు
క్రమముగ ఁ గానలకు నంపెఁగ్గై కమ్మని, చి
త్తములందుఁ దమము ఁ గూరిన
కమలమ్ములు మూతి ముడిచి కన్నులు మోడ్చెన్

146 క. శృంగి బేరపురము సేరిరి సాయంత్ర
సమయమునకు గంగ స్నానమాడి
సేద తీర్చుకొనిరి చెట్ల క్రిందనుఁ జేరి
మరియు చంద్రి ప్రకృతి నరయు చంద్రి

147 సీ. గౌరవంబెవయ స్వాగతము సెప్పిన యట్లు
ఘ్రాణ పర్వముగ సౌరభము విరిసె,
అర్ఘ్య పాద్యమ్ము లియ్యవె! యన్న యట్టుల
సరయూ జలంబు తుంపురులు గురిపె,
ప్రభు వర్య మీ కిదే ప్రణతోస్మి! యన్నట్లు
తదూర్ధ్వరుహంబులు దలలు వంచె,
అడుగల కియ్యవే! మడుగులన్నట్టుల
పార్శ్వ నికుంజ పుష్పములు రాలె,

తేగీ. నెలమిఁ గూర్చుండ నాసనం బిడినయట్లు
భళిర! శాద్వల రత్నకంబళము దనరె
ఆర్య! మీకిదే! యాతిథ్య మన్న యట్లు
చెట్ల యందుండి తేనె నట్టొట్లుఁ గురిసె

148 ఆ.వె ఇంతలోన వాని కెవ్వరు చెప్పిరో!
గుహుఁ డవంగ నొక్క కోయరాజు
సపరి వారుఁడగుచు (జనుదెంచె దరిసింప
నృత్య గీత వాద్య భృత్యుఁ డగుచు

149 తే.గీ. రామ! శ్రీరామ! జయరామ! రామచంద్ర
దశరథ కుమార! భక్త వత్సల! కృపాళా!
పాహిమాం! పాహిమాం! యంచుఁ బరవసించి
బహు విధంబుల వినుతించి పల్కెనిట్లు

150 సీ. ఇనుమంత దెలిపిన విభరాజ మంపనా?
నడచిరావలయునా? నాదు తండ్రి
చీమంత దెలిసిన సింగంబు నంపనా
నడచి రావలయునా నాదు సామి!
నలుసంత దెలిసిన పులి బండి నంపనా!
నడచి రావలయునా నాదు ఱేడ !
గిల్లంత తెలిసిన (బల్లకీ యంపనా!
నడచి రావలయునా నాదు వేల్ప !

తే.గీ. బీళ్ళలో కణకు ఊళ్ళలో ముళ్ళలోన
నెట్లు నడచితొ రామ! యేమి చెప్పుదు ?
కందె పాదాలు రక్తంబు సిందు చుండె
కాంచనయ్యేను పాపిష్ఠి కనుల తోడ

151 సీ కూర్చుండ బెట్టంగ కుర్చీలు లేవుగా!
నల్ల తెల్లని బండరాళ్లు తప్ప
శయనించుటకును మంచాలైన లేవుగా !
యాకుశాస్తరణంబు లేవో దప్ప
త్రావంగ పానీయ తతులైన లేవుగాఁ
పుల్ల పుల్లని యిప్ప కల్లు దప్ప !
ఆరగించుటకు శాల్యన్నమే లేదుగా!
మోటైన యీ జొన్న బువ్వ తప్ప

తే.గీ నెట్లు పూజింతు (నర్చింతు (తృప్తి పరతు !
రానె రానట్టి యీదైవ రాజునకును
నతిథి మెప్పింప వేనట్టి యాతఁడేల ?
శౌర్య మేటికి ? యాతని జన్మమేల ?

152 సీ. పులి మీసములనైన మెలిపెట్టఁ గలదిట్ట
యల్లదే! చూడుడు పుల్లిగాడు
సింగబునైనను భంగింపఁ గలవాడు
చిత్తగింపుడు వాఁడె! సింగిగాడు
కాఱుదున్నలనైనఁ గదియాగా గలవాఁడు
విజయ సాధకుఁడదే ! విజ్జిగాడు
ఆకసంబున (బాఱు నట్టి పిట్టలనైన
మళ్ళింప గలవాఁడు! మల్లిగాడు
తే.గీ. మంత్రులో మిత్రులో హితమతులో! రతులో!
మాననీయంబు బోయ సామ్రాజ్య మిద్ది
ప్రజలు వీరలు వీరికిఁ ప్రభుడనేను
గుహుఁడనెడి వాడ మీదయఁ గోరువాడ

153 ఆ.వె. పూర్ణ భోగ భాగ్యములనెల్ల వర్జించి
సవతి సోదరునకు సర్వమిచ్చి
వల్కలములఁ గట్టి వచ్చితే! మముఁ జూడ
సకల వినుత రామ! శరణు! శరణు!

154 క. కైకమ్మ నేలుకోనీ
యా కోసల రాజ్యమెల్లఁ నల్లదె కనుమీ!
యాకసము నేలపై పడి
తాకెడు వరకైన సర్వ ధరణియు నాదే!

155 క నీవే ప్రభుఁడవు దీనికి
నా వారలు నాదు ప్రజలు నాసుతులేమున్
సేవకులముఁ గరుణింపుము !
పావన వనరాజ్య సార్వభౌమా! రామా!

156 తే.గీ. కంది పోయెను పాదాలు (గాంచ (జాల
తెమ్మటంచును గంగా జలమ్ము తోడ
మెల్లగా కడ్గి తలపైనఁ జల్లు కొనియె
నాటికిని నేటికిని గుహు సాటి యెవరు?

157 తే.గీ. కమ్మ తేనెలుఁ గొనివచ్చి కడవలిచ్చి
యింపు సొంపైన పండ్లతో గంపలిచ్చి
స్వీకరింపుఁ డటంచును వేడుకొనిరి
గడిపి రా రేయి వారితో కలసి మెలసి

158 ఆ.వె. మట్టిపాల తోడ మర్దనంబునఁ గురుల్
జడలు గట్ట, శిఖలు ముడుచుకొనిరి
రాజులిపుడు గాదు, రాజ యోగీశ్వరు
లౌర! వారు పయనమైరి మరల

159 ఆ.వె. పడవ నెక్కె రామభద్రుండు సీతమ్మ
నంత గేలువట్టి యందుకొనియె
నావనెక్కె లక్ష్మణ స్వామి పిమ్మట
పడవ గంగదాట బయలుదేరె

160 ఆ.వె. " రాములోరికి లచ్చన సోములోర్కి
జనని సీతమ్మ గోరికి జయమటంచు "
జానపద గీతములు పాడె చాల చాల
ఆహ! ఓహో! యనన్ మహామహుఁడు గుహుడు

161 ఆ.వె. దాటినారు నదిని, దండ కారణ్యంబు
నందుఁ గాలుమోపి రంత, రామ
చంద్రమూర్తి గుహుని సాయంబునకు మెచ్చి
కౌగిలించుకొనియు, సాగనంపె

162 తే.గీ. ఏనుగులు సల్పుచున్నవి బృంహితములు
పెద్ద పులులంత బొబ్బలు పెట్టుచుండె
సింగములు గుహల నుండి గర్జించు చుండె
ప్రాణ భీతిని మృగములు పాఱుచుండె

163 ఆ.వె. బ్రహ్మతేజ ముట్టి పడెడి వాఁడా జాను
బాహుఁడైన వాఁడు బ్రాహ్మణుండు
తలిసి రాయఁడనంగ దలపోయ దగు వాఁడు
ఎవరో! సిద్ధ పురుషుఁడెదురు వచ్చె!

164 క. అతఁడె భరద్వాజుఁడు తా
కుతుకంబున కౌగిలించుకొని సోదరులన్
శతవిధముల నా సీతా
సతి కుశలంబడిగి తెచ్చె స్వాశ్రమమునకున్

165 సీ. షడ్రసోపేత భోజనమెట్లు సమకూర్చె !
కందమూలములతో గడుపు మౌని
పట్టు పుట్టములెట్లు వారికి నర్పించె!
నార చీరలతోడ నవయు మౌని!

మణిమయాసనముల మాడ్కి చేకూర్చెను!
దర్భాసనములతోఁ దనియు మౌని
దైవాగమనమెట్లు తాముందెఱింగెఁ? స
త్యగ్రాల వీ మధ్య నున్న మౌని

తే.గీ అపర దేవతతౌర! మహాత్ములనిన
దైవమే వారి సన్నిధిఁ దలనుపంచు
నట్టి ఋషి వర్యులంగన్న యార్యభూమి
భరత మాతృమతల్లి ! తుభ్యం నమోస్తు !

166 ఆ.వె వన విహార దీక్ష వ్యర్ధంబుఁ గాకుండఁ
నిచ్చ వారి మనసు నొచ్చకుండ
సరస భాషణముల సంతోషఁ బెట్టెను
రామునకును దెలియరాని దేది?

167 ఆ.వె. తపము వలన నీదు దర్శనంబబ్బదు
జపము వలన నీవు సాధ్య పడవు
నిజము సుమ్ము! నీదు నిర్హేతుకంబైన
కరుణ వలన నిన్నుఁ గాంచినాడ

168 క. ముని చేసిన స్తోత్రంబును
వినియును విననట్టులుండి వీడ్కోలుం, గై
కొని యట ముందర కేగిరి
యనుజులు సీతా సమేతులై వనవీధిన్

169 క. ఎందునుఁ గవి కోకిల పే
రందిన వాల్మీకి మౌని యాశ్రమమిదె! మీ
రిందున రండని! పిలిచెడి
చందంబున పిక మొకండు సయ్యన కూసెన్

170 తే.గీ వారి వాహంబు నందుండి బయలు వెడలు
బాలభాను సమాన గభస్తి తోడ
తానె విచ్చేసె వాల్మీకి మౌని వరుఁడు
తత్కుటీరంబు నందుండి తళకుమనుచు

171 క. అనుజులను గౌగిలించియు
జనకజ సేమంబు నడిగి సంయమి వారిన్
గొనిచని లోనికి యుచితా
సనములఁ గూర్చుండఁజేసి జటి యిట్లనియెన్

172 క. ఏ నామంబు జపింపగ
తానై యానారదుండు దయనిచ్చెనొ! ము
న్నా నామమొప్పు, నిను< గను
'టేనా'టి తపః ఫలంబొ! హే రఘురామా!

173 క. నీ సత్యము నీ ధర్మము
నీ సౌ శీల్యంబు క్షమయు నిజవర్తనమున్
వాసించు< గావ్య మై లో
కాసక్తి కరంబు < గాగ! నవనిజ ధామా!

174 ఆ.వె ఆశ్రమమున< గడిపి యారేయి తెలతెల్ల
వారు వేళ లేచి పయనమైరి
మార్గమందు మున్గి మందాకినీ వారి
భక్తి నర్ఘ్యమిడిరి భాస్కరునకు

175 ఆ.వె ఎచట కేగ వలవ దిచ్చటే యుండుడు
స్వాస్థ్యమనచు గాంగ సైకతంబు
దినకరుండు గరములను < జాపి చూపించు
కరణి కిరణ పంక్తి కడలు కొనియె

176 సీ. ఎలుకలు మార్జాలములు గూడ కలవందు
గర్భ శత్రుత్వంబు < గాన < బడదు
సార మేయము లుండె సారంగములు నుండె
సహజ విరోధ ప్రసక్తి లేదు
పులులుండె గోవులు< గల వందునన్ గాని
అన్యోన్య వైరంబు లసల లేవు
హరులుండె నచ్చోట< గరులుండె< మరి పర
స్పరము విభేదించు ప్రకృతి లేదు

తే.గీ సృష్టివై చిత్రిలోని విచిత్ర మిద్ది
యాత్మకానంద దాయకంబై రహించు
సాటియేలేని ప్రాణుల కూటమగుట
చిత్ర కూటంబుగా దీనిఁజెప్పిరేమొ!

177 సీ. ప్రభువు గావలసిన రాముండు దా వచ్చె
దండకా వనికి< చిత్రంబు< గాదె!
కన్న కుమారుని కన్న మిన్నగ< బెంచి
దయమాలె కైక చిత్రంబు< గాదె!

భార్యను వీడి తా భాతృ సేవార్థమై
తఱలె సౌమిత్రి చిత్రంబుఁ గాదె!
భగవానుఁ డయ్యునుఁ బ్రాకృతుఁ బోలిక
తంటాలు పడియె చిత్రంబు (గాదె!

తే.గీ బ్రహ్మ సంకల్పమెల్ల చిత్రముల మయము
సృష్టి యెల్లనుఁ జాల విచిత్ర మయము
క్షితినిఁ గాలంబు చిత్ర విచిత్ర మయము
చిత్ర కూటము వేరె వచింపఁ నేల ?

178 తే.గీ క్షణములోపల లక్ష్మణ స్వామి రెండు
పర్ణశాలలు నిర్మించె భాసురముగ
తనకొకటి యన్న కొక్కటి తగిన రీతి
సీత యెంతేని తా సంతసించె జూచి

179 ఉ. ఒక యెడ చిత్ర కూటము మ
రొక్క యెడన్ దివిజా స్రవంతి, వే
రొక యెడ పండ్ల చెట్లు మఱి
యొక్క యెడన్ ఋషి వాటి యాసయిన్
శుక పిక శారికా నికర
సోయగ మొక్కెడ నేత్ర పర్వమై
సకల విధంబులన్ పరమ
సౌఖ్య కరంబయి యుండె నియ్యెడన్

180 ఆ.వె ఆ సమీపమందె యత్రి మహాముని
యాశ్రమంబు గూర్చి యాలకించి
త్వరిత గతిని జనిరి వారిని దర్శింప
నాత్మ శాంతికిదియ యౌషధంబొ!

181 క. వైకుంఠము తమ ముంగిలి
వాకిలికిని వచ్చినట్లు బ్రహ్మానంద
శ్రీకమున నోల లాడిరి
యా! కానన వాసు; లత్రి అనసూయాదుల్

181 ఆ.వె. వింత వారలెవరొ విచ్చేసియున్నారు
చూడముచ్చటైన చొప్పువార
లనుచుఁ బొక్కిపోయె నానోట నానోట
వారి చూడ రాని వారు లేరు

183 క. మునిసుతులైనచొ? బాణా
సనములు, తరకనము, లేలఁ? శరములునేలా?
జననాధ పుత్రులైనచొ?
మునివేషము లేల? - తర్కమునఁ బడిరంతన్

184 ఆ.వె. "సెబరి మామ్మగోరు సెప్పంగ యినలేదె?
రాములంట! ఎవరొ దేములంట!
వచ్చునంట" యనుచు వారేమొ! వీరని!
కోయవారు చేరి గొణుగు కొనిరి

185 క. అటను సుమంతుఁ డయోధ్యా
పుట భేదన మేగెఁ గాని పురినడుగిడగా
కటకట! మనసొప్పక ను
త్కట దుఃఖము దోడ నిల్లుగాఁ దలపోసెన్

186 క. ఎమ్మెయి నయినను రాముని
దెమ్మని దశరధుఁడుఁ సెప్పె తేలే నైతిన్
ఎమ్మెయినిఁ జూపెదను? ద
ద్దమ్మను నాముఖము రాజ దంపతుల కయో!

187 ఉ. వచ్చును రామమూర్తి వన
వాసము వీడియుఁనైన ఁ దప్పకన్
దెచ్చు సుమంతు ఁడన్నఁ గడు
ధీరుఁడు సాధకు డెంతయేని, పై
పెచ్చు సుమంతుఁ డన్నఁ గడు
బేరిమి కూరిమి రామమూర్తికిన్
వచ్చునుఁ దెచ్చుఁ దప్పదను
వారల యాశ నిరాశఁ జేసితిన్

188 క. ఇక్కరణి సుమంతుఁడు దా
నొక్కెడ దుఃఖించు చుండ నూరున రాముం
డక్కట! రాలేదనుచును
బొక్కెను; త ద్వార్త పడియెఁ భూపతి చెవులన్

189 క. రాముడవు నీవు, నే, దు
ష్కాముఁడ నిర్దయుఁడఁ బాపకర్ముఁడ జడుడన్
రామా! రామా! యనుచును
దామెయి చాలించె దశరథ ప్రభుఁ డకటా!

190 తే.గీ అవ్వ సిష్టుండు దోడనే యరుగుదెంచి
యందరిని నన్ని విధముల ననునయించి
భరతునకు వార్త పంపించె - వచ్చె నాత
డందరినిఁ జూడఁ గొండంత యాశతోడ

191 క. జరిగిన దుర్విధికిని యా
భరతాదులుఁ గ్రుంగిపోయి పలవించిరి త
ద్గురు వచనంబున దుఃఖ పు
భరముడిగియుఁ జేసి రంతఁ బరలోక క్రియల్

192 సీ. భర్తమఁ దాను నిర్బంధించి తన తల్లి
వరములు వడసిన వార్త యొకటి,
అద్దాన రామ పట్టాభిషేకం బంత
భంగమ్ము వడినట్టి వార్త రెండు,
తదుపరి యన్న సీతా లక్ష్మణుల తోడ
వనవాసమేగిన వార్త మూడు
రామ వియోగ భారమ్ముచేఁదమ తండ్రి
పరమపదించిన వార్త నాల్గు

తే.గీ. భరతుఁడాలించి మినుకూలి పడినయట్లు
దుఃఖ జలనిధి యందునఁ దోగి దోగి,
పిగ్గువడి తల్లి చేసిన యెగ్గునుకును
హృదయమున నిట్లు (దా నిర్ణయించు కొనియె

193 తే.గీ ఆన్నయున్నదియే యయోధ్యా పురంబు
అతని లేని పురంబు మహా వనంబు
రాముఁడే కాని నాకు సామ్రాజ్య మేల?
భోగ భాగ్యములేలఁ? నీ పురములేల?

సీ. రాజ్యంబటన్న విరక్తి వహించెను
గ్రోలు నీర మొకండె నేల బండు,
తన తల్లి కైకనుఁ దలపోయకుండెను,
డాంబి కంబేదె, గడ్డంబు వెంచె,
జడలను దాల్చెనుఁ జవ్వనంబందున,
నఱుత పూసల దండ లవధరించె
బక్కచిక్కెను, కట్టె వల్కలాజినములు
మాండవి మాటయే మరిచిపోయె,

తే.గీ. వచ్చెనా? తెచ్చినే పట్ట భద్రు సేతు
తప్పెనా? వాని దాసాను దాసుఁడనయి
ప్రొద్దుఁ బుచ్చెదఁ రాముని యొద్ద నుండి
యనుచుఁ దండక కేఁగ నాయత్తమయ్యె!

195 సీ. మొదటను భరతుండు పిదప శత్రుఘ్నుండు
నా వెనుకను వసిష్ఠాది మునులు
మీద కౌసల్య సుమిత్ర కైకేయలు
భ్రాజిత దాస దాసీ జనంబు
అంతట సచివ సామంతులుఁ బిమ్మట
బౌరులుఁ గార్మికుల్ భక్తిపరులు
చతురంగ బలములు సైన్యాధిపతులును
వైతాళి కాస్తోక బంధువితతి

ఆ.వె. వారు వీరటంచు వచియింప నేటికి
పట్టణమున నొక్క పిట్ట కూడ
మిగుల కుండ వెంట తగిలి పోసాగిరి
వనమునకునుఁ బెండ్లి వారు వోలె?

196 తే.గీ. రామ! శ్రీరామ! జయరామ! రామచంద్ర!
జానకీ రామ! నీరదశ్యామ! యనుచు
నామ సంకీర్తనము తోడ నడచు చుండి
రెల్ల లోకంబులును దద్దరిల్లనట్లు !

197 ఆ.వె. శృంగి బేర పురము సేరిరి; స్వాగత
మిచ్చెగుహుడు వారికెదుర వచ్చి
గుహుని కౌగిలించు కొనియెను భరతుండు
పాత్రుఁడనుచు రామ మిత్రుఁడనుచు

198 తే.గీ దాటి యా గంగ వే చిత్ర కూట మేగి
భరతుఁడా యెడ దుఃఖ సంభరితుఁ డగుచు
రామ పాదాబ్జ మందు శీర్షంబు మోపి
బాష్ప వారినిఁ గడిగె తద్భక్తి యేమొ?

199 ఆ.వె పైకి లేవ నెత్తి భరతుని శ్రీరాము
డనునయించి, యుంచి యంక పీఠి,
చిబుక మంటి తండ్రి సేమంబు నడిగి, ని
ర్యాణ వార్త తెలిసి హా ! యటంచు

200 ఆ.వె అంత రామచంద్రుఁ డవనిజా లక్ష్మణుల్
బహు విధాల దుఃఖ పడుచుఁ నుండ
నవ్వ సిష్ఠ మౌని యవ్వారి నోదార్చి
ముందు వనికిఁ జాలఁ బ్రోత్సహించె

201 ఆ.వె. అందమైన యట్టి మందాకినీ తీర
పులిన తలము నందుఁ బుత్రులంత
నెఱపి నారు భక్తిఁ బరలోక కృత్యముల్
ధన్యుఁడనగ దశరథ ప్రభుండు

202 సీ. అంతట భరతుండు నవనత శీర్షుఁడై
పాదంబులకు మ్రొక్కి ప్రక్కనిల్చి,
చేతులు జోడించి చెప్పె నీలాగున
నో యన్న! కైకమ్మ కోపగించి
రాజ్యమ్ము మమ్ములఁ బ్రజలను విడనాడి
దండకా వనికి రాతగునె? రామ!
నీది సామ్రాజ్యంబు కాదందు రెవ్వరు?
కైకమ్మ యెవరు? భూ కాంతుఁ డెవరు?

ఆ.వె. కానఁ గాన వీడి యీ నాడె యరుదెంచి
సంత సించునట్లు సకల జనులు
పట్టమును ధరించి పాలింప వేడెద
ఇంతమంది కోర్కె యిద్ది యనిన

203 క. భరతుని సం ప్రార్థన విని
సరిసరి! భళి భళి! యటంచు జై! జై! యనుచున్
పురజనులాదిగ నెల్లరు
మొఱపెట్టిరి యైక్య కంఠమునఁ గైకయుఁ దా

204 ఆ.వె చక్కి నిల్చి రామచంద్రుని కరములు
చేతఁ బట్టి యతని చిబుక మంటి
దొసగు సైపుమంచుఁ దోడ్కొడ రమ్మంచు
ప్రభుఁడ వగుమటంచు పట్టుఁ బట్టె

205 సీ. రమ్మని భరతుండు రానని రాముండు
నన్న దమ్ములు వాదులాడుచుండ
అంతట కాలజ్ఞుఁడైన వసిష్ఠుండు
చెంతకు భరతుని ఁ జేరఁ దీసి
చెవిలోన నిట్లని ప్రవచించె "రాముండు
నారాయణుఁడు గాని నరుఁడుఁ గాడు
మరియు శేషుండు లక్ష్మణునిగాఁ బుట్టెను
రావణాదుల పీరు రాల్చు కొఱకు

తే.గీ. ధర్మమునుఁ గావ బుట్టిర ధరణి యందు
నెరసు లెవరివి? దేవతా నిర్ణయంబు
కాన భీష్మింప వలదంచు మౌని యనిన
భరతుడును దృష్టిఁ బడి మారు పల్కనోడె

206 ఆ.వె భరతుఁ డంత రత్న పాదుకా ద్వయమును
అలర రామ పాదములకుఁ దొడిగి
యంత రామభద్రుఁ డందీయ నవ్వాని
నందుకొనియెఁ గనుల కద్దు కొనియె

207 సీ. పాదుకలనుఁ దన యౌదల ధరియించి
భరతుండు నన్నతోఁ బల్కెనిట్లు,
ఇవి పాదుకలుగ భావింప నొల్లను నేను
ప్రత్యక్ష రామ దంపతులు నాకు
నీ యాజ్ఞ చొప్పున నీ ప్రతినిధిఁ గా గ
పాదుకల్ సాక్షిగా పాలనంబు
నెఱపెద, ధర్మంబు నిలిపెద, నిష్కామ
నిర్మమత్వముఁ దోడ నీవు వచ్చు

ఆ.వె వరకు నీవురాని పక్షంబు నందున
బదియు నాలుగేండ్ల పిదప రామ!
ప్రతినఁ జేయుచుంటి ప్రాయోప వేశంబు
నొనరఁ జేసి కాయ ముజ్జగింతు

207 క. భరతుని భక్తికి రాముఁడు
పరవశుఁడై కౌగిలించి బహుళాశిషముల్
గురియించి సాగ నంపెను
చరితార్థుఁడు భరతుఁడనిన సామాన్యుండా?

208 సీ. తల్లులకును ముని తల్లజులకు మ్రొక్కి
శ్రీరాము దొడ్డ కాశిషము లిచ్చి
వీడ్కొల్పి వారల వెంటనే పయనించి
చిత్రకూటంబునుఁ జేరుకొనియె
నేడె భరతుడు నంది గ్రామమునుఁ జేరి
యా పాదుకలను సింహాసనమున
నునిచి పూజించుచుఁ దన నిర్ణయముల, ని
వేదించు చుండెను పాదుకలకు

ఆ.వె. కంద మూలములను, గైకొని తా వల్క
లాజినములఁ దాల్చి యవనిఁ బండి
రాజ్యమేలు చుండె రామభద్రుండు నా
ప్రజల సుఖముఁ గూర్చి పాటుఁ బడుచు

209 తే.గీ. అచట రాముండు దా వచ్చినట్టి పనికి
నంకు రార్పణ మొనరింప నభిలషించి
భార్యతో సోదరుని తోడఁ బయనమయ్యె
దండకావని కీలక స్థానమునకు

అయోధ్య కాండ సంపూర్ణము.



ప్రోత్సాహకులు, వితరణశీలురు:

బ్రహ్మశ్రీ ఈమని వేంకటేశ్వర్లు గారు, వీరి ధర్మపత్ని శ్రీమతి రామలక్ష్మి

ఎల్.ఐ.సి. కాలనీ, గుంటూరు.



కవి దంపతులు

వీరుభొట్ల సూర్యనారాయణ, శ్రీమతి రామలక్ష్మి

103 క సీతా! వింటివె కద! భూ
నేతకు మా మాత కెందు నెగడిన సమయం
జేత ద్వృత్తాంతము సం
ప్రీతిని వచియింపఁ బిష్ట పేషణముఁ గదా!

104.ఆ.వె విపిన వాసముడిపి వ్రేల్మిడి విచ్చేతు
మఱదులుండ నత్త మామలుండ
తోడునీడలైన తోటి కోడండ్రుండ
భయము వలదు! వెళ్ళి వత్తు వేగ

105. చ అనిచనుచుండ సీత హృదయాంబుజ మల్లలలాడదుః ఖపుం
ధునియనఁ బొంగి పొంగి, కనుదోయిని గిఱ్ఱున నిండి యంత క
న్గొనలను దూసి, యంత చనుగుట్టలపై బడి చింది రామచం
ద్రుని పదపీఠి ముత్యముల దొంతరలౌచును నిల్చె బాష్పముల్

106 క. అరుణాతప హతమగు వ
ల్లరి వలె నిట్టూర్పు సెగల ప్లావనమగు త
ద్ధరణీ సుతనుం బొడగని
కరుణామయమూర్తి యిట్లుగా నపుడనియెన్

107. ఉ కోసల రాజ పుత్రుఁడని కూతు సుఖంబునుఁ గోరి నిన్ను బే
రాసకుఁ బోయి నాకొసగె నక్కట! నీ జనకుండు దా వనా
వాసపు సంగంగతిన్ వినిన నయ్యయొ! యెంతగ వంతఁజెందునో
దోసముఁ గాదె! విన్ననను దూరరె! లోకులు వారి జేక్షణా!

108.సీ తతభయానక మృగోద్ధత హుంకృతులుఁ గాని
వీణారవాళి విన్పించ దచట,
తుచ్ఛ కంటక భూరుహచ్ఛాయలే కాని
పండగా హంస తల్పములు లేవు
కందమూలాదులఁ గడుపు నింపుటఁ గాని
ఘృత దధి శాల్యన్న తతులు లేవు
రాక్షసానీక దర్శన సంగతే కాని
యాట పాటల బాలలచట లేరు

95. ఆ.వె తండ్రికన్నఁ దల్లి దశగుణం బంచును
శ్రేష్ఠులైన వారు చెప్ప వింద్రు
నాదు మాట వినుము నాయనా! శ్రీరామ
చంద్ర! యడవి కీవు చనగ వలదు!

96. సీ కరముల శంఖ చక్రములున్న వందురే
పనిచేయ వాక్కా! కావలసి నపుడు
వక్షంబు నందు శ్రీవత్సంబుఁ గల దండ్రు
ప్రాపింప వలదె స్వరాజ్యలక్ష్మి
భూపుత్రి యనుచుఁ జెప్పుదురుగా సీతను
ఈ కోసలము భూమి యేలకాదా!
జనకుడు కాలజ్ఞుఁడని యందురే కదా!
యెఱిగియుఁ దనపుత్రి నెట్లొసంగె!

తే.గీ పూజ్యు లందరు నవతార పురుషుఁ డందు
రతవి క్రియలకు నిట్లసాధ్యంబుఁ గలదె ?
ఇంతకును పూర్వ జన్మమం దెవరిఁ గాంచి
ఈర్ష్య పడితినో ? దానికి నిది ఫలంబో?

97. ఆ.వె తల్లి యిట్లు వంత (దల్లి డిల్లుచు నుండ
రామమూర్తి ధైర్యశాలి యగుట !
ఆపె నూరడింప ననునయ వాక్యాళి!
భక్తి యుక్తి మెఱయఁ బలికెనిట్లు

98. ఆ.వె ఆడి తప్పెనన్న యపవాదు మా తండ్రి
పైన (బడిన సత్య వంతుఁడెట్లు ?
వన నివాస మెంత? పదునాలు గేండ్లెంత?
యురికి వత్తు నిక్కడున్నయట్లు

99. క బహు భార దురావహ దు
స్సహ మగు రాజ్యం బొసంగి పైదోడునకున్
మహనీయ ముదావహమో
గహనాటము నా కొసంగె కరుణయదేమో!